ప్రతి నిత్యం తాజా సమాచారంతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేశిస్తూ ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక




ప్రకటనలకు (అడ్వర్టైస్‌మెంట్) కొరకు సంప్రదించండి

Publisher&Editor: 9391690609,Office :7893003409

aksharamtsnews@gmail.com https//www.facebook.com/aksharamnewspaper/

www.aksharamtelugudaily.com

సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

శుక్రవారం 31 మే 2024 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 07 సంచిక : 71 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## తెలంగాణ ఆవిర్భావ వేడుకలకు రండి

### కెసీఆర్‌కు రేవంత్ ఆహ్వానం



● 2లో

# ఫైనల్ కాలే.

## లోగో పరిశీలనలో ఉందన్న సీఎం రేవంత్

**హైదరాబాద్, మే 30 (అక్షరం న్యూస్)**
జయ జయహే తెలంగాణ గేయాన్ని తెలంగాణ రాష్ట్ర గీతంగా ప్రభుత్వం ఆమోదం తెలిపిందని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించి ఈ ఏడాది జూన్ 2వ తేదీ నాటికి పదేండ్లు పూర్తవుతున్న సందర్భంగా దశాబ్ధి ముగింపు వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు.
అదే వేడుకల్లో జయ జయహే తెలంగాణ గీతాన్ని జాతికి అంకితం చేస్తామని సీఎం చెప్పారు. రాష్ట్ర గీతంపై సచివాలయంలో గురువారం సాయంత్రం మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, స్పీకర్ గడ్డం ప్రసాద్, మంత్రులు సీఎం రేవంత్ రెడ్డి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి కవి అందెశ్రీ, మ్యూజిక్ డైరెక్టర్ కీరవాణి, కాంగ్రెస్ మిత్ర పక్ష నేతలు హాజరయ్యారు. ఈ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర గీతంతో పాటు రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ధి ముగింపు వేడుకల నిర్వహణపై చర్చించారు.

జయ జయహే తెలంగాణ గీతాన్ని రెండు వర్షన్లలో తయారు చేశారు. 2.30 నిమిషాల నిడివితో ఒక వర్షన్, 13.30 నిమిషాల నిడివితో పూర్తి వర్షన్ రూపొందించారు. ప్రభుత్వ కార్యక్రమాల్లో ఆలపించేందుకు



మిగతా 2లో..

# భానుడి భగభగలు



**హైదరాబాద్, మే 30 (అక్షరం న్యూస్)**
ఎండలు మండిపోతున్నాయి. బయటికి వెళ్తే ఎండ.. ఇంట్లో ఉంటే ఉక్కపోతతో జనం అవస్థలు పడుతున్నారు. రోహిణి కార్తెలో రోకళ్లు పగిలే ఎండలు కొడుతున్నాయి. ఈయేడు రుతుపవనాలు ముందుగానే వస్తున్నాయని వాతావరణశాఖ తెలుపడంతో జనం ఆశతో ఎదురు చూస్తున్నారు. తెలుగురాష్ట్రాల్లో మూడు, నాలుగు రోజులు ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు పడుతాయంటూ గత వారంలో వాతావరణ చల్లని కబురు చెప్పడంతో రోహిణి కార్తె ఆరంభంలోనే వానలు పడితే ఇక ఎండల బాధలు పోతాయని, వర్షాలు పడితే బాగుండు అని అంతా వానదేవుడిని వేడుకున్నారు. అయితే రోహిణి కార్తె ప్రారంభమై



మిగతా 2లో..

# చార్మినార్ గుర్తును తొలగిస్తారా

**హైదరాబాద్, మే 30 (అక్షరం న్యూస్)**
హైదరాబాద్: హైదరాబాద్ అంటేనే చార్మినార్. కొన్ని శతాబ్ధాలుగా ఈ నగరానికి అదో ఐకాన్ సింబల్. ప్రపచం వ్యాప్తంగా హైదరాబాద్‌కు గుర్తింపు వచ్చింది చార్మి నార్‌తోనే. మరి అలాంటి అద్భుత కట్టడాన్ని తెలం గాణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత తన రాజముద్రలో ఓ చిహ్నంగా పెటు ్టకున్నది. అయితే తాజాగా కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర చిహ్నం నుంచి చార్మి నార్‌ను తొలగించే





మిగతా 2లో..

# లోయలో పడిన బస్సు

## 21 మంది మృతి



**జమ్మూ కశ్మీర్, మే 30:**
జమ్ములో బస్సు లోయలో పడిన దుర్ఘటనలో 21 మంది మృతి చెందారు. మరో 40 మందికిపైగా గాయపడ్డారు. అయితే క్షతాగాత్రులను అక్నూర్‌లోని స్థానిక ఆసుపత్రికి, జమ్ములోని ప్రభుత్వ మెడికల్ కాలేజీకి తరలించినట్లు జమ్ము ఉన్నతాధికారులు వెల్లడించారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశాలున్నాయని అధికారులు చెబుతున్నారు. మరోవైపు సహాయక చర్యలు కొనసాగు తున్నా యన్నారు. ఈ ఘటన జమ్ము- పూంచ్ రహదారిపై చోటు చేసుకుందని తెలిపారు. ఉత్తరప్రదేశ్‌లో హత్రాస నుంచి జమ్ము కశ్మీర్‌లోని రియాసీ జిల్లాలోని శివ్ ఖోరి పుణ్య క్షేత్రానికి వెళ్తుండగా ఈ ప్రమాదం చోటు చేసుకుందని వివరించారు. మరోవైపు ఈ ప్రమాదంపై ప్రధాని మోదీ విచారం వ్యక్తం చేశారు. మృతులకు రూ. 2 లక్షలు, గాయపడిన వారికి రూ. 50 వేలు ఆర్థిక సాయాన్ని ప్రధాని మోదీ ప్రకటించారు.

## విత్తనాల కృత్రిమ కొరత సృష్టిస్తే

# పీడీ యాక్ట్

### రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి



● 2లో

# చరిత్ర సృష్టించిన మోదీ

## 2019 రికార్డ్ బద్దలు

ఎవరేమనుకున్నా సరే.. ఎన్నికల ప్రచార కార్యక్రమాలను సవ ర్థవంతంగా నిర్వహిం చడంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి తిరుగులేదు. తన బీజేపీ కోసం.. ఆయన యోధుడిలా రంగంలోకి దిగి, విస్తృతస్థాయిలో ప్రచారాలు చేపడతారు. ఏడు పదుల వయసు దాటినప్పటికీ.. ఓ యువకుడిలాగా దూసుకుపోతారు. ఎంత కష్టమొచ్చినా సరే.. దాన్ని



మిగతా 2లో..

## తెలంగాణలో బీర్ల

# కొరత లేదు..

### ఎక్సైజ్ డిపార్ట్‌మెంట్ క్లారిటీ..!



● 2లో

# భానుడి భగభగలు

ఐదురోజులు దాటుతున్నా ఒక్క చినుకు కూడా పడలేదు. అప్పుడప్పుడు వస్తున్న మబ్బులను చూసి వర్షాలు పడతాయని ఆశిస్తే నిరాశే మిగిలుతోంది. రాష్ట్రంలో కొన్ని చోట్ల ఇప్పటికే ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురియగా కరీంనగర్ జిల్లాలో మాత్రం ఇప్పటి వరకు ఓ మోస్తరు వర్షం కూడా పడలేదు. దీనితో రైతులు వర్షం పడితే చాలు పంటలు సాగు చేసుకునేందుకు సన్నద్ధమై ఆకాశం వైపు చూస్తున్నారు. వారం రోజులుగా జిల్లా అంతటా 40 డిగ్రీలకు పైబడి ఉష్ణోగ్రతలు నమోదు కావడంతో వాతావరణశాఖ ఆరెంజ్ అలర్ట్ ప్రకటించింది. జిల్లాలో అత్యధికంగా జమ్మికుంటలో 45.4 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదు కాగా, వేడిమి 46 డిగ్రీలకుపైగానే ఉంటుంది. మిగిలిన జిల్లా అంతటా కూడా 41 నుంచి 45 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. మరో మూడు రోజులపాటు ఇదే విధంగా అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదవుతాయని చెబుతుండడంతో ఆందోళనకు గురవుతున్నారు.

**కేరళకు రుతుపవనాలు**

గురువారం కేరళకు నైరుతీ రుతుపవనాలు రావడంతో త్వరలోనే తెలుగు రాష్ట్రాల్లో వర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ ప్రకటించడం కాస్త ఉపశమనం కలిగిస్తోంది. ఉదయం 6 గంటల నుంచే భానుడు సుర్రు మనిపించడంతో బయటికి వెళ్లేందుకు జనం భయపడుతున్నారు. మధ్యాహ్నం వేళల్లో ఇళ్లకే పరిమితం అవుతున్నారు. నిత్యం రద్దీగా ఉండే జిల్లా కేంద్రంలోని ప్రధాన రహదారులతో పాటు ముఖ్యకూడళ్లు జనం లేక వెలవెలబోతున్నాయి. జంతువులు, పక్షులు, మూగజీ వాలు ఎండ వేడిమిని తట్టుకోలేక విలవిలలాడుతున్నాయి. వృద్ధులు, చిన్నపిల్లలు, వ్యాధిగ్రస్తులు వేడిమిని భరించలేక నానా యాతనపడుతున్నారు. ఏసీలు, కూలర్లు, ఫ్యాన్లు కూడా పనిచేయడం లేదని, ఇంట్లో ఉండలేక పోతున్నామని, రాత్రి 11 గంటల వరకు కూడా వేడి గాలులు వీస్తున్నాయని జనం ఆందోళన చెందుతున్నారు. పరిస్థితి ఇలాగే ఉంటే రెక్కాడితేకానీ డొక్కాడని కూలీలు, ఆటోలు, రిక్షా కార్మికులు, వీధివ్యాపారులు, చిరువ్యాపారులు బతుకుబండిని లాగేదెట్లా అంటూ ఆందోళనలో ఉన్నారు. ఉష్ణోగ్రతలు అత్యధికంగా నమోదవుతున్నందున అత్యవసరమైతే తప్ప ఇళ్ల నుంచి ఉదయం 10 తర్వాత సాయంత్రం 6 గంటల వరకు బయటకు రావద్దంటూ డాక్టర్లు సూచిస్తున్నారు. ఒకవేళ వచ్చినా జాగ్రత్తలు తీసుకో వాలని తెలుపుతున్నారు.

## విత్తనాల కృత్రిమ కొరత సృష్టిస్తే

# పీడీ యాక్ట్

**హైదరాబాద్, మే 30 (అక్షరం న్యూస్)**

రాష్ట్రంలో విత్తనాలను బ్లాక్ మార్కెట్‌లకు తరలించి, కృత్రిమ కొరతను సృష్టించే వ్యాపారులపై పీడీ చట్టం కేసులను నమోదు చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి కలెక్టర్లను ఆదేశించారు. రాష్ట్రంలో వానాకాలం పంటలకు విత్తనాల సరఫరా, జూన్ 2వ తేదీన జరిపే రాష్ట్ర అవతరణ ఉత్సవాల నిర్వహణపై జిల్లా కలెక్టర్లతో గురువారం టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు.

ప్రస్తుత వానాకాలం సీజన్‌కు సంబంధించి గత సంవత్సరం కన్నా అధిక మొత్తంలో వివిధ రకాల పంట విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉన్నాయని సీఎస్ శాంతికుమారి తెలిపారు. విత్తనాల పంపిణీలో ఏవిధమైన ఆందోళన చెందవద్దని రైతులకు విజ్ఞప్తి చేశారు. తెలంగాణలో అధిక డిమాండ్ ఉన్న పత్తి, సోయా, మొక్కజొన్న హైబ్రిడ్ విత్తనాలు సరిపడా ఉన్నాయని తెలిపారు. వీటితోపాటు జీలుగ విత్తనాలు కూడా కావాల్సినంతగా అందుబాటులో ఉన్నాయన్నారు.

వ్యవసాయ, రెవెన్యూ, పోలీస్ శాఖల అధికారులచే ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి విత్తన వ్యాపారుల గోదాములు, దుకాణాలను తనిఖీ చేయించాలని జిల్లా కలెక్టర్లను సీఎస్ ఆదేశించారు. గోదాములు, విత్తన విక్రయ కేంద్రాల వద్ద పర్యవేక్షణకు ప్రత్యేక బృందాలను అక్కడే నియమించాలని సూచించారు. జూన్ మాసాంతం వరకు విత్తన విక్రయాలు కొనసాగే అవకాశం ఉన్నందున, జిల్లా కలెక్టర్లు ప్రతి రోజూ విత్తన పంపిణీలపై సమీక్షించడంతోపాటు విధిగా ఆకస్మిక తనిఖీలు నిర్వహించి స్టాక్ రిజిస్టర్లు, పంపిణీ విధానాన్ని పరిశీలించాలని ఆదేశించారు. రైతులతో సమావేశమై, సరిపడా విత్తనాలు అందుబాటులో ఉన్నాయని వారిలో విశ్వాసం కల్పించాలని సూచించారు. ఇతర రాష్ట్రాల నుంచి రైతులు వచ్చి ఇక్కడి విత్తనాలు కొనుగోలు చేయకుండా నివారించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. విత్తనాల లభ్యత సమాచారాన్ని రైతులకు ఎప్పటికప్పుడు తెలియ చేయాలన్నారు.

జూన్ 2 న జిల్లా కలెక్టర్లచే పతాకావిష్కరణ

తెలంగాణా రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా జూన్ 2వ తేదీన రాష్ట్ర సాధన కోసం అమరులైన వారికి నివాళులు అర్పించిన అనంతరం జాతీయ పతాకావిష్కరణ చేయాలని జిల్లా కలెక్టర్లకు సీఎస్ శాంతికుమారి సూచించారు. జిల్లా కలెక్టరేట్ కార్యాలయాల్లో నిర్వహించే ఈ కార్యక్రమానికి ప్రజాప్రతినిధులు, ఇతర ప్రముఖులు, జిల్లా అధికారులను ఆహ్వానించాలని సూచించారు. రాష్ట్ర స్థాయిలో పరేడ్ గ్రౌండ్స్‌లో జరిగే కార్యక్రమానికి తెలంగాణ ఉద్యమంలో అమర వీరులైన వారి కుటుంబ సభ్యులకు, ఉద్యమ కారులకు జిల్లా కలెక్టర్ల ద్వారా ఆహ్వానం పంపుతున్నట్లు తెలియజేశారు.

## చార్మినార్ గుర్తును తొలగిస్తారా

ప్రయ త్నాలు చేపట్టింది. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆం తన ఎక్స్ అకౌంట్ వేదికగా స్పందించారు. ఎవరైనా హైదరాబాద్ గురించి ఆలోచిస్తే, వాళ్లు చార్మినార్ కట్టడం గురించి ఆలోచించకుండా ఉండలేరని, ఆ మహాద్భుత నిర్మాణానికి యునెస్కో ప్రపంచ వారసత్వ సంపద గుర్తింపునకు కావాల్సిన అర్హతలు ఉన్నాయని కేటీఆర్ అన్నారు. అలాంటి ఐకానిక్ చార్మినార్ గుర్తును.. రాష్ట్ర లోగో నుంచి తొలగించాలని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని కేటీఆర్ విమర్శించారు. అనుచిత కారణాలు చూపుతూ.. లోగో నుంచి చార్మినార్ గుర్తును తీసివేయడం సిగ్గుచేటు అని ఆయన అన్నారు.

## ఫైనల్ కాలే.

వీలుగా పూర్తి గేయంలో ఉన్న మూడు చరణాలతో రెండున్నర నిమిషాల నిడివితో సంక్షిప్త గేయం ఉంటుందని సీఎం ప్రకటించారు. ఈ రెండింటినీ రాష్ట్ర గీతంగానే పరిగణిస్తామని చెప్పారు.

కేబినెట్‌లో తీసుకున్న నిర్ణయం మేరకే రాష్ట్ర గీతాన్ని ఆమోదించామని.. అధికారిక చిహ్నం, తెలంగాణ తల్లి విగ్రహాన్ని మార్చాలని కూడా నిర్ణయించామని సీఎం చెప్పారు. ఇప్పటికే రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల కళాకారుల నుంచి దాదాపు 500 నమూనాలు తమకు అందినట్లు సీఎం చెప్పారు. ఇంకా నమూనాలన్నీ చర్చల దశలోనే ఉన్నాయని, చిహ్నానికి సంబంధించిన తుది రూపమేదీ ఇంకా ఖరారు కాలేదని చెప్పారు.

తెలంగాణ తల్లి విగ్రహానికి సంబంధించి కూడా తుది నిర్ణయమేది జరగలేదని, కళాకారులు వివిధ నమూనాలు తయారు చేస్తున్నట్లు చెప్పారు. కొత్త చిహ్నం, తెలంగాణ తల్లి విగ్రహాలకు సంబంధించి అపోహాలు, తప్పుడు ప్రచారాలకు తావు లేకుండా అసెంబ్లీలో చర్చించి నిర్ణయం తీసుకుంటామన్నారు. అందరికీ ఆమోదయోగ్యంగా ఉండేలా తెలంగాణ ప్రతిష్ఠను ఇనుమడించేలా, భావి తరాలకు స్ఫూర్తిదాయకంగా ఉండేలా తమ కార్యాచరణ ఉంటుందని చెప్పారు.

# చరిత్ర సృష్టించిన మోదీ

అధిగమి ంచి ముందుకు సాగిపోతారు. ఈ సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో మోదీ ఎంత జోరుగా, హుషారుగా పాల్గొన్నారో అందరూ చూశారు. ప్రతిరోజూ ఆయన యావరేజ్‌గా మూడు నుంచి ఐదు ప్రాంతాల్లో ప్రచారం నిర్వహించారు. సుడిగాలిలా దేశాన్ని చుట్టి వచ్చారు.

ఈ క్రమంలోనే ప్రధాని మోదీ చరిత్ర సృష్టించారు. 2019లో నిర్వహించిన ఎన్నికల ప్రచార కార్యక్రమాల కన్నా ఈసారి మరింత ఎక్కువగా నిర్వహించారు. ఎన్నికల తేదీలను కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటిస్తున్న సమయంలోనే.. మోదీ దక్షిణ భారతదేశంలో రాజకీయ పర్యటనలో ఉన్నారు. మార్చి 15-17 మధ్య మొత్తం ఐదు రాష్ట్రాల్ని కవర్ చేశారు. ఓవరాల్‌గా 76 రోజుల పాటు దేశవ్యాప్తంగా ఆయన ప్రచార కార్యక్రమాలు చేపట్టారు. ఈ వ్యవధిలో 200 కంటే ఎక్కువ రోడ్ షోలు, ర్యాలీలకు హాజరయ్యారు. 2019తో పోలిస్తే.. 145 బహిరంగ కార్యక్రమాల బిగ్ మార్జిన్‌తో ఆయన అధిగమించారు. రోజుల పరంగా చూసుకుంటే.. గతంలో 68 రోజులు ప్రచారంలో పాల్గొన్న మోదీ, ఈసారి 76 రోజుల పాటు ప్రచారం చేపట్టారు. దీనికితోడు.. ఎన్నికలు ప్రారంభమైన నాటి నుంచి మొత్తం 80 మీడియా ఇంటర్వ్యూలు కూడా ఇచ్చారు.

చివరగా ప్రధాని మోదీ గురువారం సాయంత్రం పంజాబ్‌లోని హోషియార్‌పూర్‌లో చేసిన ఎన్నికల ప్రసంగంతో తన లోక్‌సభ ఎన్నికల ప్రచారాన్ని ముగించారు. ఎన్నడూ లేనంతగా విస్తృత స్థాయిలో ప్రచారం చేశారు కాబట్టి.. రెండు రోజుల పాటు విశ్రాంతి తీసుకోవాలని ఆయన నిర్ణయించారు. తమిళనాడులోని కన్యాకుమారిలో ఉన్న ప్రఖ్యాత వివేకానంద రాక్ మెమోరియల్‌లో.. మే 30న సాయంత్రం నుంచి జూన్ 1వ తేదీ వరకూ ధ్యానం చేయనున్నారు.

## తెలంగాణలో బీర్ల

# కొరత లేదు..

**హైదరాబాద్, మే 30 (అక్షరం న్యూస్)**

తెలంగాణలో బీర్ల కొరత లేదని.. కేవలం కింగ్ ఫిషర్ బ్రాండ్ కొరత తప్ప.. మిగతా అన్ని రకాల బీర్లు అందుబాటులో ఉన్నాయని ఎక్సైజ్‌శాఖ పేర్కొంది. బీరు తయారు చేసే బ్రూవరీస్ కంపెనీలకు మూడో షిఫ్టు అనుమతించక పోవడంతో కృత్రిమ కొరత ఏర్పడిందని వచ్చిన వార్తల్లో వాస్తవం లేదని పేర్కొంది. ప్రస్తుతం తెలంగాణలో ఆరు బీరు తయారు చేసే బ్రూవరీస్ కంపెనీలు ఉన్నాయని.. ప్రభుత్వ అనుమతి ఉన్న బీరు తయారీ కంపెనీలు లైసెన్స్‌లు షరతుల ప్రకారమే.. ఉత్పత్తి చేయడానికి అనుమతి ఉంటుందని పేర్కొంది.

సాధారణంగా ఒక షిఫ్టుకు అనుమతి ఉంటుందని.. కానీ, డిమాండ్ మేరకు బ్రూవరీస్ అభ్యర్థనను పరిగణలోకి తీసుకొని అవసరమైన రుసుం చెల్లించిన వారికి మూడు షిఫ్టులకు అనుమతి ఇవ్వడం జరుగుతుందని తెలిపింది. ఆరు బ్రూవరీస్‌లో నాలుగు బ్రూవరీస్ 95శాతం వారి డిమాండ్ కలిగిన బ్రాండ్స్ చేస్తాయని పేర్కొంది. బీరు ఉత్పత్తి కంపెనీలు చేసే నాలుగు కంపెనీలకు మూడు షిఫ్టులకు అనుమతి తీసుకున్నారని చెప్పింది.

డిమాండ్ ఉన్న నాలుగు కంపెనీల రోజువారి ఉత్పత్తి సామర్థ్యం 1.66లక్షల కేసులని.. మూడు షిఫ్టుల్లో 4.98లక్షలు కేసులు తయారు చేయాల్సి ఉంటుందని తెలిపింది. కానీ, మూడు షిఫ్టులు నడిపేందుకు అనుమతి తీసుకున్న కంపెనీలు మూడు షిఫ్టుల్లో కేవలం 2.51 లక్షల కేసుల బీరును మాత్రమే ఉత్పత్తి చేశాయని తెలంగాణలో వేసవిలో బీరు సరాసరి రోజుకు 2లక్షల కేసులు జరుగుతాయని చెప్పింది. ఇప్పటి వరకు 7.57 లక్షల కేసుల బీరు కేసులు బ్రెవరీస్ కార్పొరేషన్ డిపోల్లో బ్రూవరీస్‌లో నిల్వలు ఉన్నాయని పేర్కొంది. బీర్ల కొరత లేదని.. మూడు షిఫ్టుల్లో అనుమతి తీసుకున్న కంపెనీలు తగినంత ఉత్పత్తి చేయకపోవడంతో బీరు కొరత ఏర్పడిందని చెప్పింది.


ఎక్సైజ్ శాఖ యంత్రాంగం అన్ని రకాల చర్యలు చర్యలు తీసుకుంటుందని.. నిల్వలకు కొరత లేకుండా చూస్తున్నామని వివరించింది. ఇక తెలంగాణలో కొత్త బ్రాండ్‌ల అనుమతికి సంబంధించి గతంలో నుంచి కొనసాగుతున్న పద్ధతినే కొనసాగిస్తున్నామని.. కొత్త సంస్థలు తమ బ్రాండ్స్‌ను తెలంగాణ బేవరేజెస్ కార్పొరేషన్‌కు సరఫరా చేయడానికి నిబంధనలకు కట్టుబడి ఉంటామన్న వారికే అనుమతి ఇవ్వడం జరుగుతుందని తెలిపింది. గత ఐదేళ్లలో తెలంగాణలో దాదాపు 360 కొత్త మద్యం బ్రాండ్లకు అనుమతి ఇవ్వడం జరిగింది. గడిచిన ఐదు నెల్లలో నాలుగు బీరు బ్రాండ్స్‌ను సరఫరా చేసేందుకు కార్పొరేషన్ వద్ద రిజిస్ట్రేషన్ చేసుకున్నారని వివరించింది.

## తెలంగాణ ఆవిర్భావ వేడుకలకు రండి

తెలంగాణ ఆవిర్భావ వేడుకలకు హాజరు కావాలని మాజీ సీఎం కేసీఆర్ కు సీఎం రేవంత్ రెడ్డి ఆహ్వాన లేఖ రాశారు. వ్యక్తిగత ఆహ్వాన పత్రికను స్వయంగా కేసీఆర్ కు అందించాలని ప్రోటోకాల్ సలహాదారు హర్కర వేణుగోపాల్, డైరెక్టర్ అరవింద్ సింగ్ కు రేవంత్ సూచించారు..

జూన్ 2వ తేదీన ఉదయం 10 గంటలకు రాష్ట్ర ప్రభుత్వం పరేడ్ గ్రౌండ్ లో నిర్వహిస్తున్న తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల అధికారిక కార్యక్రమంలో పాల్గొనాలని లేఖలో పేర్కొన్నారు. . కేసీఆర్ ను స్వయంగా కలిసి ప్రభుత్వ కార్యక్రమంలో పాల్గొనాలని ఆహ్వాన పత్రిక అందించేందుకు కేసీఆర్ సిబ్బందితో చర్చలు జరుపుతున్నారు. గజ్వేల్ ఫామ్ హౌస్ లో కేసీఆర్ ఉన్నారని సిబ్బంది తెలిపారు. అక్కడకు వెళ్లి స్వయంగా ఆహ్వాన పత్రిక, లేఖను అందించేందుకు హర్కర వేణుగోపాల్, డైరెక్టర్ అరవింద్ సింగ్ ప్రయత్నిస్తున్నారు.

### అమెరికాలో భద్రాద్రి ఆలయం



ఖైరతాబాద్, మే 30: తెలంగాణలోని భద్రాచలం శ్రీసీతారామ దేవస్థానాన్ని పోలిన ఆలయం అమెరికా లో నిర్మించనున్నారు. శ్రీరామ్ సంస్థాన్ ఇన్‌కార్పొరేటెడ్ ఆలయ నిర్మాణానికి అంకురార్పణ చేయబోతున్నది. దాతల విరాళాలు రూ.250 కోట్లతో ఆలయా న్ని నిర్మించనున్నారు. బుధవారం సాయంత్రం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో సంస్థాన్ చైర్మన్ పద్మనాభాచార్య లు వివరాలను వెల్లడించారు. 2019లో యూఎస్ఏలోని అట్లాంట హైవే వద్ద 33ఎకరాల విస్తీర్ణంలో ఆల యం నిర్మించాలని నిర్ణయించినట్టు తెలిపారు.

ఆగస్టు 17న ప్రత్యేక విమానంలో ఆయోధ్య నుంచి ఖగోళయాత్ర ప్రారంభమవుతుందని, సెప్టెంబర్ 17 నాటికి భారతదేశానికి చేరుకొని భద్రాచలంలో ముగిస్తామని తెలిపారు. ఆయా దేశాల్లో సీతారాముల కల్యాణోత్స వం నిర్వహిస్తామన్నారు. 2025 శ్రీరామనవమి నాటి కి ఆలయ నిర్మాణం పూర్తి చేస్తామని చెప్పారు. ఏపీలోని ఆళ్లగడ్డలో ప్రముఖ శిల్పిరత్న డీ రామకృష్ణమాచార్యుల పర్యవేక్షణలో 200 మంది శిల్ప కళాకారులు, 15 మంది ఇంజినీర్లు, ఆర్కిటెక్ట్‌లు నిర్విరామంగా పనిచేస్తున్నట్టు తెలిపారు. సంస్థాన్ ప్రతినిధులు జాడ కాశీవిశ్వనాథ శర్మ, ఎం సంతోష్ శర్మ పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ తరం కాదు

**రాష్ట్ర చిహ్నాన్ని మార్చడం ఆషామాషీ కాదు**

**జాతీయ జెండాలోనూ రాచరికపు ఆనవాళ్లు**

**మొఘల్ చక్రవర్తులు కట్టిన ఎర్రకోటనూ కూల్చుతారా?**

**ఓ చానల్ ఇంటర్వ్యూలో బీఆర్ఎస్ నేత బోయినపల్లి వినోద్‌కుమార్**

కరీంనగర్ : రాష్ట్ర అధికార చిహ్నాన్ని మార్చడంపై బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్‌కుమార్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. అది రేవంత్‌రెడ్డి తరంకాదని పునరుద్ఘాటించారు. చిహ్నంలో రాచరికపు ఆనవాళ్లు ఉన్నాయని చెబుతున్న రేవంత్‌రెడ్డికి జాతీయ జెండాలో అశోకుడి చక్రం ఉన్న విషయం తెలియదా? అని ప్రశ్నించారు. అశోకుడి నాలుగు సింహాల ముద్రను కాంగ్రెస్ పార్టీకి చెందిన మొదటి పార్లమెంట్ సభ ఆమోదించింది. ఇప్పుడు దానిని కూడా మార్చుతారా? అని వినోద్‌కుమార్ ప్రశ్నించారు. గురువారం కరీంనగర్ నుంచి ఓ చానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన వరంగల్ ధర్నాలో చెప్పిన విషయాలను మరోసారి ప్రస్తావించారు. అంతకంటే విస్పష్టంగా చర్చకు దారి తీసే అంశాలను ప్రస్తావించారు. పూర్తి వివరాలు ఆయన మాటల్లోనే..

అవివేకమని ఆనాడే చెప్పాను

రేవంత్‌రెడ్డి ప్రభుత్వం మొదటి క్యాబినెట్ మీటింగ్‌లో తెలంగాణ చిహ్నాన్ని మార్చేస్తామని చెప్పడాన్ని అవివేకమని నేను ఆనాడే చెప్పాను. ఇది కరెక్ట్ కాదు అని ఖండించాను. చిహ్నాన్ని మార్చేందుకు ఒక సబ్ కమిటీ వేసి విచారిస్తామని చెప్పారు. ఏదైనా కమిటీ ప్రజాభిప్రాయాన్ని సేకరించిందా? రేవంత్‌రెడ్డి చెప్పినట్టు సివిల్ సొసైటీలో ఏదైనా ప్రజాభిప్రాయ సేకరణ జరిపిందా? కళాకారులు, మేధావులు, వ్యాపారవేత్తలు, డాక్టర్లు, ఇంజినీర్లు, యువకులతోగానీ ఎక్కడైనా చర్చించారా? స్వయంగా సీఎం రేవంత్‌రెడ్డి చెప్పిన నిర్ణయాన్ని ఆయన అమలు జరపలేదు. కేవలం పేరు కోసం మాత్రమే కమిటీ వేశారు. ఈ కమిటీ ఎక్కడా పని చేయలేదు. ఇంకో విషయం ఏమిటంటే రాష్ట్ర చిహ్నం రాచరిక వ్యవస్థకు నిదర్శంగా ఉన్నదని చెప్పారు. దీనిపై నేను అదే రోజు స్పందించాను. భారత జాతీయ జెండాలో అశోక చక్రం దేనికి చిహ్నం.

దానిని తొలి ప్రధాని పండిత్ జవహర్‌లాల్ నెహ్రూ నాయకత్వంలోని మొదటి రాజ్యాంగ సభ ఆమోదించింది కదా.. ఇందులో కాంగ్రెస్ పార్టీకే చెందిన ప్రధాని నెహ్రూ ప్రముఖ పాత్ర పోషించారు. అశోక చక్రంతోపాటు నాలుగు సింహాలు ఉన్న జాతీయ ముద్ర ఎక్కడి నుంచి తీసుకున్నారు. దాదాపు 2 వేల సంవత్సరాల క్రితం అశోక చక్రవర్తి పరిపాలించినప్పటి చిహ్నం అది. ఇప్పుడు కాంగ్రెస్ పార్టీలో ఉన్న కొత్త బిచ్చగాడు రేవంత్‌రెడ్డికి ఆ పార్టీ నిర్మాణంలో కీలకంగా ఉన్న నెహ్రూ ప్రభుత్వమే ఆమోదించిందనే సంగతి తెలియదా..? జాతీయ జెండాలో అశోక చక్రాన్ని, నాలుగు సింహాలున్న జాతీయ చిహ్నాన్ని తీసేస్తమనే నిర్ణయం తీసుకోవడానికి సోనియా గాంధీ అవకాశం ఇస్తున్నరా? అని ప్రశ్నించదలుచుకున్నా. అందుకే నేను సోనియా గాంధీ, మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీకి ఎక్స్‌లో ట్వీట్ చేశాను.

సీఎం రేవంత్‌రెడ్డి అధికారాన్ని దుర్వినియోగం చేస్తున్నాడని, దీనిని మీరు ఆమోదిస్తే రేపు దేశ వ్యాప్తంగా చాలా మందికి ఇవే ఆలోచనలు వస్తాయని చెప్పాను. మూడు రంగుల జెండా తీసివేసి కాషాయ జెండాను పెట్టాలని కొందరు, ఎర్ర జెండా ఎగుర వేస్తామని మరి కొందరు అంటున్నరు. వాళ్లకు అవకాశం ఇచ్చినట్టే అవుతుందని నేను స్వయంగా సోనియాగాంధీనే అడుగుతున్నాను. జూన్ 2న మీ సమక్షంలో రేవంత్‌రెడ్డి ఈ అంశాన్ని ప్రతిపాదిస్తే, దానిని మీరు అంగీకరిస్తారా? అని సోనియాగాంధీనే ప్రశ్నించదలుచుకున్నాను. అప్పుడు సోనియాగాంధీ నెహ్రూ నిర్ణయాన్ని కూడా వ్యతిరేకించినట్టు అవుతుంది కదా.. కాబట్టి సీనియర్ కాంగ్రెస్ నాయకులకు కూడా నేను విజ్ఞప్తి చేస్తున్న. మీరు కూడా ఆలోచించాల్సిన అవసరం ఉన్నది.

రేవంత్‌రెడ్డి ఏం చెప్పదల్చుకున్నరు?

రేవంత్ రెడ్డికి ఎక్కడ పనిలేదా..? మార్పు మార్పు అన్నడు. రూ.10 వేల రైతుబంధును రూ.15 వేలు చేస్తానని, రూ.2 వేల ఆసరా పెన్షన్లను రూ.4 వేలు చేస్తామని, రూ.2 లక్షల రుణ మాఫీ అన్నడు. దీని మీద దృష్టి పెట్టకుండా వివాదాలకు తెరతీస్తున్నాడు. రాష్ట్ర అధికారిక చిహ్నాన్ని రేవంత్‌రెడ్డి ఏ కారణాలతో తొలగిస్తున్నాడు. సరైన కారణాలు చెప్పాలి కదా.. కేవలం రాచరిక వ్యవస్థకు చిహ్నాలుగా ఉన్నదని అంటున్నారు. అంటే భారత జాతీయ జెండాలో ఉన్న అశోక చక్రాన్ని కూడా తొలగించాలని రేవంత్‌రెడ్డి చెబుతున్నారా..? నాలుగు సింహాలున్న జాతీయ చిహ్నాన్ని తొలగించాలని చెబుతున్నారా..? దీనికి కాంగ్రెస్‌పార్టీ జవాబు చెప్పాల్సిన అవసరం ఉన్నది.

చిహ్నాలు మార్చడం కేంద్రం పరిధిలో..

తెలంగాణ కొత్త రాష్ట్రం ఆవిర్భవించిన తర్వాత 2015 మార్చి 26న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్ర ప్రభుత్వం పంపించిన జీవో ప్రకారంగా ఇప్పుడున్న అధికారిక చిహ్నం ఆచరణలోకి వచ్చింది. ఇందులో కేంద్ర హోంశాఖ రూల్స్ ఆఫ్ 4 సబ్ క్లాజ్ 2 స్టేట్ ఎంబ్లం ఆఫ్ ఇండియా రెగ్యులేషన్ ఆన్ యూజ్ -2007 ప్రకారంగా కేంద్ర ప్రభుత్వం అనుమతి ఇస్తేగానీ దీనిని మార్చడానికి లేదు. వచ్చే నెల 2న అయ్యే పని మాత్రం కాదు. రాష్ట్రం నుంచి ప్రతిపాదన చేయాలి. కేంద్రం ఆమోదించాల్సి ఉంటుంది. అప్పుడే చిహ్నం మార్చడానికి అవకాశం ఉంటుంది.

నేనే కోర్టుకు వెళ్తా

రాష్ట్ర కోడ్ టీఎస్ కంటే ముందు మేమే టీజీగా పెట్టాలనకున్నాం. కానీ, కొన్ని రాష్ట్రాలకు కోడ్స్ సిమిలర్‌గా ఉన్నందున టీఎస్‌గా నిర్ణయించాం. తమిళనాడు సింబల్‌లో మధుర మీనాక్షి సింబల్ ఉంటుంది. డీఎంకే దాదాపు దేవున్ని నమ్మే పార్టీ కాదు. అయినప్పటికీ దానిని ఆ పార్టీ ముట్టుకోలేదు. అంటే ఒక రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని ఇంకో పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా కొనసాగిస్తాయి. ఇప్పుడు తెలంగాణ రాష్ట్రం చిహ్నాన్ని మార్చడానికి జీవో తీసేందుకు వీలు లేదు. దీనిని ఎట్ల మార్చుతారో చూసి నేనే స్వయంగా కోర్టుకు వెళ్లదలుచుకున్నా. వేసవి సెలవులు పూర్తయిన వెంటనే హైకోర్టులో కేసు వేస్తా. రేవంత్‌రెడ్డి ప్రతిపాదన చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపించాలి. కేంద్రం ఒప్పుకుంటేనే చిహ్నం మారుతుంది. అది ఏ సమయానికి వస్తుందో నాకు తెలియదు. రేవంత్‌కు, ఇప్పుడున్న మోడీకి ఉన్న సంబంధాలు ఎట్లా ఉన్నాయో.. రేపు ఏ ప్రభుత్వం వస్తుందో ఎవరికీ తెలియదు.




## ఆర్థిక అక్షరాస్యతలో భారత్‌కు 73వ స్థానం

**24 శాతం కంటే తక్కువగా ఆర్థిక అక్షరాస్యులు**

**ఫార్ఛ్యూన్ అకాడమీ సహ వ్యవస్థాపకురాలు మణి పవిత్ర వెల్లడి**

హైదరాబాద్: గ్లోబల్ ఫైనాన్షియల్ లిటరసీ స ర్వే ప్రకారం మన దేశ జనాభాలో 77% అక్షరాస్యులు ఉన్నప్పటికీ, అందులో 24% కంటే తకువమంది ఆర్థిక అక్షరాస్యులు ఉన్నట్టు ఫార్ఛ్యూన్ అకాడమీ సహ వ్యవస్థాపకురాలు, ప్రముఖ ఫైనాన్స్ మెంటర్ డాక్టర్ మణిపవిత్ర తెలిపారు. యుక్త వయస్కుల్లో 17% మంది మాత్రమే ఆర్థిక అక్షరాస్యులు ఉన్నారని వెల్లడించారు.

దేశం 24% ఆర్థిక అక్షరాస్యత రేటుతో 144 దేశాలలో 73 వ స్థానంలో ఉన్నదని, ఆర్థిక పరిజ్ఞా నం, అవగాహన లేకపోవటం వల్ల మె జార్టీ భారతీయులు ఆర్థిక ఇబ్బందులను ఎదురొంటున్నారని గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆర్థిక అక్షరాస్యతపై షార్ట్ ఫిల్మ్ కాంటెస్ట్ కోసం ఎంట్రీలు ఆహ్వానిస్తున్నట్టు తెలిపారు. ఎంట్రీల స్వీకరణకు జూలై 31 చివరి తేదీ అని, షార్ట్‌ఫిల్మ్ వీడియోలను for tuneacademyhub@gmail.comకు మెయిల్ చేయాలని, 984804 2020ను సంప్రదించాలన్నారు.



# ఉత్తమ గ్రామ పంచాయతీగా రామానుజవరం గ్రామం..

**పరిశుభ్రత, పచ్చదనంలో రామాంజవరం ప్రథమం...**
**గ్రామ అభివృద్ధికి సహకరించిన... గ్రామ ప్రజలు, ప్రజాప్రతినిధులకు, అధికారులకు కృతజ్ఞతలు తెలిపిన..సర్పంచ్, వైస్ ఎంపీపీ శీలం కోటిరెడ్డి శివపార్వతి దంపతులు**
















**ఖమ్మం/ తల్లాడ మే 30 (అక్షరంన్యూస్)**
తల్లాడ మండలంలోని రామానుజవరం గ్రామపంచాయతీని ఉత్తమ గ్రామపంచాయతీగా రామానుజవరం గ్రామం ఎంపికైంది. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ శీలం కోటారెడ్డి, వైస్ ఎంపీపీ శీలం శివ పార్వతి దంపతులు గ్రామ అభివృద్ధిలో నిరంతరం శ్రమించారు. గ్రామంలో సిసి రోడ్లు, పల్లె ప్రకృతి వనం, నర్సరీలు అన్ని సుందరంగా తీర్చిదిద్దారు. శివుని విగ్రహం చెరువులో ట్యాంక్ బండ్, పల్లె ప్రకృతి వనంలో భాగంగా పూల మొక్కలు పండ్ల మొక్కలు కూరగాయల మొక్కలు భారీగా నాటారు. ఆ గ్రామానికి అప్పటి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు, మాజీమంత్రి తారక రామారావును తీసుకురావాలనే ఉద్దేశంతో గ్రామ మాజీ సర్పంచ్ కోటారెడ్డి గ్రామాన్ని అన్ని అంగులతో తీర్చిదిద్దారు. కొన్ని అనివార్య కారణాలవల్ల వారు రాలేక పోయినప్పటికీ గ్రామాన్ని సుందరంగా తీర్చిదిద్దారు. అదేవిధంగా గ్రామ ప్రజలకు తాగునీరు సౌకర్యార్థం తన తల్లిదండ్రుల జ్ఞాపకార్థం ఉచిత ట్యాంకర్ ద్వారా తాగునీరుని సరఫరా చేస్తున్నారు. జిల్లాలోనే ఉత్తమ గ్రామపంచాయతీగా ఎంపిక కావడం పట్ల పలువురు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ అభివృద్ధికి సహకరించిన జిల్లా, మండల స్థాయి అధికారులకు గ్రామ మాజీ సర్పంచ్ శీలం కోటారెడ్డి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాలో ప్రత్యేక ఉత్తమ గ్రామంగా ఎంపిక చేసిన అధికారులకు ధన్యవాదాలు తెలిపారు.

# కాంగ్రెస్‌తో ప్రజలకు ఒరిగిందేమీ లేదు

**- రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్**





రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / మే 30 / అక్షరం న్యూస్ : రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక ప్రజలకు ఒరగబెట్టిందేమీ లేదని రాజేంద్రనగర్ నియోజకవర్గం శాసనసభ్యులు టి.ప్రకాష్‌గౌడ్ అన్నారు. గురువారం బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ లో కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశాన్ని కార్పొరేషన్ అధ్యక్షులు అంతారం నరేష్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ ముఖ్యఅతిథిగా పాల్గొని కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. బీఆర్ ఎస్ పార్టీ పటిష్టత కోసం ప్రతి ఒక్కరూ ఉత్సాహంగా పని చేయాలని, కార్యకర్తలు ఉత్సాహంగా పార్టీ నిర్మాణం కోసం పాటుపడాలని ప్రతి కార్యకర్తలకు అండదండగా ఉంటానని తెలిపారు. ఎప్పుడు పిలిచినా పార్టీ నాయకులు, కార్యకర్తలకు అందుబాటులో ఉంటానని పార్టీ నిర్మాణానికి పాటుపడుతూ రాబోయే ఎన్నికలలో కార్పొరేషన్ లో బి ఆర్ ఎస్ జెండా ఎగరవేయాలన్నారు. కాంగ్రెస్, బిజెపిలకు రాజకీయ ప్రయోజనాలే ముఖ్యమని రాష్ట్ర ప్రజలను పట్టించుకోరు వంద రోజుల్లో 6 గ్యారంటీలు అమలు చేస్తామని ఊకదంపుడు మాటలు చెప్పారు, ఆరు నెలలైనా ఇచ్చిన హామీలు ఏమైంది, అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ జూట మంటలు చెప్పింది, మహిళలకు రూ.2500 ఎక్కడ, రూ.4000 పెన్షన్ ఎక్కడ అబద్దాలు చెప్పి ఆగం చేశారన్నారు. కల్యాణ లక్ష్మి తులం బంగారం ఎక్కడ, కాంగ్రెస్ వచ్చాక ధరలు బాగా పెరిగాయన్నారు. కేసీఆర్ ఇచ్చిన పథకాలను ఎకనామం పెడుతున్నారన్నారు. ప్రజలు మార్పు కోరుకున్నది ఇందుకోసమేనా, కేసిఆర్ సీఎంగా ఉన్నన్ని రోజులు ప్రజలు సంతోషంగా ఉన్నారన్నారు. కాంగ్రెస్ వచ్చాక కష్టాలు మొదలయ్యాయని కాంగ్రెస్, బిజెపిలపై ధ్వజమెత్తారు. కార్యకర్తలకు అండగా నేనుంటానని అందరూ ఉత్సాహంగా పార్టీ కోసం కష్టపడి పని చేయాలని అన్నారు. పార్టీకి మోసం చేసిన వారిని మళ్లీ పార్టీలోకి తీసుకునే ప్రసక్తే లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ మహేందర్ గౌడ్, పిఎసిఎస్ చైర్మన్ బుర్ర రామదాసు ముదిరాజ్, నవాబ్ ముంతాజ్, కార్పొరేటర్లు సాగర్ గౌడ్, సురేష్ గౌడ్, పద్మావతి పాపయ్య యాదవ్, కోఆప్షన్లు రజాక్, జగదీష్, చేవెళ్ల యాది రెడ్డి, కంటెస్టెడ్ కార్పొరేటర్లు సుమన్ గౌడ్, రాజు, మల్లేష్ యాదవ్, రాజశేఖర్, హరీష్ గౌడ్, సుందర్ గౌడ్, చందు, మల్లుల, సాదిక్, యాదవ్, ఇనాయత్, సంపత్, ఇతర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేడే నార్సింగి మున్సిపల్ చైర్మెన్ ఎన్నిక

**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / మే 30 / అక్షరం న్యూస్ :**
నార్సింగి మున్సిపాలిటీ చైర్మెన్ ఎన్నిక ప్రక్రియను శుక్రవారం రంగారెడ్డి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నిర్వహించనున్నారు. ఇటివల మాజీ మున్సిపల్ చైర్మెన్ రేఖాయాదగిరిని అవిశ్వాస తీర్మాణంతో గద్దె దింపడంతో మున్సిపల్ చైర్మెన్ స్థానం ఖాళీ అయ్యింది. మొత్తం 18 మంది కౌన్సిలర్లు అవిశ్వాస తీర్మాణంలో పాల్గొనగా 14 మంది కౌన్సిలర్లు అవిశ్వాసానికి మద్దతు తెలిపారు. దీంతో రేఖాయాదగిరి పదవీని కోల్పోయారు. ఈ నేపథ్యంలో శుక్రవారం మున్సిపల్ చైర్మెన్‌ను ఎన్నుకోవాలని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ మేరకు శుక్రవారం మున్సిపల్ కమిషనర్ సమక్షంలో చైర్మెన్‌ను ఎన్నుకోనున్నారు. చైర్మెన్ గా మైలారం నాగపూర్ణ శ్రీనివాస్ దాదాపుగా ఖరారైనట్లు తెలుస్తుంది.




## అమ్మవారి విగ్రహం కింద నుంచి పారుతున్న డ్రైనేజీ నీరు

**అత్తాపూర్ డివిజన్ హైదర్‌గూడ పోచమ్మ దేవాలయంలో మురుగు పరుగు**
**దేవాలయాన్ని పునర్నిర్మిస్తేనే సమస్య తీరుతుందని తెలుపుతున్న స్థానికులు**



**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / మే 30 / అక్షరం న్యూస్ :**
అత్తాపూర్ డివిజన్ హైదర్‌గూడ దళిత బస్తీలో చారిత్రాత్మకమైన పోచమ్మ దేవాలయం ఉంది. హైదర్‌గూడ డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ కమ్యూనిటీహాల్ వెనుక ఉన్న ఈ దేవాలయానికి ఎన్నో ప్రత్యేకతలు ఉన్నాయి. కోరిన కోరికలు తీర్చే అమ్మవారికి ప్రస్థిద్ధి పొంది ఇక్కడి ప్రజలకు అండగా నిలుస్తుంది. ఈ దేవాలయాన్ని నిర్మించి ఏళ్లు గడుస్తుండడంతో పూర్తిగా శిధిలావస్థకు చేరుకుంది. దీంతో పక్కనే ఉన్న డ్రైనేజీ నీరు దేవాలయంలోకి చొచ్చుకు వస్తున్నాయి. గతంలో సైతం ఈ సమస్య ఉన్నప్పటికి తాత్కలిక మరమ్మత్తులు చేసి ఈ సమస్యను తీర్చారు. కానీ మళ్లి మురుగు ప్రవాహం రోజు రోజుకు అధికమవుతూ దేవాలయంలోకి వస్తుంది. దీంతో దేవాలయంలో అమ్మవారికి పూజలు చేసేందుకు సైతం వీలు లేకుండాపోతుందని స్థానిక ప్రజలు వాపోతున్నారు. రోజు రోజుకు పరిస్థితి మరి దారుణంగా మారుతున్నాయని స్థానికులు వెల్లడిస్తున్నారు. దేవాలయ అభివృద్ధి కోసం చర్యలు తీసుకునేందుకు ఏ ఒక్కరు ముందుకు రాకపోవడంతో చారిత్రాత్మకమైన దేవాలయం ఇలా ఎవరికి ఆలనపాలన లేకుండా ఉండిపోయే పరిస్థితి ఏర్పడిందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గతంలో సమస్యలు వచ్చిన సమయంలో దేవలయాన్ని పునర్నిర్మిస్తామని ప్రకటించుకున్న ఆ తీర్మాణాలు నీరుగారిపోయాయి. ఇప్పటికైనా దేవాలయాన్ని పునర్నిర్మించేందుకు చర్యలు తీసుకోని భక్తులకు ఇబ్బందులు లేకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

## శ్రీధర్ బాబు పుట్టినరోజు సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్ల పంపిణీ చేసిన ఎమ్మెల్యే





**జ్యోతి నగర్ మే 30 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్**
తెలంగాణ రాష్ట్ర ఐటీ పరిశ్రమలు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు పుట్టినరోజు సందర్భంగా గురువారం రాత్రి గోదావరిఖని ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్ మేయర్ బంగి అనిల్ కుమార్ ఆధ్వర్యంలో గోదావరిఖని ప ప్రభుత్వ ఆసుపత్రిలో పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారుఈ కార్యక్రమానికి లిముఖ్య అతిథులుగా రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ మక్కాన్ సింగ్‌లి శ్రీధర్ బాబు పుట్టినరోజు ప్రభుత్వ ఆసుపత్రిలో పేషెంట్లకు ఫ్రూట్స్ పంపిణి చేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ మక్కాన్ సింగ్ మాట్లాడుతూ మంథని ఎమ్మెల్యే జాతీయ కాంగ్రెస్ కార్యదర్శి రాష్ట్ర మంత్రివర్యులు శ్రీధర్ బాబు రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడానికి అన్ని వర్గాల ప్రజలకు మేలు చేయడానికి నిరంతరం శ్రమిస్తున్నారని అని అన్నారు ముందు ముందు శ్రీధర్ బాబు మరెన్నో ఉన్నత పదవులు అలంకరించాలని వారు అన్నారు రాష్ట్ర ప్రజలకు ఎన్నికలలో ఇచ్చిన హామీలను అమలు కోసం నిరంతరం శ్రమిస్తున్నారని ఎన్నికల మేనిఫెస్టివల్ చైర్మన్ ఉన్న వారు పేద మధ్యతరగతి కోసం బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం అనునిత్యం ప్రజా సంక్షేమానికి కృషి చేస్తున్నారని ప్రజాపాలనలో ప్రజల సమస్యల పరిష్కారంలో నిరంతరం వారు కృషి చేస్తున్నారని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మేయర్ గారు కార్పొరేటర్, వివిధ విభాగాల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు


## ఎన్టిపిసిలో శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు

ఐ టి శాఖ మరియు ఇండస్ట్రీస్ మంత్రి దుదిల్ల శ్రీధర్ బాబు జన్మదిన సందర్భంగా 4వ డివిజన్ లో గురువారం రాత్రి కేక్ కట్ కట్ చేసి ఉత్సవాలు నిర్వహించారు. ఏంకార్యక్రమంలో ఎం.సాగర్ రెడ్డి , బొడిగె భరత్ గౌడ్ , ముచకుర్తి రమేష్ , జనార్ధన్ రెడ్డి , సాగి శంకర్ రావు , వాసు బాబు , నరసింహ రెడ్డి , గడప లక్మి నారాయణ ,సురేష్ , ఎడ్ల బాపు ,బుక్క శ్రీనివాస్ , మండల కుమార్ ,మొహమ్మద్ కలీం , బొర్లకుంట అనిల్ కుమార్, అభిలాష్. తదితరులు పాల్గొన్నారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు.



# వీధిదీపాలు వెలుగకపోవడంతో ప్రమాదాలు

**- వనంపల్లి జైపాల్‌రెడ్డి**





**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / మే 30 / అక్షరం న్యూస్ :**
రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని మైలార్‌దేవ్‌పల్లి డివిజన్‌లో విద్యుత్ దీపాలు వెలగక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని భారత కమ్యూనిస్టు పార్టీ రంగారెడ్డి జిల్లా కౌన్సిల్ సభ్యులు వనంపల్లి జైపాల్ రెడ్డి అన్నారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ వీధిలైట్లు గత 15 ను రోజుల నుంచి వెలగడం లేదన్నారు. ప్రధానంగా కాటేదాన్, దుర్గా నగర్, టీఎన్జీవోస్ కాలనీ, మధుబన్ కాలనీ తదితర బస్తీలలో రాత్రుళ్లు విధి లైట్లు వెలగక అనేక ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని కోరారు.

# నేడే శ్రీ భూ నీలా సహిత వెంకటేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు



**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / మే 30 / అక్షరం న్యూస్ :**
రాజేంద్రనగర్ సర్కిల్లోని కాటేదాన్ శ్రీ వెంకన్న గుట్టపై శ్రీ భూ నీలా సహిత సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో జరుగుతున్నటువంటి సప్తమ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా చివరి రోజైనటువంటి ఐదవ రోజు ఉదయం 9 గంటలకి చక్ర స్నానం అనంతరం మహా పూర్ణహుతి, సాయంత్రం ద్వాదశ ప్రదక్షణ, పుష్పయాగంతో సప్తమ వార్షిక బ్రహ్మోత్సవాలు ముగుస్తాయని నిర్వాహాకులు తెలిపారు. అంతేకాకుండా మధ్యాహ్నం 12 గంటల నుంచి అన్నప్రసాద కార్యక్రమం ఉంటుందని, కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు.

# మంత్రివర్య నీ పుట్టినరోజు వేడుకలు ఏవి



**ఓదెల/ పెద్దపల్లి మే 30**
(అక్షరం న్యూస్) రాష్ట్ర ఐటీ శాఖ పరిశ్రమల శాఖ మంత్రి మంథని శాసనసభ్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు ఓదెల మండలంలో కేవలం వాట్సాప్ లోకే పరిమితమయ్యాయి తప్ప ఎక్కడ అధికారికంగా జరిపిన దాఖలాలు కనబడలేదు ఎందుకు ఇలా జరిగింది మంత్రివర్య నీ పుట్టినరోజు వేడుకలు ఎక్కడ అని ప్రజలు అంటున్నారు కేవలం నాయకులు వాట్సాప్ లోకి పరిమితం అయ్యారు తప్ప ఎక్కడ ఘనంగా పుట్టినరోజు వేడుకలు చేసుకున్న దాఖలాలు మాత్రం కనబడలేదు మంత్రివర్యులకే ఇలాంటి జరిగినయి అంటే మరి సమాజం పార్టీ కార్యకర్తలు పార్టీ నాయకులకు కాంగ్రెస్ పార్టీపై కాంగ్రెస్ నాయకులపై ఎంతటి ప్రేమ ఉందో ఎంతటి బాధ్యత ఉందో అర్థమవుతుందని పలువురు చర్చించుకుంటున్నారు

# అఖండ హనుమాన్ చాలీసాలో పాల్గొన్న జ్ఞాన సరస్వతి సభ్యులు

**చొప్పదండి/ కరీంనగర్,మే 30 (అక్షరం న్యూస్ )**
కరీంనగర్ లో గడప నాగరాజు గృహమునందు అఖండ హనుమాన్ చాలీసాలో చొప్పదండి జ్ఞాన సరస్వతి సేవాదళ్ సభ్యులు దండే రవీందర్ రమాదేవి ఆధ్వర్యంలో 33 మంది సభ్యులు పాల్గొన్నారు. గాజుల రమాదేవి, గుర్రం జయప్రద,విజయ,పద్మ,రమ,విజయ,శ్రీలక్ష్మి,సరోజన,పద్మ తదితరులు పాల్గొనడం జరిగింది



# ఆధ్యాత్మిక చింతనతోనే చిన్నారుల్లో సత్ప్రవర్తన

**- కొత్తగూడెం జమియా మస్జిద్ లో ముగిసిన సమ్మర్ ఇస్లామిక్ క్యాంప్**

**-చిన్నారుల ప్రసంగాలు ఆకట్టుకున్నాయి సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్. కె.సాబీర్ పాషా**



**భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం /మే.30/ అక్షరం న్యూస్**
జిల్లా కేంద్రమైన కొత్తగూడెం పట్టణ 3వ పట్టణ పోలీస్ స్టేషన్ పరిదికొని జమియా మస్జిద్ లో మే.01 నుండి మే30 వరకు జమియా మస్జిద్ ఇమామ్ ముఫ్తి యాకుబ్ అధ్యక్షతన నిర్వహించిన సమ్మర్ ఇస్లామిక్ క్యాంపు గురువారం తో ముగిసింది. ఇందులో 7సం నుండి 20 సంవత్సరాల బాల బాలికలు నెల రోజుల పాటు ఇస్లామిక్ బోధనలను అభ్యసించారు. గురువారం తో ముగిసిన ఈ సమ్మర్ క్యాపు కు ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె.సాబీర్ పాషా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సాబీర్ పాషా మాట్లాడుతూ నిర్వాహకులు నెల రోజుల పాటు వందల మంది చిన్నారులకు ఇస్లామిక్ భోదనలతో పాటు ప్రాపంచిక జీవితంలో ఇతరుల పట్ల బాధ్యత ,తల్లిదండ్రులు తో ఎలా మెలగాలి ,బీదలు అన్నార్తుల పట్ల దయ తదితర అనేక అంశాలపై పిల్లలకు పాఠాలు నేర్పిన ఇమాం లకు కృతజ్ఞతలు తెలిపారు. సమ్మర్ ఇస్లామిక్ క్యాంపు లో చిన్నారులు చేసిన ప్రసంగాలు ప్రత్యేకంగా ఆకట్టుకున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జమియతే ఉలేమా ఏ హింద్ జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ కరీం , పెద్దలు జుబేర్ సాబ్ ,జియా ఉద్దీన్ , హాఫిజ్ జలీల్ , సోహైల్ ,అక్రమ్ ,మారూఫ్ ,జమీల్ ,అఫ్తాబ్ తదితరులు పాల్గొన్నార

# కొండగట్టు లో హనుమాన్ జయంతచ్చవాలలో పాల్గొన్న జ్ఞాన సరస్వతి సేవ సభ్యులు



**చొప్పదండి/ కరీంనగర్,మే 30 (అక్షరం న్యూస్ )**
హనుమాన్ జయంతోత్సవాన్ని పురస్కరించుకొని కొండగట్టు లోని ఆంజనేయ దేవాలయం వారి ఆహ్వానం మేరకు చొప్పదండి జ్ఞాన సరస్వతి సేవాదళ్ సభ్యులు కొండగట్టు వెళ్లినారు.రెండు రోజులు భజన కార్యక్రమాలు,సాంస్కృతిక కార్యక్రమాలు ,సేవా కార్యక్రమాలు నిర్వహించడం కొరకు జ్ఞాన సరస్వతి సేవాదళ్ సభ్యులు వెళ్లారు.ఈ కార్యక్రమంలో చొప్పదండ హనుమాన్ భజన మండలి,రుక్మాపూర్ వెంకటేశ్వర సేవా సమితి, కరీంనగర్ సాయి సేవా సమితి భజన మండలి సభ్యులు కార్యక్రమాలు నిర్వహించారు.

# మున్సిపాలిటీ యంత్రాంగం నిర్లక్షం తోనే ప్రమాదాలు

**-భాధ్యత రాహిత్యంగా వ్యవహరిస్తున్నమున్సిపల్ కమిషనర్‌ను సస్పెండ్ చేసి కేసు నమోదు చేయాలి.**

**-ఎంపీటీసీ ఫోరం కన్వీనర్ సింగిరెడ్డి కృష్ణారెడ్డి**



**చొప్పదండి/ కరీంనగర్, మే 30( అక్షరం న్యూస్ )**
కరీంనగర్ జిల్లా చొప్పదండి పట్టణం లో డివైడర్ ల ప్రారంభంలో ఎలాంటి మార్కింగ్ లు కానీ ప్రమాద సూచికలు కానీ ఏర్పాటు చేయక పోవడం తోనే తరచుగా ప్రమాదాలు జరుగుతున్నాయని,ఇంతకు ముందు అనేక సార్లు ప్రమాదాలు జరిగినప్పటికీ, ఈ విషయం పత్రికల్లో వచ్చినప్పటికీ మున్సిపల్ కమిషనర్‌డివైడర్ల వద్ద ప్రమాద సూచికలు ఏర్పాటు చేయక పోవడానికి గల కారణం ఏమిటో మున్సిపల్ కమిషనర్, మున్సిపల్ చైర్మన్ వివరించాలని బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు సింగిరెడ్డి కృష్ణారెడ్డిడిమాండ్ చేశారు.నిన్న రాత్రి చొప్పదండి లో నూతనంగా నిర్మించిన డివైడర్ ప్రారంభం వద్ద డివైడర్ కు లారీ ఢీకొట్టి లారీ ధ్వంసం అవడం తో పాటు లారీ డ్రైవర్ గాయాలు అయిన సంఘటన స్థలాన్ని పరిశీలించిన అనంతరం ఆయన విలేకరుల తో మాట్లాడుతూ డివైడర్ల వద్ద ప్రమాద సూచికలు ఏర్పాటు చేయక పోవడం తో పాటు సంవత్సరం పైగా కొనసాగుతున్న డివెడెర్ల నిర్మాణం తో రోడ్డు కు ఇరువైపులా ఉన్న మట్టి తొలగించాలన్న కనీస భాధ్యత ను కూడా మున్సిపల్ కమిషనర్ విస్మరించడం విధుల పట్ల బాధ్యతా రాహిత్యం కాక మరేమిటని సింగిరెడ్డి కృష్ణారెడ్డి మండి పడ్డారు.ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ చొరవ తీసుకుని డివైడర్ ల వద్ద ప్రమాద సూచికలు ఏర్పాటు చేయాలని విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న చొప్పదండి మున్సిపల్ కమిషనర్ నుసర్వీస్ నుండి డిస్మిస్ చేయాలని మున్సిపల్ చైర్మన్ ను భర్తరఫ్ చేయాలని కృష్ణా రెడ్డి డిమాండ్ చేశారు.

# నేడు తిరుమలాయపాలెం మండలంలో మంత్రి పొంగులేటి పర్యటన..



**ఖమ్మం/ తల్లాడ మే 30 (అక్షరంన్యూస్)**
ఖమ్మం : తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తిరుమలాయపాలెం మండలంలో శుక్రవారం పర్యటించనున్నారు. ఈ మేరకు మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. పర్యటనలో భాగంగా మండలంలోని కొక్కిరేణి, ఎర్రగడ్డ, గోపాలపురం, తిమ్మక్కపేట, తాళ్లచెర్వు, బీరోలు, ఏలువారి గూడెం, బంధంపల్లి, బచ్చోడుతండా, సోలిపురం, రాజారామ్, పైనంపల్లి, జూపెడ, కాకరవాయి, సుద్దవాగుతండా, ముజాహిద్ పురం , ఏనుకుంట తండా, మంగళిబండతండా, రఘునాథపాలెం గ్రామాల్లో పర్యటిస్తారని పేర్కొన్నారు. ఆయా గ్రామాల్లోని ప్రజలు నేరుగా మంత్రిని కలిసి తమ సమస్యలను విన్నవించుకోవచ్చని దయాకర్ రెడ్డి తెలిపారు.

# మంత్రి జన్మదిన సందర్భంగా హనుమాన్ దీక్ష పరులకు పండ్ల పంపిణీ




**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) మే 30 అక్షరం న్యూస్:**
ఐటి శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు 55 వ జన్మదిన సందర్భంగ గురువారం రామగిరి మండలం బేగంపేట చౌరస్తాలో కేక్ కట్ చేసి క్లస్టర్ కన్వీనర్ సందెల కుమార్ ఆధ్వర్యంలో హనుమాన్ దీక్షపరులకు పండ్ల పంపిణీ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు కలువల శంకర్, తీగల రాయమల్లు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఉదరీ కుమార్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు గుర్రాల శంకరమ్మ- రాయమల్లు, మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు లక్కార్తి మల్లయ్య, సీనియర్ కాంగ్రెస్ నాయకులు బొజ్జ శ్రీనివాస్, శ్రీమంతుల లక్ష్మణ్, గంధం రమేష్, కొత్తూరు మోహన్, కెక్కెర్ల శ్రీనివాస్, బొంతల సదా న%శీ%దం, నేదురు సురేష్, గాధసి శంకర్, లింగాల రాయమల్లు, మాతంగి కుమార్, బొంతల రమేష్, బాకం కుమార్, అంకతి కుమార్, రేణిగుంట్ల కొమరయ్య మాదాసి శ్రీనివాస్ శ్రీధర్ల రమేష్ నాంపల్లి కుమారస్వామి మా దాసి శ్రావణ్ తాళ్లపల్లి కొమురయ్య బరపాటి కొమురయ్య ఏటా రమేష్ కాజా పాషా గాజుల అరుణ్ ఇల్లందుల సతీష్ వీరన్న మహిళా కాంగ్రెస్ నాయకులు పూదరి కళ్యాణి తాళ్ల రజిత తదితరులు పాల్గొన్నారు..

# వెంకటేశ్వర స్వామి దేవాలయం 14 వ వార్షికోత్సవంలో పాల్గొని.. ప్రత్యేక పూజలు నిర్వహించిన..వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాసు నాయక్







**ఖమ్మం/ వైరా మే 30 (అక్షరంన్యూస్)**
ఖమ్మం జిల్లా వైరా మండలం కేజీ సిరిపురం గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం 14వ వార్షికోత్స వాన్ని కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయంలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు ఉదయం స్వామివారికి అభిషేక పూజలు నిర్వహించారు. అనంతరం దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం జరిపించారు. కార్యక్రమంలో వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ దేవాలయం కమిటీ సభ్యులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.
కళ్యాణ మహోత్సవానికి వేలాది మంది భక్తులు హాజరై స్వామివారి కల్యాణాన్ని తిలకించారు. కళ్యాణాన్ని సరి పూడి బాబురావు దంపతులు పరుచూరి రామారావు దంపతులు కుటుంబ సభ్యులు స్వామివారికి పట్టు వస్త్రాలు అందజేసి పూజలు నిర్వహించారు. ఖమ్మం పట్టణానికి చెందిన సరిపూడి బాబురావు దంపతులు వెంకటేశ్వర స్వామి పద్మావతి గోదాదేవి అమ్మవార్లకు వెండి వస్తువులు బహూకరించారు పర్చూరు రామారావు దంపతులు రెండు లక్షల రూపాయల ఖర్చుతో భక్తులకు మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ మాట్లాడుతూ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవంలో పాల్గొనడం మంచి శుభ పరిణామం అని అన్నారు ఈ సందర్భంగా రైతులకు పాడి పంటలు సమృద్ధిగా అందాలని కోరారు. ఈ కార్యక్రమంలో సరిపుడి బాబురావు దంపతులు పరుచూరి రామారావు దంపతులు కుటుంబ సభ్యులు చైర్మన్ మచ్చ వెంకటేశ్వరరావు, కార్యదర్శి నంబూరు ప్రసాద్ రావు,పర్చూరి రామారావు మచ్చ నరసింహారావు, మచ్చ వెంకటేశ్వరరావు బుజ్జి మట్టూరి నాగేశ్వరరావు మట్టూరి వెంకటేశ్వరరావు, మోరంపూడి బాబురావు, మచ్చ వెంకటేశ్వరరావు, కొండపినేని వెంకటేశ్వరరావు తూము కోటేశ్వరరావు మందడపు శరభయ్య,మచ్చ మధుసూదన్ రావు, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు దాసరి దానేలు, శీలం వెంకట నర్సిరెడ్డి, దొడ్డ పుల్లయ్య, మల్లు రామకృష్ణ, ఏన్కూరు మండల అధ్యక్షులు స్వర్ణ నరేందర్, భక్తులు పాల్గొన్నారు.

# రేపు నెల నెలా ఉచిత మెడికల్ క్యాంపు...

**ఖమ్మం/ తల్లాడ మే 30 (అక్షరంన్యూస్)**

మాజీ ఎమ్మెల్యే బోడేపూడి వెంకటేశ్వరరావు విజ్ఞాన కేంద్రం (బివికె) భారత కమ్యూనిస్ట్ పార్టీ మార్క్సిస్టు ఖమ్మం (సీపీఎం) టూ టౌన్ కమిటీ ఆధ్వర్యంలో జూన్ ఫస్ట్ మొదటి శనివారం ఖమ్మం మంచికంటి హాల్ లో ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహిస్తున్నట్లు , ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని నిర్వాహకులు వై.విక్రమ్, వై.శ్రీనివాసరావు ఒక ప్రకటనలో కోరారు. గత ఏడు సంవత్సరాలుగా ప్రతి నెలా ఫస్ట్ శనివారం క్రమం తప్పకుండా మెడికల్ క్యాంపు జరుగుతుంది అని తెలిపారు. మెడికల్ క్యాంపులో ఉచితంగా వేల రూపాయలు విలువ చేసే డయాబెటిక్ కంటి నరం పరీక్షలు, మరియు కిడ్నీ సిరమ్ క్రియాటినైన్ పరీక్షలు కూడా చేస్తున్నట్లు తెలిపారు. ప్రముఖ డాక్టర్లు పర్యవేక్షణలో బిపి, షుగర్ , పక్షవాతం తదితర అనారోగ్య సమస్యలకు ఉచితంగా పరీక్షలు నిర్వహించి, మందులు పంపిణీ జరుగుతుంది అని తెలిపారు. ప్రతి నెలా ఒక ప్రత్యేకమైన విభాగం వైద్యులను పిలిచి ఉచితంగా పరిక్షలు నిర్వహించి మందులు కూడా ఉచితంగా పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. వైద్య పరీక్షలు ఉదయం 6 గంటల నుంచి మధ్యాహ్నం 11 గంటలకు వరుకు మెడికల్ క్యాంపు జరుగుతుంది అని, ఈ ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## సబ్ రిజిస్ట్రార్ ఆఫీసును తరలిస్తే నిరాహార దీక్ష

**తెలంగాణ అంబేద్కర్ సంఘ జిల్లా ప్రధాన కార్యదర్శి పచ్చునూరి కరుణాకర్**





హనుమకొండ/భీమదేవరపల్లి/మే 30(అక్షరం న్యూస్):

హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని సబ్ రిజిస్ట్రార్ ఆఫీసు పై వ్యక్తిగత కక్షసాధింపు కోసం, అనవసర రాద్ధాంతం చేస్తే ఊరుకోబోమని తెలంగాణ అంబేద్కర్ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పర్చునూరి కరుణాకర్ హెచ్చరించారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ గత 40 సంవత్సరాలుగా భీమదేవరపల్లి తాలూకా ఏర్పడినప్పటి నుండి కొనసాగుతున్న సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయం నాలుగు మండలాలకు సేవలు అందిస్తుందని అన్నారు. రిజిస్ట్రేషన్ కార్యాలయం పై ఇష్టం వచ్చినట్లు దుష్ప్రచారం చేయడం తగదన్నారు. కార్యాలయం పై వచ్చే నిరాధార ఆరోపణలు తట్టుకోలేక సబ్ రిజిస్ట్రార్ దీర్ఘకాలిక సెలవుపై వెళ్లడం జరిగిందన్నారు. కక్ష సాధింపు కోసం రిజిస్ట్రేషన్ కార్యాలయంపై అనవసర ఆరోపణలు చేయవద్దని హితవు పలికారు. దీనివల్ల రిజిస్ట్రేషన్ కార్యాలయం వేరే మండలానికి తరలి వెళ్లే అవకాశాలు ఉన్నాయని, సబ్ రిజిస్ట్రేషన్ ఆఫీసును తరలించే ప్రయత్నం చేస్తే నిరాహార దీక్షలు చేపడుతామని హెచ్చరించారు. మండల కేంద్రంలో గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సబ్ రిజిస్ట్రేషన్ ఆఫీసుకు శంకుస్థాపన చేశారన్నారు. ఏండ్లు గడిచిన భవనం పిల్లర్ల దశలోనే నిలిచిపోయిందని,స్థానిక ఎమ్మెల్యే, మంత్రి పొన్నం ప్రభాకర్, స్టాంపులు రిజిస్ట్రేషన్ల శాఖ అధికారులు చొరవ తీసుకుని నిలిచిపోయిన సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయం పూర్తి చేయాలని విజ్ఞప్తి చేసారు.

## ఆదివాసీల మనుగడ, హక్కులకు భంగం

**పెనుప్రమాదంలోకి నెడుతున్న పాలకులు**

వరంగల్,మే30అక్షరం న్యూస్

ఆదివాసీలకు ప్రత్యేక రాజ్యాంగ హక్కులు ఉంటాయన్న సంగతి కానరావడంలేదని ఆదివాసి హక్కుల పోరాటసమితి, తుడుందెబ్బ తెలంగాణ రాష్ట్ర వ్యవస్థాపక ప్రధానకార్యదర్శి సిద్దబోయిన లక్ష్మినారాయణ ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రం ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడిన నాటినుండి పాలనలోనికి వచ్చిన పాలకులు ఆదివాసీలను,వారి నివాస ప్రాంతాలను, వారి రాజ్యాంగ హక్కులను పరిగణంలోనికి తీసుకోలేదని ఆయన ఆరోపించాడు. తెలంగాణ రాష్ట్రంలోని 10 జిల్లాలను అశాస్త్రీయంగా 33 జిల్లాలుగా ఏర్పాటు చేసేక్రమంలో ఆదివాసీలను నివాస ప్రాంతాలను ముక్కుచెక్కలు చేసిన క్రమాన్ని ఆదివాసీలు తప్పుపట్టి మాప్రాంతాలను ఒకే జిల్లాలుగా ఏర్పాటు చేయాలని ప్రతిపాదనలను పెట్టారు. పాలకులు ఆదివాసీల ప్రతిపాదనలను ప్రక్కకు నెట్టి జిల్లాలను ఏర్పాటు చేశారు. ఆ జిల్లాల ఏర్పాటుతో ఐటీడీఏల ద్వారా అభివృద్ధి జరగాల్సిన ఆదివాసీల పరిస్థితి అగమ్యగోచరంగా తయారైందన్నారు. జీవో.ఎంఎస్ నెం.57 ఐటీడీఏల 5వ షెడ్యూల్డ్ ప్రాంతాల పాలన, అభివృద్ధి, ఆదివాసుల వికాసం,పురోభివృద్ధి, కాలనుగుణంగా మారుతున్న ధృక్పధాలకు అనుగుణంగా ఆదివాసీల పరిస్థితిని అంచనావేసి ప్రణాళికలు తయారు చేసే ఐటీడీఏల పాత్ర నామమాత్రంగా మారిపోయిందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన 33జిల్లాలను నూతన జోనల్ వ్యవస్థను ఆదివాసీ ప్రాంతాలను కలుపుతూ ఏర్పాటు చేశారు.ఈ జోనల్ వ్యవస్థ ముసాయిదాను రూపొందించే క్రమంలో ఆదివాసీల నివాస ప్రాంతాలను,ప్రత్యేక హక్కులను రాజ్యాంగ రూపకర్తలుప్రతి పాదించి రాజ్యాంగంలో పొందపరిచారన్న సంగతిని మరచిపోయినారన్నారు. ఆదివాసీల ప్రత్యేక స్థితి గతులను పరిగణలోనికి తీసుకోవలన్న సంగతిని మరచిపోయి,సాధారణంగా మైదాన ప్రాంతాలను వర్తించే అంశాలను రూపొందించి, 2018 రాష్ట్రపతి జోనల్ ఉత్తర్వులను పొందింది తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం. ఈ ఉత్తర్వులను అమలు చేయుటకుగాను, జీవో.317ని రూపొందించి నిర్ధాక్ష్యణంగా అమలు చేసి, ఆదివాసీల రాజ్యాంగ పరిమితులను చెదరగొట్టిందన్నారు. ఆదివాసీ నిరుద్యోగులకు ప్రత్యేకంగా జారీ చేసిన ఉద్యోగ కల్పన జీవోలను కనుమరుగు చేసిందన్నారు. ఆదివాసీల హక్కులపై, ప్రాంతాలపై, ప్రాంతాల స్థితిగదులపై ఆదివాసీల పక్షాన రాజకీయ రిజర్వేషన్లతో ఎన్నుకోబడిన ఆదివాసీ రాజకీయ నాయకులు దృష్టిపెట్టడంలేదన్నాడు.ఇప్పటికైన పాలనలోనికి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రభత్వం ఆదివాసీల కోసం ఆలోచన చేయాలని లక్ష్మినారాయణ కోరారు.

## బ్రిటన్‌లో సార్వత్రిక ఎన్నికల సందడి

- జూలై 4న ముందస్తు ఎన్నికలకు రెడీ
- పార్లమెంట్ రద్దుతో మొదలైన ప్రచారం

బ్రిటన్,మే30అక్షరం న్యూస్

బ్రిటన్‌లో త్వరలో సార్వత్రిక ఎన్నికలు జరగనున్నాయి. జులై 4న ముందస్తు ఎన్నికలకు వెళ్లనున్నట్లు ఆ దేశ ప్రధాన మంత్రి రిషి సునాక్ ఇటీవలే ప్రకటించారు. ఈ నేపథ్యంలో ఎన్నికలకు ముందు బ్రిటన్ పార్లమెంట్ రద్దయ్యింది. ఎన్నికల షెడ్యూల్‌కు అనుగుణంగా పార్లమెంట్‌ను గురువారం రద్దు చేశారు. ఇక బ్రిటన్ పార్లమెంట్‌లో మొత్తం 650 మంది సభ్యులు ఉంటారు. పార్లమెంట్ రద్దుతో ఐదు వారాల ఎన్నికల ప్రచారం అధికారికంగా ప్రారంభమైంది. జులై 4న బ్రిటన్‌లో సార్వత్రిక ఎన్నికలు జరగనున్నందున అందుకు తగ్గట్లుగా ఏర్పాటు చేస్తున్నారు. గత 14 ఏళ్లుగా బ్రిటన్‌లో కన్జర్వేటివ్ పార్టీ అధికారంలో ఉంది. రెండేళ్ల క్రితం ఆ దేశ ప్రధానిగా భారత సంతతికి చెందిన రిషి సునాక్ బాధ్యతలు చేపట్టి చరిత్ర సృష్టించారు. అయితే, ప్రధానిగా సునాక్ తీసుకున్న నిర్ణయాలపై సొంత పార్టీ నేతల నుంచే విమర్శలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఇప్పుడు జరగబోయే ఎన్నికలు ఆసక్తికరంగా మారాయి. ఈ ఎన్నికల్లో అధికార కన్జర్వేటివ్ పార్టీకి ఓటమి ఖాయమంటూ అత్యధిక ఒపీనియన్ పోల్స్ అంచనా వేస్తున్నాయి. ఈ ఎన్నికల్లో విపక్ష లేబర్ పార్టీ మెరుగైన ఫలితాలు సాధిస్తుందని అంచనాలు వెలువడు తున్నాయి. నెల 23న ప్రధాని అధికారిక నివాసం '10 డౌనింగ్ స్ట్రీట్' వద్ద వర్షంలో తడుస్తూనే సునాక్ ఎన్నికల తేదీలపై ప్రకటన చేశారు. 'బ్రిటన్ ప్రజలు తమ భవిష్యత్తు ఎలా ఉండాలో ఎంచుకునే సమయం వచ్చింది.

# ఐదేళ్లు పూర్తి చేసుకున్న జగన్ పాలన

- ఫ్యాన్ గాలికి కకావికలం అయిన టిడిపి
- రెండుచోట్లా ఓటమి చెందిన పవన్ కళ్యాణ్
- అడ్రస్ లేకుండా పోయిన కాంగ్రెస్, బిజెపి
- మరో ఐదేళ్లకు అవకాశం దక్కిందా లేదా అన్న ఉత్కంఠ
- 4న ఫలితాలతో తేలనున్న జగన్ భవితవ్యం




హైదరాబాద్,మే30(అక్షరం న్యూస్

విభజిత ఆంధ్రప్రదేశ్‌కు 2019 మే 30న రెండో ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రమాణం చేశారు. ఆయన ప్రమాణం చేసిన నేటికి సరిగ్గా ఐదేళ్లు పూర్తి అయ్యాయి. 2019 ఎన్నికల్లో అఖండ మెజార్టీతో విజయం సాధించి దేశమంతా ఆంధ్రప్రదేశ్‌వైపు చూసేలా చేశారు. 50 శాతానికిపైగా ఓటు శాతంతో 151 ఎమ్మెల్యే సీట్లు, 22 లోక్‌సభ స్థానాల్లో ఫ్యాన్ గిరగిరా తిరిగేలా చేశారు. వైఎస్ తరవాత ఆయన తనయుడు సిఎం కావడంతో చరిత్రకెక్కింది. ఈ ఐదేళ్లలో ఎన్నో సంచలనాత్మక నిర్ణయాలతోపాటు కొన్ని వివాదాస్పద నిర్ణయాలు కూడా జగన్ సర్కారు తీసుకుంది. విద్యుత్, బస్ చార్జీలు పెంపు, చెత్తపై పన్ను, ప్రభుత్వ బిల్డింగ్‌లకు వైసీపీ రంగులు వేయడం, దిశ పేరుతో తీసుకొచ్చిన చట్టం అమలు కాకపోవడం, పాస్‌బుక్‌లపై జగన్ ఫొటో, ఇలాంటి నిర్ణయాలు చాలా వరకు విమర్శలపాలు అయ్యాయి. అలాగే అమరావతిని అడ్రస్ లేకుండా చేశారు. ఇసుక, మట్టి, మైనింగ్, లిక్కర్ మాఫియాలు రాజ్యమేలాయి. జగన్ అనుయాయులు వీటితో అందినకాడికి దోచుకున్నారు. ఎదురుతిరిగిన వారిని మట్టుబెట్టారు. ఈక్రమంలో పలు సందర్భాల్లో కోర్టు మొట్టికాయలు కూడా వేసింది. అయితే ఇవన్నీ ఎలా ఉన్నా ప్రజలు మరో ఐదేళ్ల కోసం ఆశీర్వదించారా లేదా అన్నది జూన్ నాలుగున జరిగే ఓట్ల లెక్కింపులో తేలనుంది. వైసిపి మాత్రం తిరిగి తమదే ప్రభుత్వం అని ధీమాగా ఉంది. గత ఎన్నికల్లో జగన్ ప్రభంజనంలో తెలుగుదేశం 23 అసెంబ్లీ సీట్లు, కేవలం మూడంటే మూడే లోక్‌సభ స్థానాలతో ప్రాణాలు నిలుపుకోగా... ఒక్కస్థానంతో సరిపెట్టుకుంది. రెండు జాతీయ పార్టీలకు డిపాజిట్లు కూడా రాలేదు. ఒక్క ఛాన్స్ అంటూ ఇచ్చిన పిలుపును ప్రజలు సాకారం చేశారు. ఒక్క ఛాన్స్ అంటూ జగన్ చేసిన ప్రచారం, నవ రత్నాలు పేరుతో తీసుకొచ్చిన మేనిఫెస్టో ప్రజలను బాగా ఆకర్షించింది. ఆనాటి ఎన్నికల్లో అద్భుతాలే జరిగాయి. 23 ఎమ్మెల్యే, 3 ఎంపీ స్థానాలతో టీడీపీ బిక్కచచ్చిపోతే... లోకేష్ పరాజయం, పవన్ కల్యాణ్ రెండుచోట్ల ఓడిపోవడం ఆ పార్టీలను మరింత కుంగదీసింది. ఈ ఫ్యాన్ హోరుగాలిలో బీజేపీ, కాంగ్రెస్ అభ్యర్థులు కనీసం పోటీ ఇవ్వలేకపోయారు. ఇంత భారీ మెజార్టీతో విజయం సాధించిన జగన్ మోహన్ రెడ్డి 2019 మే 30 విజయవాడలోని ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో రెండో ముఖ్యమంత్రిగా ప్రమాణం చేశారు. అప్పటి ఆంధ్రప్రదేశ్ గవర్నర్‌గా ఉన్న ఈఎస్ఎల్ నరసింహన్ ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమానికి వైసీపీ శ్రేణులు, తెలంగాణ సీఎం కేసీఆర్, తమిళనాడు నుంచి స్టాలిన్ ఇలా చాలా మంది హేమాహేమీలు వచ్చారు. అలా అధికారంలోకి వచ్చిన జగన్.. కీలకమైన నిర్ణయాలతో సంచలనం రేపారు. ఎన్నికల్లో హామీ ఇచ్చిన మేనిఫెస్టోనే భగవద్గీత, బైబిల్, ఖురాన్ అని చెప్పుకొచ్చి అది అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో ఉండాలని ఆదేశాలు ఇచ్చారు. అమరావతి పేరుతో భూదందా జరిగిందని దానిని ప క్కన పెట్టారు. మూడు రాజధానులంటూ.. రాజధాని లేకుండా పాలన సాగించారు. పోలవరం కాంట్రాక్టర్‌ను మార్చినా ఐదేళ్లలో దానిని పూర్తిచేయలేక పోయారు. ఖాతాదారులకు నేరుగా డబ్బులు పంపిణీ చేయడం అన్న కొత్త పాలసీతో ఐదేళ్లు పూర్తి చేసుకున్నారు. ఇకపోతే మొన్నటి ఎన్నికల్లో తన మేనిఫెస్టోనే ప్రచార అస్త్రంగా మార్చుకున్నారు. అందులోని 99 శాతం హామీలు అమలు చేశామని 95 శాతం హామీలు మొదటి ఏడాదిలోనే పూర్తి చేశామని చెప్పుకొచ్చారు. ప్రతి ఎన్నికల ప్రచార సభల్లో కూడా 2019 నాటి వైసీపీ మేనిఫెస్టో, 2014 నాటి టీడీపీ మేనిఫెస్టోను చూపించి విమర్శలు చేశారు. రెండింటికీ తేడాను గమనించిన 2024 ఎన్నికల్లో ఓటు వేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అమరావతికి జై కొట్టిన జగన్ మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన వెంటనే మూడు రాజధానుల ప్రస్తావన తీసుకొచ్చారు. లెజిస్లేటివ్ క్యాపిటల్‌గా అమరావతి, ఎగ్జక్యూటివ్ క్యాపిటల్‌గా విశాఖ, జ్యుడీషియల్ క్యాపిటల్‌గా కర్నూలు ఉంటుందని సభలో ప్రకటించి సంచలనం సృష్టించారు. అప్పటి వరకు అమరావతే రాజధానిగా ఉంటుందని భావించిన వారందరికీ షాక్ ఇచ్చారు. దీనిపై రాష్ట్రంలో రాజకీయ ప్రకంపనలు రేగాయి. న్యాయస్థానాల్లో వాదనలు జరుగుతున్నాయి. 2024 ఎన్నికల్లో కూడా దీన్ని ప్రధానంగా పార్టీలు ప్రచారం చేశాయి. గెలిచిన వెంటనే

విశాఖ కేంద్రంగా తాను ప్రమాణం చేస్తానంటూ జగన్ ప్రకటిస్తే... అమరావతిలోనే ప్రమాణం చేస్తామంటూ టీడీపీ నేతలు చెప్పుకొచ్చారు. జగన్ మోహన్ రెడ్డి తీసుకున్న కీలక నిర్ణయాల్లో జిల్లా వికేంద్రీకరణ ఒకటి. 13 జిల్లాలుగా ఉన్న విభజిత ఆంధ్రప్రదేశ్‌ను 26 జిల్లాలుగా మార్చారు. 25 పార్లమెంట్ నియోజకవర్గాలను బేస్ చేసుకొని 26 జిల్లాలు ఏర్పాటు చేశారు. మన్యం ప్రజల కోసం ప్రత్యేకంగా అల్లూరిసీతారామరాజు, పార్వతీపురం అనే రెండు జిల్లాలను ఏర్పాటు చేశారు. జగన్ పాలనలో గ్రామ సచివాలయాల ఏర్పాటు. పాలనను మరింతగా ప్రజల చెంతకు తీసుకెళ్లేందుకు ఏర్పాటు చేసిందీ ఈ వ్యవస్థ. ప్రజలకు అవసరమైన అన్ని వ్యవస్థలకు సంబంధించిన సిబ్బంది ఈ సచివాలయంలో ఉంటారు. అంటే రాష్ట్రంలో సచివాలయానికి ఉండే ప్రాధాన్యత గ్రామ వార్డు సచివాలయాలకు ఉంటుందని ప్రభుత్వ ఆలోచన. ప్రజలు ఎవరూ మండలాలు, జిల్లా అధికారుల చుట్టూ తిరిగే పని లేకుండా వారి నివాస ప్రాంతంలోనే పనులు చక్కబెట్టే ఉద్దేశంతో దీన్ని రూపొందించారు. ఈ వ్యవస్థ ఏర్పాటుతో భారీగా ఉద్యోగ నియామకాలు చేపట్టింది ప్రభుత్వం. ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిలో ఉండేందుకు ఈ వలంటీర్ వ్యవస్థను ఏర్పాటు చేశారు. ప్రతి 50 కుటుంబాలకు ఒక వలంటీర్‌ను ఐదు వేల గౌరవేతనం ఇస్తూ నియమించింది. ఆ కుటుంబాలకు ప్రభుత్వం నుంచి అందాల్సిన పథకాలు క్రమంగా అందేలా చూడటమే వీరి ప్రధాన విధి.అయితే దీనితో పంచాయితీ వ్యవస్థను నిర్వీర్యం చేశారు. సర్పంచ్‌లు, వార్డు మెంబర్లకు ప్రాధాన్యం లేకుండా చేశారు. ఓ రకంగా చెప్పాలంటే పంచాయితీరాజ్ వ్యవస్థను పాతరేశారు. ఎన్నికల సమయంలో ఈ వ్యవస్థపై ఈసీ ఆంక్షలు విధించడంతో పెను దుమారమే రేగింది. ఏకంగా ప్రచారంలో కూడా ఇది ప్రధాన పాత్ర పోషించింది. వైద్య, విద్య వ్యవస్థను బాగు చేసేందుకు నాడు నేడు పేరుతో జగన్ సర్కారు ఓ విప్లవాత్మకమైన కార్యక్రమం చేపట్టింది. శిథిలావస్థలో ఉన్న బడులు, వైద్యాలయాల రూపురేఖలు మార్చేందుకు ప్రయత్నించింది. ప్రతి నియోజకవర్గంలో కొన్ని ప్రాంతాల్లో ఉన్న ఎంపిక చేసిన బడులు, వైద్యాలయాల పునర్‌నిర్మాణం చేపట్టింది. ఆధునిక హంగులతో పూర్తి సాంకేతికతతో ఆదర్శంగా ఉండేలా నిర్మాణాలు చేపట్టింది. సంక్షేమ పథకాలు లబ్దిదారులకు నేరుగా చేరేందుకు బటన్ నొక్కడాన్ని కూడా ప్రాధాన్య అంశంగా తీసుకుంది జగన్ సర్కారు. ఏడాదిలో ఏ నెల ఏ పథకానికి డబ్బులు విడుదల చేయబోతున్నారో ముందుగానే సంక్షేమ క్యాలెండర్ విడుదల చేశారు. ఇలా ప్రతి నెలకో పదిహేను రోజులకో ఒకసారి బటన్ నొక్కి నేరుగా లబ్దిదారుల ఖాతాల్లోనే నిధులు జమ చేసే విధానానికి శ్రీకారం చుట్టారు. ఇలా ఈ డీబీటీ ద్వారా రూ.2.70 లక్షల కోట్లు లబ్దిదారుల ఖాతాల్లో జమ చేశామని ప్రభుత్వం లెక్కలు చెబుతోంది. జగన్ సర్కారు తీసుకున్న మరో నిర్ణయం మహిళకు ఇళ్ల స్థలాల పంపిణీ. ఇళ్ల పథకంలో భాగంగా జగన్ సర్కారు భారీగా భూములు కొనుగోలు చేసింది. ఊరి సమీపంలో ఈ స్థలాలు కొనుగోలు చేసి అందులో లబ్దిదారులకు ఇల్లు కట్టించి ఇచ్చింది. చాలా మంది ఇల్లు కట్టుకోగా మరికొన్ని నిర్మాణ దశలోఉన్నాయి. ఇలా తాను అన్నీ పనులు చేసానని మరోమారు ఆశీర్వదించాలని జగన్ ఎన్నికల్లో కోరారు. వారు ఏ మేరకు స్పందించారన్నది 4న తెలియనుంది.

# టోల్ ఛార్జీల బాదుడు తప్పదు

- ఐదు నుండి ఏడు శాతం పెంచడానికి కసరత్తు
- జూన్ నెలలోనే సిద్దంగా ఉన్న మోడీ సర్కార్



న్యూఢిల్లీ,మే30అక్షరం న్యూస్

దేశంలో రోడ్ల కనెక్టివిటీని బాగా పెంచామని, జాతీయరహదారులను విస్తరించామని బిజెపి పదేపదే గొప్పలు చెప్పుకుంటోంది. ఈ క్రమంలో అందుకు తగ్గట్లుగానే పెట్రో ధరలను బాగానే పెంచింది. వాహన ఛార్జీలను పెంచారు. తాజాగా మరోమారు టోల్ వలిచేందుకు కేంద్రం సిద్దంగా ఉంది. వాహనదారులు కూడా అందుకు సిద్దపడాల్సిందే. దేశ ప్రజానీకంపై మరోమారు టోల్‌ఛార్జీ భారం పడనుంది. ప్రస్తుత ధరలపై ఐదు నుండి ఏడు శాతం పెంచడానికి కసరత్తు జరుగుతోందని సమాచారం. లారీ యజమానుల లెక్కల ప్రకారం అన్ని రోడ్లపై కలిపి ప్రతి ఏడాది టోల్‌గేట్ల రూపంలో రూ.17 వేల కోట్లు వసూలు అవుతోంది. దీని ప్రకారం ఐదుశాతం పెంచితే రూ.850 కోట్లు, ఏడుశాతం పెంచితే రూ.1190 కోట్లు భారం పడుతుందని లారీ యజమానుల సంఘం నాయకులు తెలిపారు. ఇది లెక్కల్లో కనిపించేదేనని, కనిపించని భారాలు ఇంకా ఉంటాయని వారు తెలిపారు. ఈ ఏడాది ఏప్రిల్‌లోనే టోల్ ఛార్జీలను బాదేయాలని చూసిన కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం సార్వత్రిక ఎన్నికల దరిమిలా ఆ నిర్ణయాన్ని వాయిదా వేసుకుంది. ఈ నేపథ్యంలో జూన్ మొదటి వారంలోనే టోల్ పెంపు నిర్ణయాన్ని అమలులోకి తీసుకువచ్చే అవకాశం ఉన్నట్లు సమాచారం. ప్రస్తుతం రాష్ట్రంలో 55 జాతీయ రహదారుల్లో 8683.15 కిలోమీటర్ల రోడ్లు ఉన్నాయి. వీటిపై సుమారు 72 వరకూ టోల్‌గేట్లు ఉన్నాయి. ఇచ్ఛాపురం నుండి తడ వరకూ ఉన్న 16వ నెంబరు జాతీయ రహదారిపై 16 టోల్‌ప్లాజాలు ఏర్పాటు చేశారు. 1997లో కిలోమీటర్లుకు రూ.1.50 పైసలు మాత్రమే వసూలు చేస్తామని కాంట్రాక్టర్లతో ఒప్పందం చేసుకున్న కేంద్రం లోని జాతీయ రహదారుల విభాగం ఇప్పుడు కిలోమీటరుకు లారీకి అయితే ఆరు నుండి ఎనిమిది రూపాయలు వరకూ వసూలు చేస్తోంది. కార్లు, బస్సులు, ఇతర వాహనాలకు వాటి స్థాయినిబట్టి కిలోమీటరుకు నాలుగు రూపాయల వరకూ వసూలు చేస్తున్నారు. టోల్‌గేటుకు టోల్‌గేటుకు మధ్య నియమిత దూరం ఉండాలనే నిబంధనను అధికారులు పాటించడం లేదు. కోన్నిచోట్ల టోల్‌గేట్లు 40 కిలోమీటర్ల లోపు ఉంటే కొన్ని చోట్ల 60 కిలోమీటర్ల లోపు ఉన్నాయి. కృష్ణాజిల్లాలో పొట్టిపాడు, కలపర్రు మధ్య 21 కిలోమీటర్లు మాత్రమే ఉంటుంది. రోడ్డు నిర్మాణ సమయంలో కాంట్రాక్టులకు తీసుకున్న వారికి ఏదోఒకచోట స్థానంలో టోల్‌గేట్ కట్టబెట్టే పేరుతో ఇష్టారాజ్యంగా అప్పగించేశారు. దీనివల్ల లారీ యజమానులపై ఎక్కువభారం పడుతోంది.టోల్‌గేట్లు కూడా ఒక్క పద్ధతి ప్రకారం వసూలు ఉండటం లేదు. టోల్‌ట్యాక్స్‌కు సంబంధించి గతంలో కారు, లైట్, హెవీ వెహికల్ అని మూడు కేటగిరీలు మాత్రమే ఉండేవి. ఇలా అయితే ఎన్ని యాక్సిల్స్ ఉన్నా ఒకే ఫీజు ఉండేది. అయితే రోడ్డు అరుగుదల పేరుతో హెవీ వెహికల్స్‌ను నాలుగు రకాలుగా విభజించారు. త్రీయాక్సిల్, ఫోర్త్, సిక్స్ యాక్సిల్, ఎర్త్‌మూవింగ్ ఎక్విప్‌మెంట్స్ అంటూ పెంచుకుంటూ పోయారు. దీంతో టోల్‌భారం పెరిగిపోయింది.టోల్‌ట్యాక్స్ ఎంత పెంచినా అ భారం చివరకు వస్తువులను రవాణా చేసుకునే సంస్థలు, వ్యక్తుల మీదే పడుతుంది. పెరిగిన టోల్‌కు అనుగుణంగా రవాణా ఛార్జీలను లారీ యజమానులు పెంచుతున్నారు.

# ఆంజనేయ దీక్ష స్వాములకు బిక్ష ఏర్పాటు చేసిన మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్



కాల్వ శ్రీరాంపూర్, పెద్దపల్లి జిల్లా మే 30 అక్షరం న్యూస్: మండల కేంద్రంలోని హరిహర క్షేత్రాలయంలో గురువారం రోజున కాంగ్రెస్ నాయకులు మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ ఆధ్వర్యంలో హనుమాన్ దీక్ష స్వాములకు బిక్ష ఏర్పాటు చేసి ఆంజనేయ స్వాములకు స్వయంగా వడ్డన చేశారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్, మాజీ సర్పంచ్ మాదాసి సతీష్, సోన్నాయి టెంకం శివరామకృష్ణ, అల్లం దేవేందర్ యాదవ్ ఎనగంటి రవి, సబ్బని రాజమల్లు పోట్టాల ముండయ్య మరియు హనుమాన్ భక్తులు తదితరులు పాల్గొన్నారు

# కన్నుల పండుగగా హనుమాన్ శోభాయాత్ర



వెల్గటూర్/జగిత్యాల/అక్షరం న్యూస్:- మండల కేంద్రంలోని శ్రీరామ భక్తాంజనేయ స్వామి ఆలయంలో హనుమాన్ జయంతి ఉత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా మండల కేంద్రంలో హనుమాన్ స్వామి శోభాయాత్ర కనుల పండుగ జరిగింది. హనుమాన్ దీక్ష స్వాములు, మరియు భక్తులు తదితరులు పాల్గొన్నారు

# నాగెపల్లిలో పేదల ఇండ్లు కూల్చివేత అన్యాయం

**జిల్లా జడ్పీచైర్మన్ పుట్ట మధూకర్**



రామగిరి (పెద్దపెల్లి జిల్లా) మే 30 అక్షరం న్యూస్:

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత మంథని నియోజక వర్గాంలో ఆరాచకాలు పెరిగి యుపిని మరిపిస్తునట్లు ఇందులో భాగంగానే నాగెపల్లిలో వాళ్ల ఆరాచకాలు యుపి రాష్ట్రాన్ని తలదన్నేవిధంగా ఉన్నాయని జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్ అన్నారు. మండలంలోని నాగెపల్లి గ్రామంలో గురువారం రోడ్డు విస్తరణ పేర అక్కడి గ్రామంలో కూల్చివేసిన పేదల ఇండ్లను ఆయన పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడారు. పేదల ఇండ్లను కూల్చి వేయడం అన్యాయని అన్నారు. మంథని నియోజకవర్గానికి బ్రాహ్మణుడిని ఎమ్మెల్యేగా గెలిపిస్తే బీసీల ఇండ్లు కూలగొడ్తున్నాడని మాజీ ఎమ్మెల్యే, పెద్దపల్లి జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధు ఆరోపించారు. తాను ఎమ్మెల్యేగా, జడ్పీ చైర్మన్‌గా పది సంవత్సరాలు అధికార పార్టీలో ఉండి ఏ ఒక్క రోజు అగ్రవర్ణాలకు సంబంధించిన వారి ఇండ్లను గానీ, బ్రాహ్మణుల ఇండ్ల జోలికి గానీ పోలేదని, కానీ ప్రస్తుతం కాంగ్రెస్ అధికారంలోకి రాగానే గతంలో లాగా వేధింపులకు గురి చేస్తోందని ఆరోపించారు. . పోలీసులు తస్మాత్ జాగ్రత్తగా ఉండాలని, అనవసరంగా అత్యుత్సాహం చూపిస్తే కోర్టుల్లో శిక్షలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పూదరి సత్యనారాయణ గౌడ్, తాజా మాజీ సర్పంచ్ కొండవేనా ఓదెలు యాదవ్, కాపుర బోయిన భాస్కర్,అల్లం తిరుపతి, గద్దల శంకర్, దొమ్మటి కిరణ్ కుమార్, పొన్నం తిరుపతి, శ్రీనివాస్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# నాంపల్లి ప్రధాన రహదారిపై లారీ, డీసీఎం వ్యాన్ ఢీకొని ఒకరు మృతి....!

- **లారీ డ్రైవర్ రాంగ్ రూట్లో వచ్చి డీసీఎం ను ఢీకొనడంతోనే ప్రమాదం జరిగిందని ప్రాథమిక నిర్ధారణ.**
- **ఘటన స్థలాన్ని పరిశీలించి ప్రమాదానికి గల కారణాలు తెలుసుకున్న డి.ఎస్.పినాగేంద్ర చారి.**



రాజన్న సిరిసిల్ల /వేములవాడ, మే – 30 (అక్షరం న్యూస్):

రాజన్న సిరిసిల్ల జిల్లావేములవాడ మున్సిపల్ పరిధిలోని నాంపల్లి ప్రధాన రహదారిపై గురువారం లారీ, డీసీఎం వ్యాను ఢీకొని సిరిసిల్లకు చెందిన తాటిపల్లి బాపురెడ్డి అనే వ్యక్తి చికిత్స పొందుతూ మృతి చెందాడని డిఎస్పి నాగేంద్ర చారి పేర్కొన్నారు. ఖమ్మం జిల్లాకు చెందిన నర్సింగరావు అనే వ్యక్తి పెద్దపల్లికి వెళ్తుండగా రాంగ్ రూట్లో వచ్చి డీసీఎంను బలంగా ఢీకొనడంతో ప్రమాదం జరిగిందని తెలిపారు. ఘటన స్థలాన్ని డి.ఎస్.పి పరిశీలించి దర్యాప్తు చేపట్టారు.

# జిల్లాలో ఎలాంటి విత్తనాల కొరత లేదు ..

**జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్**




ఖమ్మం /తల్లాడ మే 30 (అక్షరంన్యూస్)

జిల్లాలో ఎలాంటి విత్తనాల కొరత లేదని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ తెలిపారు. గురువారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో పోలీస్ కమీషనర్ సునీల్ దత్ తో కలిసి జిల్లాలో విత్తనాలు, వానాకాలం పంట సాగుపై పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వానాకాలం దగ్గర్లో ఉన్నట్లు, రుతుపవనాలు త్వరలో ప్రవేశించనున్నట్లు తెలిపారు. వచ్చే నెల రోజులు రైతులకు ఎంతో కీలకమని, రైతులు సాగు పనుల్లో నిమగ్నమవుతారని అన్నారు. విత్తన డీలర్లు, డిస్ట్రిబ్యూటర్ లతో వారం క్రిందట సమావేశం నిర్వహించి, విత్తన అమ్మకాలు, రైతులకు సహకారం పై దిశానిర్దేశం చేసినట్లు ఆయన అన్నారు. జిల్లాలో పోలీస్, వ్యవసాయ అధికారులతో టాస్క్ ఫోర్స్ ఏర్పాటుచేసి, ప్రతి విత్తన షాపును తనిఖీలు చేపట్టినట్లు తెలిపారు. అధీకృత విత్తన డీలర్లు రైతులకు, ప్రభుత్వ యంత్రాంగానికి సహకరిస్తామని తెలిపినట్లు ఆయన అన్నారు. పత్తి 201834 ఎకరాల్లో సాగు అంచనా ఉన్నట్లు, ఇందుకై ఎకరాకు 2 ప్యాకెట్ల విత్తనాలు అవసరం కాగా, మొత్తంగా 4 లక్షల ప్యాకెట్లు అవసరం వున్నదని, 5 లక్షల 60 వేల ప్యాకెట్లను ప్రణాళిక చేసినట్లు, ఇప్పటికే జిల్లాకు

4 లక్షల 50 వేల ప్యాకెట్లు అందినట్లు, ఇంకనూ విత్తనాలు రవాణాలో జిల్లాకు వచ్చుటకు ఉన్నట్లు ఆయన అన్నారు. రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దని అన్నారు. పచ్చి రొట్టె విత్తనాలు జిల్లాకు 21 వేల 200 క్వింటాళ్ల కేటాయింపు జరగగా, 14 వేల క్వింటాళ్ల విత్తనాలు వచ్చాయని, ఇప్పటికి 11 వేల క్వింటాళ్ల విత్తనాలు అమ్ముడవగా, ఇంకనూ 3 వేల క్వింటాళ్ల విత్తనాలు అందుబాటులో వున్నాయన్నారు. ఇంకనూ 7 వేల క్వింటాళ్లు త్వరలో వస్తాయన్నారు. విత్తనాలను ప్రభుత్వం 60 శాతం సబ్సిడీపై రైతులకు అందిస్తున్నదని ఆయన తెలిపారు. రైతులు పాస్ బుక్ తో వస్తే, రెండున్నర ఎకరాలకు ఒక బ్యాగ్ రైతులకు సబ్సిడీపై అందిస్తామన్నారు. షాపులలో సేల్స్ మెన్ పెంచుతామని ఆయన తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా విత్తన విక్రయ కేంద్రాల్లో మౌళిక సదుపాయాల కల్పన చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సమావేశంలో పోలీస్ కమీషనర్ సునీల్ దత్ మాట్లాడుతూ, గ్రామాల్లో రైతులకు అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. జిల్లాలో పోలీస్, వ్యవసాయ అధికారులతో 21 టాస్క్ ఫోర్స్ బృందాలు ఏర్పాటుచేసి, తనిఖీలు చేపడుతున్నట్లు తెలిపారు. లూజ్ విత్తనాలు, లైసెన్స్ లేకుండా అమ్మకాలు, కాలం చెల్లిన విత్తనాల అమ్మకాలు, అధిక ధరలకు అమ్మకాలు దృష్టికి వస్తే సమాచారం ఇవ్వాలన్నారు. రైతుల సంక్షేమం కోసం సమిష్టిగా బాధ్యతాయుతంగా పనిచేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారిణి విజయనిర్మల, వ్యవసాయ శాస్త్రవేత్త డా. రవి కుమార్, జిల్లా ఉద్యానవన అధికారి వెంకట రమణ, వ్యవసాయ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.






# మూఢనమ్మకాలు, మంత్రాలు, చేతబడుల పేరుతో ప్రజలను మోసం చేస్తే చట్ట ప్రకారం కఠిన చర్యలు....!

- **జిల్లాలో మంత్రాల పేరుతో ప్రజలను మోసం చేసే వారి ఇండ్లు, స్థలలపై ఏకకాలంలో పోలీసుల దాడులు.**
- **జిల్లా వ్యాప్తంగా మూఢనమ్మకాలు, మంత్రాలు, చేతబడుల పేరుతో ప్రజలను మోసం చేసే వారిపై 11 మంది పై కేసులు, 09 మంది బైండోవర్**



రాజన్న సిరిసిల్ల /వేములవాడ, మే – 30 (అక్షరం న్యూస్):

రాజన్న సిరిసిల్ల జిలాల్లో మూఢనమ్మకాలు, మంత్రాలు, చేతబడుల కి సంబంధించిన పలు ఫిర్యాదులు వచ్చిన నేపథ్యంలో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ అదేశాలమేరకు జిల్లా వ్యాప్తంగా మూఢనమ్మకాలు, మంత్రాల పేరుతో ప్రజలను మోసం చేసే ఇండ్లు, స్థలలపై ఏకకాలం లో పోలీసులు దాడులు నిర్వహించి 11 మంది పై కేసులు నమోదు చేయడంతో పాటుగా , 09 మందిని బైండోవర్ చేయడం జరిగిందన్నారు.

**కేసులు అయిన వారి వివరాలు..**

ధనుంజయ్,నర్సయ్య, మల్లేశం, పర్శరములు,రామస్వామి, వెంకటరాములు, శ్రీనివాస్,సురేందర్,శ్రీకాంత్,ప్రవీణ్ కుమార్, రామస్వామి.బైండోవర్ అయిన వారి వివరాలు.రవీందర్,రామకృష్ణ,దయాకర్, మజర్ అలీఖాన్,దశరతం,మహేష్, నాగేంద్ర,నర్సయ్య,దుర్గయ్య,

ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ....ప్రస్తుతం శాస్త్ర సాంకేతిక రంగంలో అడుగిడుతున్న పరిస్థితుల్లో ప్రజలు శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించుకోవలే తప్ప మూఢనమ్మకాలు , చేతబడి,మంత్రాలు, నమ్మి ఇబ్బందుల్లోకి వెళ్లవద్దని,ముఖ్యంగా ఇలాంటివి నమ్మడం వల్ల ఆ కుటుంబాలు చిన్నాభిన్నమవుతున్నాయన్నారు. ప్రతి వ్యక్తి చదువుకొని విజ్ఞానాన్ని పెపొందిన్చుకోవాలని సూచించారు. అనారోగ్యం పాలైన వ్యక్తులు భూతవైద్యులను ఆశ్రయించకుండా ఆస్పత్రిలో చేరి వైద్యం చేయించుకోవాలని సూచించారు.మంత్రాలు, మూఢనమ్మకాల నెపంతో చట్టాన్ని చేతుల్లోకి తీసుకొని దాడులకు, ఇతరత్రా వాటికి పాల్పడే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

సాంకేతిక రంగాల్లో విప్లవాత్మకమైన మార్పులు చోటు చేసుకుంటున్న ఈ రోజుల్లో నిరక్షరాస్యుల తోపాటు కొంతమంది చదువుకున్న వారు కూడా ఈ మూఢనమ్మకాలకు లోనై ఆర్థికంగా, మానసికంగా నష్టపోతున్నారు.ఇప్పటికే చాలా గ్రామాల్లో జిల్లా పోలీస్ శాఖ తరుపున , జన విజ్ఞాన వేదిక వంటి సంస్థలు ద్వారా ఇలాంటి వాటికి వ్యతిరేకంగా అవగాహన సదస్సులు నిర్వహించి ప్రజలను చైతన్యవంతులుగా చేయడం జరుగుతుందన్నారు.చేతబడి, మంత్రాలు,మూఢనమ్మకాల పేరుతో ఎవరినైనా ఇబ్బందులకు గురిచేస్తే స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయాలని ఈ సందర్భంగా ఎస్పీ సూచించారు.

# ఘనంగా రాష్ట్ర మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు



పెద్దపల్లి/ కమాన్పూర్/ మే30/ అక్షరం న్యూస్: మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు 55వ జన్మదిన వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో కాంగ్రెస్ కార్యకర్త అంబీరు శ్రీను ప్రత్యేకంగా తయారు చేయించిన 55 కేజిల బాహుబలి కేక్ ను కట్ చేయడంతో పాటు సపాయి కార్మికులకు బట్టల పంపిణి, ఆసుపత్రి లోని రోగులకు పండ్లు, మజ్జిగ ప్యాకెట్లు పంపిణి చేశారు. కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కేకు కట్ చేసి సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు

# తెలంగాణ రాజముద్ర 2న విడుదల చేసేందుకు ఏర్పాట్లు

- **తెలంగాణ రాజముద్ర విడుదల వాయిదా**
- **మార్పులతో కొత్త లోగో తయారు చేసిన ప్రభుత్వం**
- **2న విడుదల చేసేందుకు ఏర్పాట్లు**
- **చివరి నిముషంలో వాయిదా వేస్తూ ప్రకటన**
- **హడావిడి నిర్ణయం తీసుకోరాదని రేవంత్ ఆలోచన**



హైదరాబాద్,మే30(అక్షరం న్యూస్

తెలంగాణ కొత్త లోగో అంటే అధికారిక రాజముద్ర ఖరారు అయ్యిందని, దానిని దశమ వార్షికోత్సవంలో విడుదల చేయాలని భావించిన కాంగ్రెస్ ప్రభుత్వం వెనక్కి తగ్గింది. దీనిని ప్రస్తుతానికి వాయిదా వేయాలని సిఎం రేవంత్ రెడ్డి నిర్ణయించారు. దీనిపై పూర్తిగా చర్చించి, తుదిరూపు ఇవ్వాలని ఆలోచిస్తున్నారు. హడావిడి నిర్ణయం తీసుకోరాదన్న ఆలోచనలో ఉన్నారు. లోగో దాదాపు ఖరారయ్యిందని గత 24 గంటలుగా హడావుడి జరిగింది. వరుసగా సిఎం రేవంత్ సమావేశాలు పెట్టి చర్చించారు. అదిగో ఇదిగో రిలీజ్ అంటూ కాంగ్రెస్ నేతల ప్రచార మడావిడి కనిపించింది. ఇక సోషల్ మీడియాలో అయితే ఇదిగో ఇదే ఫైనల్ లోగో అని ఫొటోలు తెగ వైరల్ అయ్యాయి. అయితే.. తెలంగాణ కొత్త రాజముద్ర ఆవిష్కరణ వాయిదా పడింది. తొలుత జూన్– 2 విడుదల చేయాలని భావించిన కాంగ్రెస్ సర్కార్ ఇప్పుడు వాయిదా వేస్తున్నట్లు ప్రకటించింది. జూన్ 2న కాకుండా మరో రోజున ఈ కార్యక్రమం చేపట్టాలని రేవంత్ సర్కార్ నిర్ణయించింది. దీనిపై ఉన్నతాధికారులు సీఎం రేవంత్ రెడ్డితో సంప్రదింపులు జరుపుతున్నారు. అయితే.. తెలంగాణ గీతం మాత్రమే జూన్ 2నే యధావిధిగా విడుదల చేస్తారని తెలుస్తోంది. అయితే ప్రతిపక్షాలు, ప్రజా సంఘాలు, తెలంగాణ ప్రజల్లో ఓ వర్గం నుంచి వస్తున్న వ్యతిరేకతతో ప్రభుత్వం పునరాలోచనలో పడిందనే వాదన కూడా గట్టిగానే నడుస్తోంది. కొత్త లోగోలో కాకతీయ తోరణం, చార్మినార్ స్థానంలో అమరవీరుల స్థూపానికి రేవంత్ రెడ్డి సర్కార్ అవకాశం కల్పించినట్లు తెలుస్తోంది. చట్టానికి, న్యాయానికి, ధర్మానికి ప్రతీకలైన మూడు సింహాల లోగోను పైభాగంలో పొందుపరిచినట్లు కొన్ని చిత్రాలు నెట్టింట్లో వైరల్ అయ్యాయి. ఈ లోగోనే రేవంత్ ప్రభుత్వం దాదాపు ఖరారు చేసిందని వార్తల ు వచ్చాయి. మొత్తం 40కిపైగా డిజైన్లను ప్రభుత్వం పరిశీలించగా.. ఒక్కటి మాత్రం ఖరారు చేసిందని టాక్. మరో రెండు రోజుల్లో అవతరణ ఉత్సవాల నేపథ్యంలో రిలీజ్ చేయాలని నిర్ణయించినప్పటికీ వాయిదా వేస్తున్నట్లు అధికారికంగా ప్రకటించడం జరిగింది. పలు రకాల లోగోలు డిజైన్ చేయగా.. రాజముద్రలో మూడు సింహాల జాతీయ చిహ్నం, వ్యవసాయం, తెలంగాణ అమరవీరుల స్థూపం, కాంగ్రెస్ పతాకంలోని రంగులకు చోటు లభించినట్లు తెలుస్తున్నది. ఈ లోగోను దాదాపు ఖరారు చేసినట్లు వార్తలు వచ్చాయి. సాయంత్రం 4 గంటలకు రాజకీయ పార్టీల నేతలతో భేటీ తర్వాత రాష్ట్ర చిహ్నాన్ని ఖరారు చేసే అవకాశం ఉన్నట్లు ప్రచారం సాగింది.

# రాజముద్రలో చార్మినార్ తొలగింపు



**సర్కార్ మూర్ఖ నిర్ణయాలని కెటిఆర్ విమర్శ**

హైదరాబాద్,మే30(అక్షరం న్యూస్): తెలంగాణ ప్రభుత్వం తలపెట్టిన కొత్తలోగోలో చార్మినార్ తొలగించడాన్ని నిరసిస్తూ బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటి రామారావు ఆందోళనకు దిగారు. పార్టీ శ్రేణులతో కలసి చార్మినార్ వద్దనిరసన చేపట్టారు. రాష్ట్ర అధికారిక చిహ్నంలో మార్పుల నేపథ్యంలో మాజీ మంత్రులు ~జముద్రలో చార్మినార్ తొలగింపు పద్మారావు గౌడ్, రాజయ్య, ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్, పార్టీ నాయకులతో కలిసి చార్మినార్ వద్ద కేటీఆర్ నిరసన వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..నగర ప్రగతి కనిపించకుండా కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తోందని విమర్శించారు. రాష్ట్ర అధికారిక చిహ్నంలో మార్పుల ప్రతిపాదన దూూూూూూూ్యా భారాస నేతలు చార్మినార్ వద్దకు వెళ్లి నిరసన తెలిపారు. కేసీఆర్ పేరు కనిపించకుండా ప్రభుత్వం మూర్ఖపు నిర్ణయాలు తీసుకుంటోంది. రాజకీయ కక్షతోనే మార్పు చేస్తోంది. రాష్ట్ర చిహ్నంలో చార్మినార్‌ను తొలగించడం హైదరాబాదీలను విస్మరించడమే. అమరవీరుల స్థూపం, తెలంగాణ సాంస్కృతిక చిహ్నాలను చేర్చితే అభ్యంతరం లేదు. చిహ్నంలో కాకతీయ తోరణం, చార్మినార్‌ను తొలగించడం మూర్ఖపు నిర్ణయమే కాగలదని విమర్శించారు. హైదరాబాద్ ఐకాన్‌గా చార్మినార్ ప్రపంచవ్యాప్త గుర్తింపు పొందింది. తెలంగాణ ఉద్యమంలో సీఎం రేవంత్‌రెడ్డి పాల్గొనలేదు. అందుకే కేసీఆర్ పెట్టిన గుర్తులు మార్చాలని ఆయన చూస్తున్నారు. లోగో మార్పుపై భారాస తరఫున నిరసన కార్యక్రమాలు చేపడతాం అని కేటీఆర్ తెలిపారు.

కాంగ్రెస్ ప్రభుత్వం మూర్ఖపు నిర్ణయాలు తీసుకుంటున్నదని, వాటిని అంగీకరించేది లేదని కేటీఆర్ అన్నారు. ఎన్నో పోరాటాలు, త్యాగాలతో తెలంగాణ సాధించుకున్నామని చెప్పారు. పదేండ్లలో సాధించిన ప్రగతిని కాదని కాంగ్రెస్ సర్కార్ మొండి వైఖరి అవలంబిస్తున్నదని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..లోగో నుంచి కాకతీయ కళాతోరణం, చార్మినార్‌ను తొలగించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. కాంగ్రెస్ సర్కార్ ఉద్దేశ పూర్వకంగా రాజముద్రను వ ా ం ు స్తు న్న ద ని చెప్పారు. హైదరాబాద్ అంటే అందరికీ గుర్తొచ్చేది చార్మినారని తెలిపారు. ప్రజల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా వ్యవహరించొద్దని సూచించారు. కాగ్రెస్ ప్రభుత్వం రాజకీయ కక్షతోనే మార్పు చేస్తున్నదని తెలిపారు. రాజముద్రను ఇంత అత్యవసరంగా మార్చాల్సిన అవసరం ఏమొచ్చిందని ప్రశ్నించారు. లోగోలో చార్మినార్‌ను తొలగించడం అంటే హైదరాబాదీలను అవమానించడమేనన్నారు. అధికారిక చిహ్నంలో మార్పు నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేదంటే రాష్ట్ర వ్యాప్తంగా నిరసన చేపడతామని హెచ్చరించారు.

అమర వీరుల స్థూపాన్ని రాజముద్రలో పెట్టినంత మాత్రాన.. కాంగ్రెస్ పార్టీ వల్ల అమరులైన వారి తల్లిదండ్రులు సంతోష పడరని చెప్పారు. సోనియా గాంధీ బలి దేవత అని చెప్పిన రేవంత్ రెడ్డి.. కాంగ్రెస్ పార్టీ రేపటి రోజున ఎన్ని కార్యక్రమాలు పెట్టినా మర్చిపోలేని విషయం ఏంటంటే వేలాది మంది మృతులకి కారణమైన ఆ పార్టీని ప్రజలు క్షమించరని స్పష్టంచేశారు. ఇకపోతే తెలంగాణ అధికారిక చిహ్నంలో మార్పులు చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయించింది.. చిహ్నంలో మార్పులు చేర్పులపై కసరత్తులు జరుగుతున్నాయి.. ప్రజలు, ప్రజాజీవితం, ప్రజాస్వామ్యం, తెలంగాణ ఉద్యమ స్ఫూర్తి, అమరుల త్యాగం తదితర అంశాలు ప్రతిబింబించేలా దీనిని రూపొందించేందుకు రేవంత్ సర్కార్ నిర్ణయించింది.. అయితే, అంతకుముందున్న చిహ్నంలోని చార్మినార్, కాకతీయ కళాతోరణాన్ని తొలగిస్తారనే ప్రచారం జరుగుతుండటంతో బీఆర్ఎస్ నిరసనలకు పిలుపునిచ్చింది. తెలంగాణ చిహ్నం మార్పుపై గురువారం రాష్ట్రవ్యాప్తంగా బీఆర్ఎస్ నిరసనలు తెలుపుతోంది. హైదరాబాద్ చార్మినార్ దగ్గర జరిగిన నిరసనలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పాల్గొన్నారు. అంతకుముందు రాష్ట్ర చిహ్నం నుంచి చార్మినార్ ను తొలగించడంపై కేటీఆర్ ఎక్స్ వేదికగా స్పందించారు. చార్మినార్ దశాబ్దాల తరబడి హైదరాబాద్‌కు ఐకాన్‌గా ప్రపంచంలోనే గుర్తింపు పొందిందని.. నగరం గురించి ఎవరైనా ఆలోచిస్తే వారు ప్రపంచ వారసత్వ హోదా పొందేందుకు అన్ని అర్హతలున్న చార్మినార్ గురించి ఆలోచించకుండా ఉండలేరని చెప్పారు. కానీ ఇప్పుడు ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం పనికిరాని కారణాలను సాకుగా చూపుతూ చార్మినార్‌ను రాష్ట్ర అధికారిక ముద్ర నుంచి తొలగించాలని భావిస్తోందంటూ ఎక్స్ లో రాశారు

# ఫోన్‌ట్యాపింగ్‌పై సిబిఐ విచారణ

- **కేంద్రానికి విన్నవించిన బిజెపి నేత**
- **రాష్ట్రమే సిబిఐ విచారణ కోరాలి**
- **ఢిల్లీలో బిజెపి నేత ఎన్వీఎస్ ప్రభాకర్ డిమాండ్**

న్యూఢిల్లీ,మే30(అక్షరం న్యూస్

తెలంగాణలో ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై కేంద్ర హోంమంత్రికి రాష్ట్ర బీజేపీ నేతలు ఫిర్యాదు చేయనున్నారు. తెలంగాణలో బయటపడుతున్న గత ప్రభుత్వ కుంభకోణాలపై సీబీఐతో దర్యాప్తు జరపాలని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా గురువారం ఆయన ఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ.. వ్యవహారాన్ని సిబిఐకి అప్పగించేలా రేవంత్ సర్కార్ కేంద్రాన్ని కోరాలని డిమాండ్ చేశారు. ఇంత జరుగుతున్నా ఎందుకు మీనమేషాలు లెక్కిస్తున్నారని మండిపడ్డారు. బీఆర్ఎస్ అధ్యక్షుడు, మాజీ సీఎం కేసీఆర్ కుంభకోణాలను అడ్డుపెట్టుకుని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను లాక్కునే ప్రయత్నం కాంగ్రెస్ చేస్తున్నట్లు కనిపిస్తోందన్నారు. తెలంగాణలో ప్రతి వారం ఒక్కో కుంభకోణం వెలుగులోకి వస్తోందన్నారు. గత ప్రభుత్వ కుంభకోణాలు బయట పడుతున్నా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడటం లేదని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా ఫోన్ ట్యాపింగ్‌ను రాజకీయంగా ఉపయోగించుకునే అవకాశం ఉందని ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ అన్నారు. పౌరసరఫరాల శాఖలో జరిగిన అక్రమాలు వెలుగులోకి వస్తున్నాయన్నారు. అక్రమాలు, కుంభకోనాలు వెలుగులోకి వస్తున్నా సీబీఐ దర్యాప్తును రాష్ట్ర ప్రభుత్వం కోరకపోవడాన్ని ప్రభాకర్ తప్పుపట్టారు. సివిల్ సప్లైస్ కుంభకోణాన్ని సీబీఐతో దర్యాప్తు జరపాలన్నారు. అనేక ప్రముఖులు, జడ్జీలు ఫోన్ ట్యాపింగ్ అయ్యాయని వార్తలు వచ్చాయన్నారు. దుబ్బాక ఎన్నికల సందర్భంగా అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ ట్యాపింగ్ చేశారని, డీజీపీపై ప్రస్తుత ప్రభుత్వం చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారాన్ని సీఎం రేవంత్ రెడ్డి చాలా తేలికగా తీసుకున్నట్లు కనిపిస్తోందన్నారు. రాష్ట్ర అవతరణ వేడుక లకు సోనియాగాంధీని పిలవడంపై రాష్ట్ర బీజేపీ అభ్యంతరం వ్యక్తం చేస్తోందని ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ అన్నారు. వందల మంది బలిదానాలకు సోనియా గాంధీయే కారణమని, తెలంగాణ ప్రజలకు సోనియాగాంధీ క్షమాపణలు చెప్పి దశాబ్ది వేడుకలకు రావాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా వేడుకలు నిర్వహిస్తున్నపుడు అప్పటి ప్రధాని,పార్లమెంట్‌లో మద్దతు ఇచ్చిన పార్టీలను ఎందుకు ఆహ్వానించడం లేదని ఆయన ప్రశ్నించారు. తెలంగాణ ఏర్పాటుకు మద్దతు ఇచ్చిన పార్టీలను ఆహ్వానించనప్పుడు అది పార్టీ కార్యక్రమం అవుతుందన్నారు. బండి సంజయ్, కిషన్ రెడ్డి సహా అనేక మంది బీజేపీ నేతల ఫోన్లు కూడా ట్యాప్ అయ్యాయని, ఫోన్ ట్యాపింగ్‌పై సీబీఐ దర్యాప్తు లేదా సిట్టింగ్ జడ్జితో విచారణ జరపాలని డిమాండ్ చేశారు. గతంలో డ్రగ్స్,పేపర్ లీకేజీల, నయిమ్ వ్యవహారం వచ్చినపుడు వాటిని కేసీఆర్ రాజకీయంగా ఉపయోగించుకున్నారన్నారు. తెలంగాణ దశాబ్ది వేడుకలకు రాష్ట్ర ప్రభుత్వం అఖిలపక్షం, ఉద్యమకారులు, తెలంగాణ వాదులతో చర్చలు జరపలేదని విమర్శించారు. సోనియాను పిలవడం ఆపి మిగతా పక్షాలతో రాష్ట్ర ప్రభుత్వం చర్చలు జరపాలన్నారు. రాష్ట్ర చిహ్నం బయటకు వచ్చిన తరువాత రాష్ట్ర బీజేపీ నాయకత్వం సమావేశం ఏర్పాటు చేసి నిర్ణయం తీసుకుంటుందని ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ స్పష్టం చేశారు.

## విద్యార్థుల జీవితాలతో ఐటీడీఏ చెలగాటం

- **తప్పిదాలపై విచారణ చేపట్టాలి :గిరిజన సంఘాలు**

వరంగల్,మే30అక్షరం న్యూస్ హన్మకొండ, జనగామ,ములుగు, మహబూబాబాద్, భూపాలపల్లి,వరంగల్‌జిల్లాల ఐటీడీఏ పరిధి పాఠశాలలో, హాస్పిటల్స్,సెల్ఫ్‌మేనేజ్‌మెంట్, హాస్టల్స్,వైటీసీఎస్,పీఈటీసీలలో డీటీడీవోల డిపుటేషన్స్ దందా అంతాఇంత కాదని గిరిజన సంఘాలు ఆరోపిస్తున్నాయి. ఈ డిప్యుటేషన్స్‌కు ప్రధాన కారణం గిరిజన సంక్షేమ శాఖ కమిషనరేనని ఆ సంఘం ప్రతినిధులు ఆరోపిస్తున్నారు. ఈ ఆరు జిల్లాలోని

పాఠశాలల పరిస్థితి అగమ్యగోచరంగా ఉందంటున్నారు. అక్కడి పాఠశాలల పరిస్థితిని తెలుసుకోకుండ క్రిందిస్థాయి అధికారులు ఇచ్చే తప్పుడు నివేదికలు చూసి ఇదే వాస్తవమని ప్రకటించడం విచారకమని గిరిజన సంఘాల నేతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ నియబంధనలకు విరుద్ధంగా డిప్యూటేషన్స్ కొనసాగుతున్నా యని అనేక మార్లు గిరిజన సంఘాలు ఫిర్యాదు చేసిన గిరిజన సంక్షేమం ఉన్నతాధికారులు నోరుమెదపక పోవడం విడ్డూరంగా ఉందని వారు వాపోతున్నారు. ఈ డిప్యూటేషన్స్ కారణంగా ఈ ఆరు జిల్లాల్లోని గిరిజన బాలుర, బాలికల పాఠశాలలో ఎన్‌రోల్‌మెంట్, 10వ తరగతి ఫలితాలపై ప్రభావం చూపుతున్నాయని వారు అంటున్నారు. దీంతో పాఠశాలలపై నమ్మకాలు పోతున్నాయి. ఇలా గిరిజన సంక్షేమశాఖ అధికారులు ఇష్టారాజ్యంగంగా వ్యవహరించటం మూలంగా గిరిజన విద్యార్థుల భవిష్యత్తు గందరగోళంలో పడుతుందని ఆదివాసి, గిరిజన సంఘాలు వాపోతున్నాయి.

## ఉపాధి కూలీకి వెండినాణాలు లభ్యం

- **మట్టి తవ్వుతుండగా రాతిపాత్రలో నాణాలు**
- **సమాచారం తెలుసుకుని స్వాధీనం చేసుకున్న అధికారులు**

సిద్దిపేట,మే30అక్షరం న్యూస్ ఉపాధి పనులు చేస్తున్న ఓ కూలీకి పురాతన కాలం నాటి వెండినాణాలు లభించాయి. మట్టి తీవ్వుతుండగా ఓ చిన్న డబ్బాలాంటిది దొరికింది. దానిని తెరిచి చూడగా అందులో పాత నాణాలు ఉన్నాయి. సిద్దిపేట జిల్లా మద్దూరు మండలం నర్సాయిపల్లి గ్రామంలో బుధవారం ఈ ఘటన చోటు చేసుకుంది. ఉపాధి హామీ పథకంలో భాగంగా పనులు చేస్తున్న కూలీలకు ఓ రాతి పాత్ర దొరికింది. దీంతో తొలుత రాతి పాత్రను ఓపెన్ చేసేందుకు కూలీలు భయపడ్డారు. కొంతమంది కూలీలు దానిని తెరిచి చూశారు. ఆ పాత్రలో పురాతన కాలం నాటి 25 వెండి నాణెళిలు, రెండు వెండి ఉంగరాలు లభ్యమయ్యాయి. పురాతన నాణెములు దొరికిన విషయాన్ని గ్రామస్తులు బహిర్గతం చేయగా చేర్యాల సీఐ శ్రీను, మద్దూరు తహసీల్దార్ అనంతరెడ్డి, ఎంపీడీవో రామ్మోహన్ తదితర అధికారులు గ్రామానికి చేరుకొని, కూలీలకు దొరికిన నాణెళిలను పరిశీలించారు. ఇవి నిజాం కాలం నాటి నాణెములుగా భావిస్తున్నట్లు తెలిపారు. వాటిని వెంటనే స్వాధీనం చేసుకున్నారు.

# ఆదిలాబాద్‌లో పత్తి రైతుల ఆందోళన

- **విత్తనాల కోసం మూడోరోజూ రోడ్డెక్కిన రైతులు**
- **పంజాబ్ చౌక్‌లో ఆందోళనతో ట్రాఫిక్ జామ్**
- **రైతులకు న్యాయచేస్తామని అధికారుల హామీతో విరమణ**

ఆదిలాబాద్,మే30అక్షరం న్యూస్

పత్తివిత్తనాల కోసం రైతుల ఆందోళన కొనసాగుతోంది. ఆదిలాబాద్‌లో వరుసగా మూడోరోజూ రైతులు విత్తనాల కోసం రోడ్డెక్కారు. అయితే పలు జిల్లాల్లో విత్తన సంక్షోభం నెలకొన్నది. విత్తనాల కోసం రైతుల వెతలు అన్నీ ఇన్నీ కావు. పచ్చిరొట్ట విత్తనాలనే పంపిణీ చేయలేక రాష్ట్ర ప్రభుత్వం చేతులెత్తేసింది. జనుము, జీలుగ, పచ్చి రొట్ట విత్తనాలు ఇవ్వలేని ప్రభుత్వం ఎరువులు, విత్తనాలు సరిపడా ఇస్తుందా..అని రైతులు ప్రశ్నిస్తున్నారు. తాజాగా పత్తి విత్తనాలకొరతపై రైతుల ఆగ్రహం వ్యక్తంగా చేస్తున్నారు. ఆదిలాబాద్ జిల్లాలో వరుసగా మూడో రోజు విత్తనాల కొరతతో అన్నదాతలు ఇబ్బందులు పడుతున్నారు. వ్యాపారులు ఒక్కో రైతుకు రెండు ప్యాకెట్లు మాత్రమే సరఫరా చేస్తున్నారు. విత్తనాల పంపిణీ, ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ ఆదిలాబాద్ పట్టణంలోని పంజాబ్ చౌక్‌లో రైతులు ధర్నా చేపట్టారు. దీంతో ఎక్కడికక్కడ వాహనాలు నిలిచిపోయాయి. సమస్యను పరిష్కరించే వరకు ఆందోళన విరమించే ప్రసక్తే లేదని రైతులు తేల్చి చెప్పారు. ప్రభుత్వం వెంటనే స్పందించి విత్తనాల కొరత తీర్చాలని డిమాండ్ చేస్తున్నారు. డిమాండ్ ఉన్న ప్రముఖ కంపెనీ పత్తి విత్తనాలను హోల్‌సేల్ వ్యాపారి మరో దుకాణానికి తరలించడం ఆదిలాబాద్‌లో తీవ్ర ఉద్రిక్తతకు దారి తీసింది. మూడు రోజులుగా రైతులు బారులు తీరి ఆ కంపెనీ విత్తనాల కోసం ఇబ్బందులు పడుతుండగా గురువారం ఆదిలాబాద్ పట్టణం కిసాన్ చౌక్‌లోని నిఖిల్ ట్రేడర్స్ విత్తనాల దుకాణం నుంచి వాహనంలో 160 బ్యాగులను ఇచ్చోడ కేంద్రానికి తరలిస్తుండగా రైతులు అడ్డుకున్నారు. రోజంతా లైన్లో నిల్చుంటే రెండు పత్తి విత్తన బ్యాగులు కూడా దొరకడం లేదని,

ప్రైవేట్ డీలర్లు కృత్రిమ కొరత సృష్టించి బ్లాక్ మార్కెట్‌కు తరలిస్తున్నారని రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రైవేటు డీలర్‌ను నిలదీసిన రైతులంతా పంజాబ్ చౌరస్తా రహదారిపై బైఠాయించడంతో ఉద్రిక్తత నెలకొంది. వెంటనే డీఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి,జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య అక్కడికి చేరుకొని రైతులను సముదాయించే ప్రయత్నం చేశారు. హోల్ సేల్ దుకాణం నుంచి ఇచ్చోడ రిటైల్ డీలర్‌కు వే బిల్లుతో సహా పత్తి విత్తనాల ప్యాకెట్లు పంపుతున్నట్టు డీలర్ తెలిపాడు. దీంతో ఆగ్రహించిన రైతులు దొంగచాటుగా విత్తనాల అక్రమ వ్యాపారం సాగిస్తున్నారని నిలదీశారు. నిఖిల్ ట్రేడర్స్ నుంచి పత్తి విత్తనాల తరలింపు వ్యవహారంపై లోతుగా విచారణ జరుపుతున్నామని, కేసు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని డీఎస్పీ జీవన్ రెడ్డి తెలిపారు. నిజంగానే బ్లాక్ మార్కెట్‌కు తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని డీఎస్పీ హామీ ఇవ్వడంతో రైతులు శాంతించారు. విత్తనాల కొరత, డీలర్ల ఆగడాలపై సమగ్ర దర్యాప్తు జరిపిస్తామని వ్యవసాయ అధికారి పుల్లయ్య భరోసా ఇవ్వడంతో రైతులు రాస్తారోకో విరమించారు.



## రణ్‌వీర్‌తో ప్రశాంత్‌వర్మ రాక్షసకు బ్రేక్

**అధికారిక ప్రకటన చేసిన చిత్ర బృందం**





హైదరాబాద్,మే30(అక్షరం న్యూస్


కొన్ని రోజులుగా ఇండస్ట్రీలో చర్చనీయాంశంగా మారిన ..ప్రశాంత్ వర్మ దర్శకత్వంలో రణ్‌వీర్ సింగ్ హీరోగా తెరకెక్కనున్న 'రాక్షస' ఆగిపోయింది. మైత్రీ మూవీస్ మేకర్స్‌పై రానున్న ఈ చిత్రంపై తాజాగా టీమ్ అధికారిక నోట్ విడుదల చేసింది. ప్రస్తుతానికి వాయిదా పడిందని.. భవిష్యత్తులో వీళ్లిద్దరూ కలిసి పనిచేయనున్నట్లు తెలిపింది.దీని గురించి ప్రశాంత్ వర్మ మాట్లాడుతూ.. 'రణ్‌వీర్ లాంటి ఎనర్జిటిక్ హీరో దొరకడం చాలా కష్టం. ఎంతో టాలెంటెడ్. భవిష్యత్తులో ఆయనతో కలిసి వర్క్ చేస్తాను' అన్నారు. రణ్‌వీర్ స్పందిస్తూ.. 'ప్రశాంత్ ఆలోచనలు మరోస్థాయిలో ఉంటాయి. మేమిద్దరం కలిసి ప్రాజెక్ట్ చేయాలని చర్చించాం. ఫ్యూచర్‌లో తప్పకుండా చేస్తాం' అన్నారు. మైథలాజికల్ టచ్ ఉన్న పీరియాడికల్ డ్రామాగా రూ.200కోట్లతో పాన్ ఇండియా స్థాయిలో దీన్ని తెరకెక్కించాలని మేకర్స్ భావించిన సంగతి తెలిసిందే. అయితే ఈ చిత్రం ఎందుకు వాయిదా పడిందనే దానిపై స్పష్టత రావాల్సి ఉంది. క్రియేటివ్ డిఫరెన్సెస్ వల్ల ఆగిపోయిందనే రూమర్స్‌ను టీమ్ ఇటీవలే ఖండించడం గమనార్హం.ఇక ప్రస్తుతం ప్రశాంత్ వర్మ 'జై హనుమాన్'తో బిజీగా ఉన్నారు. ఈ ఏడాది ఘన విజయం సాధించిన 'హను-మాన్' కు సీక్వెల్‌గా ఇది రానుంది. 'హను-మాన్' కంటే వందరెట్లు భారీ స్థాయిలో 'జై హనుమాన్' ఉండనుంది. దీని కంటే ముందు 'అధీర', 'మహాకాళి' అని రెండు ప్రాజెక్టులతో పలకరించనున్నారు.

## యోగిబాబు ప్రధాన పాత్ర లో 'జోర కైతట్టుంగ'

హైదరాబాద్,మే30(అక్షరం న్యూస్

ప్రముఖ హాస్య నటుడు యోగిబాబు ప్రధాన పాత్ర లో 'జోర కైతట్టుంగ' అనే పేరుతో ఓ కొత్త చిత్రం రూపుదిద్దుకుంది. 'తీకులిక్కుం పచ్చై మరం' అనే చిత్రానికి దర్శకత్వం వహించిన వినీష్ మిలీనియం ఈ సినిమాకు డైరెక్షన్ చేస్తున్నారు. వామా ఎంటర్‌టైన్మెంట్ బ్యానరులో జహీర్ అలీ నిర్మాణంలో ఈ చిత్రం తెరకెక్కుతుంది. ఈ సినిమా ఫస్ట్‌లుక్‌ను మక్కల్ సెల్వన్ విజయ్ సేతుపతి, శక్తి ఫిలిమ్స్ అధినేత శక్తివేలన్ తాజాగా రిలీజ్ చేశారు.జాతీయ అవార్డు గ్రహీత సినిమాటోగ్రాఫర్ మధు అంబాట్ ఛాయాగ్రహణం అందించే ఈ చిత్రానికి ఎడిటింగ్ సాబు జోసెఫ్, నేపథ్య సంగీతం జితన్ రోషన్, సంగీతం ఎస్.ఎన్. అరుణగిరి. యోగిబాబు స్క్రీన్ జర్నీలో ఈ చిత్రం ఒక కీలక మలుపు చిత్రంగా నిలుస్తుందని, చిత్ర నిర్మాణం పూర్తి చేసుకోగా, పోస్ట్ ప్రొడక్షన్ పనులు కూడా దాదాపుగా పూర్తయ్యాయని దర్శకుడు వినీష్ తెలిపారు. ఇందులో హరీష్ ప్యారెడీ, విక్రమ్ ఫేం వాసంతి, జాహీర్ అలీ, మణిమారన్, శాంతిదేవి, మేనక, నైరా అరువి బాలా, మూర్, శ్రీధర్ తదితరులు నటించారు.

## పోలీసులకు ధమ్కీ ఇచ్చిన నివేదిత



హైదరాబాద్,మే30(అక్షరం న్యూస్

దాస్ క దమ్కీ హీరోయిన్ నివేదా పేతురాజ్‌కు సంబంధించిన ఓ వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. పోలీసులతో ఆమె గొడవపడుతున్నట్లు ఉన్న ఆ వీడియో చూసినవారంతా తమదైన శైలిలో కామెంట్స్ చేస్తున్నారు. ఇంతకీ అందులో ఏముందంటే.. కారులో ప్రయాణిస్తోన్న నివేదను పోలీసులు ఆపి డిక్కీ ఓపెన్ చేయాలని కోరారు. దీనికి ఆమె అంగీకరించకపోగా కోపంగా మాట్లాడారు. 'రోడ్డు వరకు వెళున్నాను. నా దగ్గర పేపర్స్ అన్నీ కరెక్ట్‌గానే ఉన్నాయి. కావాలంటే చెక్ చేసుకోండి. డిక్కీలో ఏం లేవు. అర్థం చేసుకోండి. ఇది పరువుకు సంబంధించిన విషయం. ఇప్పుడు చెప్పినా మీకు అర్థం కాదు. నేను డిక్కీ ఓపెన్ చేయలేను' అని కోపంగా చెప్పారు. ఇదంతా రికార్డు చేస్తున్న వ్యక్తి ఫోన్‌ను ఆమె లాగేసుకున్నారు. అయితే ఇది చూసిన నెటిజన్లు కావాలనే ఇలా చేశారని కామెంట్స్ చేస్తున్నారు. ఏదైనా ప్రమోషన్స్ కోసం ఇదంతా చేసుండొచ్చని భావిస్తున్నారు. 'మెంటల్ మదిలో' అంటూ టాలీవుడ్‌కు ఎంట్రీ ఇచ్చిన నివేద.. చివరిసారి విశ్వక్ సేన్ 'దాస్ కా ధమ్కీ'లో కనిపించారు. ప్రస్తుతం ఏ ప్రాజెక్ట్‌ను ప్రకటించలేదు. దీంతో తన అప్‌కమింగ్ మూవీ కోసం ఇలా ప్రాంక్ చేసి ఉండొచ్చని కొందరు అభిప్రాయపడుతున్నారు.

# ఆసక్తికరంగా హరోంహర మూవీ ట్రైలర్




హైదరాబాద్,మే30(అక్షరం న్యూస్

'యుద్ధం ఎవరితోనైనా సేయొచ్చు.. ఆయుధాలు సేసేవాడితో కాదు' అంటున్నారు సుధీర్‌బాబు. ఆయన హీరోగా నటించిన చిత్రం 'హరోం హర'. జ్ఞానసాగర్ ద్వారక దర్శకుడు. సుమంత్ జి.నాయుడు నిర్మాత. మాళవిక శర్మ కథానాయిక. సునీల్ ముఖ్య పాత్ర పోషించారు. ఇప్పటికే చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ మూవీ జూన్ 14న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా గురువారం చిత్ర ట్రైలర్ విడుదల చేశారు. సుధీర్‌బాబు తుపాకీ తయారు చేయడంతో మొదలైన ట్రైలర్ ఆద్యంతం అలరించేలా ఉంది. 1989లో చిత్తూరు నేపథ్యంలో సాగే కథ, కథనాలతో ఈ మూవీని తీర్చిదిద్దినట్లు ప్రచార చిత్రాలు చూస్తే అర్థమవుతోంది.

## మూడు నెలలుగా చెప్పులు లేకుండా తిరుగుతున్నా

**నటుడు విజయ్ ఆంటోనీ వ్యాఖ్యలు**




హైదరాబాద్,మే30(అక్షరం న్యూస్

బిచ్చగాడు' సినిమాతో తెలుగులో మంచి గుర్తింపు తెచ్చుకున్నాడు తమిళ నటుడు విజయ్ ఆంటోనీ. సంగీత దర్శకుడిగా ఎటువంటి బ్యాక్‌గ్రౌండ్ లేకుండా ఇండస్ట్రీలోకి అడుగుపెట్టి అనంతరం నటుడిగా మారారు. ఇక ఈ నటుడు ప్రస్తుతం 'తుఫాను' అంటూ ప్రేక్షకుల రానున్నాడు. విజయ్ మిల్టన్ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాలో శరత్‌కుమార్, సత్యరాజ్, మేఘా ఆకాష్, ధనంజయ, శరణ్య పొన్వన్నన్, మురళీ శర్మ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఇప్పటికే ఫస్ట్ లుక్ విడుదల చేసిన చిత్రబృందం తాజాగా టీజర్‌ను వదిలింది. అయితే ఈ టీజర్ ఈవెంట్‌లో విజయ్ ఆంటోని చెప్పులు

లేకుండా రావడం అందరిని షాక్‌కు గురిచేసింది. ఇక ఇదే విషయంపై విజయ్ అంటోనిని మీడియా అడుగగా విజయ్ స్పందిస్తూ.. నేను గత మూడు నెలల నుంచి చెప్పులు లేకుండా నడుస్తున్నాను. ఇలానే షూటింగ్ వెళుతున్నాను. అయితే ఇలా చూసిన చాలామంది నన్ను ఏదైనా దీక్ష చేస్తున్నారా అని అడుగుతున్నారు. అలాంటిదేం లేదు. ఒకరోజు చెప్పులు లేకుండా నడిచాను. చాలా ప్రశాంతగా అనిపించింది. నాకు నచ్చింది కూడా. చెప్పులు లేకుంగా నడవడం ఆరోగ్యానికి కూడా మంచింది.

## నేను మోడీ పాత్రలో నటించడమా

**ఛాన్స్ లేదన్న నటుడు సత్యరాజ్**



తమిళ సీనియర్ నటుడు బాహుబలి ఫేమ్ కట్టప్ప సత్యరాజ్ పొలిటికల్ బయోపిక్ చేయనున్నట్లు వార్తలు వచ్చిన విషయం తెలిసిందే. భారత ప్రధాని నరేంద్ర మోదీ జీవితంపై ఓ బయోపిక్ రాబోతుండగా.. ఈ బయోపిక్‌లో సత్యరాజ్ మోదీ పాత్ర పోషించనున్నట్లు వార్తలు వచ్చాయి. అయితే ఈ వార్తలపై సత్యరాజ్ ఇటీవలే స్పష్టత ఇచ్చాడు. నరేంద్ర మోదీ బయోపిక్‌లో నేను నటించనున్నట్లు వస్తున్న వార్తలు అబద్ధమని తెలిపాడు. నా ఐడియాలజీ.. మోడీ ఐడియాలజీ వేరని.. ద్రావిడ ఉద్యమ పితామహుడు పెరియార్‌ను ఆరాధించే నేను మోదీ బయోపిక్‌లో నటిస్తారని ఎలా అనుకున్నారు అంటూ సత్యరాజ్ చెప్పుకోచ్చాడు. దీంతో ఈ వివాదం ముగిసిపోయింది. అయితే తాజాగా ఓ మూవీ ఈవెంట్‌లో పాల్గోన్న సత్యరాజ్ నరేంద్ర మోడీ పాత్రలో నటించడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలిపాడు. తమిళ నటుడు విజయ్ ఆంటోని హీరోగా నటిస్తున్న చిత్రం మలై పిడిక్కత మనితాన్ . ఈ సినిమా టీజర్ ఈవెంట్‌లో పాల్గోన్న సత్యరాజ్ మోడీ బయోపిక్‌పై ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేశాడు. సత్యరాజ్ మాట్లాడుతూ.. మోదీ పాత్రలో నటించడానికి నన్ను ఎవరూ సంప్రదించలేదు. నిజంను నిజాయితీగా చూపించే నా మిత్రుడు దివంగత దర్శకుడు మణివణ్ణన్ మోడీ బయోపిక్‌కు దర్శకత్వం వహించినట్లయితే నేను ఈ సినిమాలో నటించి ఉండవచ్చు. ఇప్పుడు అతను లేడు కాబట్టి 'వెట్రి మారన్' కానీ లేదా పా.రజిత్ కానీ మరి సెల్వరాజ్లాంటి దర్శకులు ఈ బయోపిక్‌కి దర్శకత్వం వహిస్తే ఇందులో నటిస్తా అంటూ సత్యరాజ్ వ్యంగంగా సమాధానమిచ్చాడు.

## జూన్ 3 నుంచి19 వరకు బడిబాట

**తేదీలను రీ షెడ్యూల్ చేసిన విద్యాశాఖ**

**ప్రభుత్వ పాఠశాలల్లో అడ్మిషన్లు పెరిగేలా చర్యలు**

హైదరాబాద్,మే30(అక్షరం న్యూస్

తెలంగాణ రాష్ట్రము లో బడిబాట కార్యక్రమాన్ని తొలుత జూన్ 1 నుంచి 11వ తేదీ వరకు నిర్వహిం చాలని భావించింది. కానీ ఈ తేదీలను విద్యాశాఖ రీ షెడ్యూల్ చేసింది. బడి బాటలో భాగంగా స్కూల్ ఏజ్ పిల్లలను గుర్తించి వారిని పాఠశాలల్లో చేర్చేలా చూడాల్సి ఉంటుం ది. ప్రభుత్వ పాఠశాలల్లో అడ్మిషన్లు పెరిగేలా చూడాల్సి ఉంటుంది. చిన్నారుల ను అంగన్ వాడీ కేంద్రాల్లో కూడా చేర్పించాలని పేర్కొంది. కాగా బడిబాటలో భాగంగా కలెక్టర్ల నుంచి మొదలు డీఈవో, ఎంఈఓ, హెడ్ మాస్టర్, టీచర్ వరకు ప్రతి ఒక్కరికి ఒక్కో బాధ్యత అప్పగించారు. ఇదిలా ఉండగా జూన్ 3 నుంచి జూన్ 11 వరకు బడి బాట లో భాగంగా ఉదయం 7 గంటల నుంచి 11 గంటల వరకు వీరు పాల్గొనాల్సి ఉంటుంది. జూన్ 12 నుంచి పాఠశాల లు పున:ప్రారంభం కానున్న నేపథ్యంలో 11 వరకు కీలకంగా మారనుంది. జూన్ 3న బడి బాటలో భాగంగా గ్రామాల్లో పలు ఆర్గనైజేష న్లతో సమావేశాలు నిర్వహిం చి అడ్మిషన్లు పెరిగేలా చూడాల్సిన బాధ్యత సెల్ఫ్ హెల్ప్ గ్రూపులు, ఏఏపీసీ మెంబర్లు, హెచ్‌ఎం, టీచర్లు, పేరెంట్స్ పై ఉండనుంది. వచ్చే నెల 4న గ్రామాల్లో డోర్ టు డోర్ ప్రచారం చేపట్టి అడ్మిషన్లు జరిగేలా చేపట్టాల్సి ఉంటుంది. వచ్చేనెల 5 నుంచి 10 వరకు డోర్ టు డోర్ క్యాంపెయిన్ చేపట్టి అంగన్‌వాడీ తో పాటు ప్రభుత్వ స్కూళ్లలో అన్ని క్లాసుల వారీగా అడ్మిషన్లు పొందేలా చర్యలు చేపట్టాల్సి ఉంటుంది. జూన్ 11న గ్రామ సభ నిర్వ హించి పాఠశాల మానేసిన పిల్లలను తిరిగి పాఠశాలలో చేర్చడం వంటి అంశాలపై దృష్టి పెట్టాల్సి ఉంటుంది. ఇదిలా ఉండగా వచ్చే నెల 12న పాఠశాల పున:ప్రారం భం కానుంది. 13న ఫౌండేషన్ లిటరసీ ప్రోగ్రామ్, లెర్నింగ్ ఇంప్రూవ్ మెంట్ ప్రోగ్రామ్, 14న సామూహిక అక్షరాభ్యాసం, 15న ఇంక్లూజివ్ ఎడ్యుకే షన్ డే అండ్ గర్ల్స్ ఎడ్యుకే షన్ డే, 18న డిజిటల్ క్లాసులు, ప్లాన్ టేషన్ పై అవేర్ నెస్ కల్పించను న్నారు. 19న స్పోర్ట్స్ డే కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు.



## ప్రచారం ముగిసింది..

- దేశవ్యాప్తంగా ముగిసిన పార్లమెంటు ఎన్నికల ప్రచారం
- జూన్ 1న జరగనున్న చివరి దశ పోలింగ్
- 57 లోక్ సభ నియోజకవర్గాలకు పోలింగ్



న్యూఢిల్లీ,మే30(అక్షరం న్యూస్

లోక్ సభ ఎన్నికల ప్రచారం ముగిసింది. లోక్ సభ ఎన్నికల 7వ దశ పోలింగ్ జూన్ 1న జరగనున్నది. ఇదే చివరి దశ పోలింగ్. ఎనిమిది రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో 57 లోక్ సభ నియోజకవర్గాలకు పోలింగ్ జరగనున్నది. ఈ ఎన్నికల్లో ప్రధాని మోదీ సహా పలువురు ప్రముఖులు కూడా బరిలో ఉన్నారు. ప్రధాని మోదీ వారణాసి నుంచి పోటీ చేస్తున్నారు. కాగా, కొద్దిసేపటి క్రితం ప్రధాని మోదీ వారణాసి ఓటర్లకు వీడియో సందేశం పంపించిన విషయం తెలిసిందే. కాగా, బీహార్, హిమాచల్ ప్రదేశ్, యూపీ, పంజాబ్, ఒడిశా, పశ్చిమ బెంగాల్, జార?ండ్ మరియు కేంద్ర పాలిత ప్రాంతాల్లో పోలింగ్ జరగనున్నది. యూపీ, పంజాబ్ నుంచి 13 లోక్ సభ నియోజకవర్గాలకు, పశ్చిమ బెంగాల్ నుంచి 9 లోక్ సభ నియోజకవర్గాలకు, బీహార్ నుంచి 8 లోక్ సభ నియోజకవర్గాలకు, ఒడిశా నుంచి 6 లోక్ సభ నియోజకవర్గాలకు, హిమాచల్ ప్రదేశ్ నుంచి 4 లోక్ సభ నియోజకవర్గాలకు, జార?ండ్ నుంచి 3 లోక్ సభ నియోజకవర్గాలకు, చండీగఢ్ నుంచి ఒక లోక్ సభ నియోజకవర్గానికి పోలింగ్ జరగనున్నది. లోక్ సభ ఎన్నికలను మొత్తం ఏడు దశల్లో నిర్వహించాలని నిర్ణయించారు. ఇప్పటికే ఆరు దశల్లో లోక్ సభ ఎన్నికల పోలింగ్ ముగిసింది. ఇటీవలే జరిగిన 6వ దశలో 57 నియోజకవర్గాల్లో 61.98 శాతం పోలింగ్ నమోదు అయ్యింది. ఐదో దశలో 49 నియోజకవర్గాల్లో 62.2 శాతం పోలింగ్ నమోదు అయ్యింది. నాలుగో దశలో 96 నియోజకవర్గాల్లో 69.16 శాతం పోలింగ్ నమోదు అయ్యింది. మూడో దశ పోలింగ్ లో 94 నియోజకవర్గాల్లో 65.68 శాతం పోలింగ్ నమోదైంది. రెండో దశలో 88 నియోజకవర్గాల్లో 66.71 శాతం పోలింగ్ నమోదు అయ్యింది. ఇక మొదటి దశలో 102 నియోజకవర్గాల్లో 66.14 శాతం పోలింగ్ నమోదు అయ్యింది. మొత్తం ఏడు దశల్లో జరిగిన పోలింగ్ కు సంబంధించిన ఫలితాలు జూన్ 4న విడుదల కానున్నాయి. ఆరోజు తేలనున్నది ఏ పార్టీ కేంద్రంలో అధికారంలోకి రానున్నది అనేది. అయితే, ఇప్పటికే ఇటు బీజేపీ, అటు ఇండియా కూటమి తమకంటే తమకు ఎక్కువ సీట్లు వస్తాయి.. తామే కేంద్రంలో అధికారంలోకి రాబోతున్నామంటూ పేర్కొన్న విషయం తెలిసిందే.

## చైనాలో మరో కొత్త వైరస్.. !

**సోకితే 3 రోజుల్లోనే మరణం!!**

**హెబీ మెడికల్ యూనివర్శిటీ శాస్త్రవేత్తలు వెల్లడి**

న్యూఢిల్లీ,మే30(అక్షరం న్యూస్

2020లో కరోనా మహమ్మారి ప్రపంచమంతా వణికించింది. ఈ వైరస్ తో లక్షలాది మంది ప్రాణాలు కోల్పోయారు. కొంతమంది శాస్త్రవేత్తలు ముందుకు వచ్చి చైనాలోని వుహాన్ ల్యాబ్ నుండి కరోనా వైరస్ ఉద్భవించిందని చెప్పారు.. కాని చైనా మాత్రం ఎలాంటి స్పందన ఇవ్వలేదు. పైగా ఈ విషయం పై ఖండించింది కూడా.. ఇప్పుడిప్పుడే ఈ మహమ్మారి నుంచి బయటపడుతుండగా తాజాగా మరో భయంకరమైన విషయం ప్రజల్లో ఒణుకుపుట్టిస్తోంది. ఇప్పుడు మరోసారి చైనా కొత్త వైరస్‌ను సృష్టించినట్లు తెలుస్తోంది. అవును.. ప్రపంచాన్ని నాశనం చేసిన కరోనా వైరస్‌కు పుట్టినిల్లు అని చెప్పుకునే చైనాలో మరో వైరస్ గురించి చర్చ మొదలైంది. తాజాగా చైనాలోని హెబీ మెడికల్ యూనివర్శిటీ శాస్త్రవేత్తలు కేవలం మూడు రోజుల్లోనే ఒక వ్యక్తిని చంపగల కొత్త వైరస్‌ను సిద్ధం చేశారు. 'సైన్స్ డైరెక్ట్' మ్యాగజైన్‌లో ప్రచురించిన ఈ పరిశోధనలో ఈ విషయం వెల్లడైంది. ఎబోలా వైరస్‌ను అనుకరించేందుకు శాస్త్రవేత్తలు సింథటిక్ వైరస్‌ను ఉపయోగించినట్లు సమాచారం. వ్యాధికారక ప్రభావాలను అధ్యయనం చేసేందుకు హెల్త్‌చైనీస్ శాస్త్రవేత్తలు కొత్త వైరస్ ఎబోలాను సృష్టించినట్లు తెలుస్తోంది. ఎబోలా వైరస్‌ను పోలిన ఈ కొత్త సింథటిక్ వైరస్‌ను ఇటీవల దాదాపు 10 చిట్టెలుకలపై పరీక్షించారు. టీకా వేసిన 3 రోజుల తర్వాత చిట్టెలుకలలో తీవ్రమైన లక్షణాలు కనిపించడం ప్రారంభించాయని నివేదికలు చెబుతున్నాయి. మల్టీ ఆర్గాన్ ఫెయిల్యూర్ కారణంగా మూడు రోజుల్లోనే మృతి చెందినట్లు సమాచారం. ఈ చిట్టెలుకలు చనిపోయిన తర్వాత, పరిశోధకులు వాటి అవయవాలను పరిశీలించగా.. వైరస్ ను వాటి శరీరంలోకి పంపించినప్పుడు చిట్టెలుక కళ్లకు ఇన్ఫెక్షన్ సోకిందని, దాని కారణంగా వాటి దృష్టి బలహీనంగా మారిందని గమనించారు. గుండె, కాలేయం, ఊపిరితిత్తులు, మూత్రపిండాలు, ప్రేగులు, మెదడు వంటి కణజాలాలలో వైరస్ పేరుకుపోతుందని.. ఎబోలా వైరస్ లాగా ఇది శరీరంలోని కణాలకు సోకుతుందని తాజా అధ్యయనంలో వెల్లడైంది. ప్రస్తుతం ఈ వైరస్ వల్ల ప్రయోజనాలు, ఇంకా ఎలాంటి ప్రాణహాని కలుగుతుందోనని సర్వత్రా తీవ్ర చర్చ మొదలైంది. ఈ భయంకరమైన వైరస్ బారి నుండి విరుగుడు కనిపెట్టేందుకు అగ్రరాజ్య శాస్త్రవేత్తలు పరిశోధనలు చేస్తున్నారు. ఇదిలా ఉంటే 2014 నుంచి 2016 మధ్యకాలంలో ఆఫ్రికన్ దేశాలలో ఎబోలా వైరస్ ప్రజలపై తీవ్ర ప్రభావం చూపింది. వైరస్ బారిన పడి వేలాది మంది ప్రాణాలు కల్పోయారు.

## అందెశ్రీ గీతంపై బిఆర్ఎస్ రాద్ధాంతం

**ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆగ్రహం**


రాజన్న సిరిసిల్ల,మే230(అక్షరం న్యూస్

జయ జయహే తెలంగాణ గీతంపై బీఆర్ఎస్ నాయకులు అనవసరపు రాద్దాంతం చేస్తున్నారని కాంగ్రెస్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఫైరయ్యారు. ప్రముఖ తెలంగాణ కవి అందెశ్రీ రాసిన జయ జయహే తెలంగాణ పాటను రాష్ట్ర గీతంగా కాంగ్రెస్ సర్కార్ ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ గీతానికి తుది మెరుగులు దిద్దుతుంది సర్కార్. ఆస్కార్ విన్నర్, ప్రముఖ సంగీత దర్శకులు ఎం ఎం కీరవాణి సంగీత సారథ్యంలో ఈ పాటను రీక్రియేట్ చేస్తున్నారు. అయితే, ఆంధ్రవాళ్లు రాష్ట్ర గీతానికి సంగీతం అందించడమేందని బీఆర్ఎస్ తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. ఈ క్రమంలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ బీఆర్ఎస్ చేస్తున్న ప్రచారంపై మండిపడ్డారు. ఈ సందర్భంగా వారిని ప్రశ్నిస్తూ వీడియో విడుదల చేశారు. తెలంగాణ ఉద్యమం పేరిట అధికారంలోకి వచ్చిన కేసిఆర్ 10 సంవత్సరాలు రాష్ట్రాన్ని పరిపాలించి... కనీసం జయ జయహే తెలంగాణ గేయాన్ని రాష్ట్ర గీతంగా ప్రకటించలేదని విమర్శించారు.

నేడు తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి.. జయ జయహే తెలంగాణ గేయాన్ని రాష్ట్ర గీతంగా ప్రకటిస్తామంటే కేసీఆర్, కేటీఆర్ అనవసరపు రాద్దాంతం చేస్తున్నారన్నారని దుయ్యబట్టారు. తెలంగాణ గుండె తడి తెలిసిన అణగారిన వర్గానికి చెందిన అందెశ్రీ రాసిన గేయాన్ని రాష్ట్ర గీతంగా ప్రకటిస్తే..బీఆర్ఎస్ నాయకులు తట్టుకోలేకపోతున్నారని మండిపడ్డారు.

# జూన్ 1న కాశీ ప్రజలు కొత్త రికార్డును సృష్టించాలి

- మీరు వేసే ఒక్కో ఓటు నన్ను మరింత బలపరుస్తుంది
- ఓటర్లందరూ పోలింగ్ లో పెద్ద ఎత్తున పాల్గొనాలి
- విశ్వనాథుని కృప వల్లే కాశీకి ప్రాతినిధ్యం వహిస్తున్నా
- గంగా నది నన్ను అక్కున చేర్చుకున్నది
- ప్రధాని మోదీ వీడియో సందేశం
- వారణాసి లోక్‌సభ నుంచి ప్రధాని మోదీ పోటీ



న్యూఢిల్లీ,మే30(అక్షరం న్యూస్

దేశంలో లోక్ సభ ఎన్నికలు జరుగుతున్న విషయం తెలిసిందే. లోక్ సభ ఎన్నికల 7వ దశ పోలింగ్ జూన్ 1న జరగనున్నది. ఈ నేపథ్యంలో వారణాసి ఓటర్లకు ప్రధాని మోదీ వీడియో సందేశం పంపారు. 'మీరు వేసే ఒక్కో ఓటు నన్ను మరింత బలపరుస్తుంది. జూన్ 1న కాశీ ప్రజలు కొత్త రికార్డును సృష్టించాలి. ఓటర్లందరూ ఇళ్ల నుంచి బయటకు వచ్చి పోలింగ్ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొనాలి. భక్తి, శక్తి, విరక్తికి ప్రతీక కాశీ. వారణాసి ప్రపంచానికి సాంస్కృతిక రాజధాని. సంగీతం, శాస్త్రాలకు కాశీ నిలయం. విశ్వనాథుని కృప వల్లే కాశీకి ప్రాతినిధ్యం వహిస్తున్నాను. గంగా నది నన్ను అక్కున చేర్చుకున్నది' అంటూ ఆ వీడియో సందేశంలో ప్రధాని మోదీ పేర్కొన్నారు. వారణాసి లోక్ సభ స్థానం నుంచి ప్రధాని మోదీ పోటీ చేస్తున్నారు. కాగా, లోక్ సభ ఎన్నికలకు సంబంధించి ఇప్పటివరకు ఆరు దశల్లో పోలింగ్ పూర్తి అయ్యింది. 7వ దశ పోలింగ్ జూన్ 1న జరగనున్నది. ఎనిమిది రాష్ట్రాలు, మరియు కేంద్ర పాలిత ప్రాంతాలలో మొత్తం 57 పార్లమెంట్ నియోజకవర్గాలకు పోలింగ్ జరగనున్నది. ఈ పోలింగ్ లో ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. హిమాచల్ ప్రదేశ్, బీహార్, ఉత్తరప్రదేశ్, పంజాబ్, ఒడిశా, పశ్చిమ బెంగాల్, జార?ండ్ మరియు కేంద్ర పాలిత ప్రాంతాల్లో పోలింగ్ జరగనున్నది. ఉత్తర ప్రదేశ్, పంజాబ్ నుంచి 13 స్థానాలకు, పశ్చిమబెంగాల్ నుంచి 9 స్థానాలకు, బీహార్ నుంచి 8 స్థానాలకు, ఒడిశా నుంచి 6 స్థానాలకు, హిమాచల్ ప్రదేశ్ నుంచి 4 స్థానాలకు, జార?ండ్ నుంచి 3 స్థానాలకు, చండీగఢ్ నుంచి ఒక్కో స్థానానికి పోలింగ్ జరగనున్నది. ఇప్పటివరకు మొదటి దశలో 102 నియోజకవర్గాల్లో 66.14 శాతం పోలింగ్ నమోదు అయ్యింది. రెండో దశలో 88 నియోజకవర్గాల్లో 66.71 శాతం పోలింగ్ నమోదు అయ్యింది. మూడో దశలో 94 నియోజకవర్గాల్లో 65.68 శాతం పోలింగ్ నమోదైంది. నాలుగో దశలో 96 నియోజకవర్గాల్లో 69.16 శాతం పోలింగ్ నమోదైంది. ఐదో దశలో 49 నియోజకవర్గాల్లో 62.2 శాతం పోలింగ్ నమోదు అయ్యింది. ఇక ఆరో దశలో 57 నియోజకవర్గాల్లో 61.98 శాతం పోలింగ్ నమోదైంది. 2024 లోక్ సభ ఎన్నికల ఫలితాలు జూన్ 4న విడుదల కానున్నాయి. కాగా.. పంజాబ్‌లోని హోషియార్‌పూర్‌లో లోక్‌సభ ఎన్నికలు-2024 కోసం ప్రధాని నరేంద్ర మోదీ తన చివరి ర్యాలీని నిర్వహించారు. సిక్కులపై కీలక ప్రకటన చేసిన మోదీ, అయోధ్యలో రామ జన్మస్థలం కోసం సిక్కులు మొదటి యుద్ధం చేశారన్నారు. మోదీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలని దేశ ప్రజలు నిర్ణయించుకున్నారని ప్రధాని మోదీ చెప్పారు. వచ్చే ఎన్నికల్లో ఘన విజయం సాధించి మోదీ ప్రభుత్వం హ్యాట్రిక్ కొట్టబోతోందని స్పష్టం చేశారు. లోక్‌సభ ఎన్నికలు-2024కి సంబంధించి ఏడోవ, చివరి దశ ఓటింగ్ జూన్ 1న జరుగుతుంది. ఈరోజుతో అంటే గురువారం ఎన్నికల ప్రచారం నిలిచిపోనుంది. పంజాబ్‌లోని హోషియార్‌పూర్‌లో చివరి దశలో ఓటింగ్ జరగనుంది. ఈ నేపథ్యంలోనే ప్రధాని నరేంద్ర మోదీ తన చివరి ర్యాలీని ఇక్కడే నిర్వహించారు. ప్రజలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ పంజాబ్ మన భారతదేశానికి గుర్తింపు అని, ఇది మన గురువుల పుణ్యభూమి అని అన్నారు. అంతేకాదు అయోధ్యలో రామ జన్మభూమి కోసం తొలి యుద్ధం చేసింది సిక్కులే అని అన్నారు. నేడు దేశంలో ఆకాంక్షలు కొత్తవి, అంచనాలు కొత్తవి, విశ్వాసం కొత్తవి అని ప్రధాని అన్నారు. దశాబ్దాల తరవాత అలాంటి సమయం రాగానే సంపూర్ణ మెజారిటీతో కేంద్ర ప్రభుత్వం హ్యాట్రిక్ కొట్టబోతోందన్నారు. ప్రతి భారతీయుడి 'అభివృద్ధి చెందిన భారతదేశం' అనే కల త్వరలోనే నెరవేరబోతుందన్నారు అందుకే ప్రతి దేశస్థుడు మనల్ని ఆశీర్వదిస్తున్నారన్నారని గుర్తు చేశారు. మోదీ ప్రభుత్వాన్ని మరోసారి ఏర్పాటు చేయాలని దేశప్రజలు ఇప్పటికే నిర్ణయించుకున్నారని ఆయన అన్నారు. మోదీ ప్రభుత్వం హ్యాట్రిక్ కొట్టబోతోంది. 21వ శతాబ్ది భారతదేశానికి బలమైన ప్రభుత్వం అవసరమని ప్రధాని అన్నారు. శత్రువును ఓడించగల బలమైన ప్రభుత్వం ఏర్పాటు కావల్సిన అవసరముందన్నారు. ఎన్డీయే ప్రభుత్వం ఇప్పటికే రోడ్‌మ్యాప్‌ను సిద్ధం చేసిందని ప్రధాని మోదీ తెలిపారు. వచ్చే ఐదేళ్లలో ఎలాంటి కీలక నిర్ణయాలు తీసుకోవాలో కూడా నిర్ణయించామన్నారు. 125 రోజుల రోడ్‌మ్యాప్ సిద్ధంగా ఉందన్నారు. వారణాసి ఎంపీగా కాశీని అన్ని విధాలుగా అభివృద్ధి చేశానన్నారు. మధ్యప్రదేశ్‌లో రవిదాస్ ఆలయానికి శంకుస్థాపన చేయడం నాకు దక్కిందని ప్రధాని అన్నారు. అయోధ్యలో రాముడి ఆలయాన్ని నిర్మించాం. మహర్షి వాల్మీకి విమానాశ్రయాన్ని నిర్మించామన్న మోదీ, ఆదంపూర్ విమానాశ్రయానికి గురు రవిదాస్ పేరు పెట్టాలని కోరుకుంటున్నానన్నారు. ప్రభుత్వం ఏర్పాటయ్యాక ఇది అమలులోకి వస్తుందన్నారు. అలాగే కాంగ్రెస్‌తో పాటు ఆమ్ ఆద్మీ పార్టీపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు ప్రధాని మోదీ. రెండు పార్టీలు అవినీతిలో కూరుకుపోయాయని అన్నారు. ఇండి కూటమి స్వార్థ రాజకీయాలు దేశానికి చాలా నష్టాన్ని కలిగించాయని ప్రధాని అన్నారు. ఓటు బ్యాంకు విషయంలో సీఏఏను భారత కూటమి వ్యతిరేకిస్తోంది. ఓటు బ్యాంకు కోసం రామమందిరాన్ని వ్యతిరేకిస్తూనే ఉన్నారు. ప్రతిపక్షాలు మత ప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పించాలన్నారు. ఎమర్జెన్సీ సమయంలో రాజ్యాంగాన్ని ఉక్కిరిబిక్కిరి చేశారు. 1984లో జరిగిన అల్లర్లలో సిక్కుల మెడకు టైర్లు కట్టి తగులబెట్టారని మోదీ గుర్తు చేశారు.దళితులు, వెనుకబడిన తరగతుల రిజర్వేషన్లను ఎవరూ తీసుకోరని ప్రధాని మోదీ మరోసారి స్పష్టం చేశారు. రిజర్వేషన్లకు సంబంధించి భారత కూటమి ఉద్దేశాలు ప్రమాదకరమైనవన్న మోదీ. దళితులు, వెనుకబడిన తరగతుల నుంచి రిజర్వేషన్లు లాక్కొని ముస్లింలకే ఇవ్వాలని చూస్తున్నారన్నారు. కాంగ్రెస్ అవినీతికి తల్లి. అవినీతిలో కాంగ్రెస్ డబుల్ పీహెచ్‌డీ చేసినట్లు తెలుస్తోంది. అవినీతిలో కూరుకుపోవడానికి కాంగ్రెస్‌కు 60 ఏళ్లు పట్టిందని ప్రధాని అన్నారు. ఢిల్లీ మద్యం కుంభకోణం ప్రపంచానికి తెలిసిందేనని కేజ్రీవాల్‌పై ఘాటు వ్యాఖ్యలు చేశారు.

# రాష్ట్ర గీతంగా జయ జయహే తెలంగాణ గేయం

- రెండు వర్షన్లలో రూపొందించిన కవి అందెశ్రీ
- ఆమోదించిన సిఎం రేవంత్ రెడ్డి
- లోగోపై అసెంబ్లీలో చర్చిస్తామని వెల్లడి
- జూన్2న ఆవిర్భావ వేడుకల్లో ఆవిష్కరణ
- అఖిలపక్షభేటీలో గేయాన్ని ఆలపించిన కీరవాణి బృందం
- గేయం బాగుందని కితాబిచ్చిన నేతలు

హైదరాబాద్,మే230అక్షరం న్యూస్

జయ జయహే తెలంగాణ గేయాన్ని ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర గీతంగా ఆమోదించినట్లు రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి ప్రకటించారు. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించి ఈ ఏడాది జూన్ 2వ తేదీ నాటికి పదేండ్లు పూర్తవుతున్న సందర్భంగా దశాబ్ది ముగింపు వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. అదే వేడుకల సందర్భంగా జయ జయహే తెలంగాణ గీతాన్ని జాతికి అంకితం చేస్తామని చెప్పారు. ఉద్యమ కాలంలో అందరినీ ఉర్రూతలూగించిన తెలంగాణ ఖ్యాతిని చాటిన ఈ గీతాన్ని భవిష్యత్తులో తరతరాలు పాడుకునేలా, అందరి ఆమోదంతో రాష్ట్ర గీతంగా ఆమోదించినట్లు ముఖ్యమంత్రి తెలిపారు. తెలంగాణ కవి, రచయిత అందెశ్రీ ఇరవై ఏండ్ల కిందట రాసిన ఈ గీతాన్ని యథాతథంగా అమోదించినట్లు ప్రకటించారు. ఆస్కార్ అవార్డు గ్రహీత కీరవాణి సంగీతంతో పాటు స్వరాలు కూర్చారు. సచివాలయంలో గురువారం సాయంత్రం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్రెడ్డి, శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, దామోదర రాజనర్సింహ, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, జూపల్లి కృష్ణారావు, సీతక్క, కొండా సురేఖతో పాటు మాజీ మంత్రి జానారెడ్డి, ప్రొఫెసర్ కోదండరాంతో పాటు కవి అందెశ్రీ, సంగీత దర్శకులు కీరవాణి, సీపీఐ ఎమ్మెల్యే కూనమనేని సాంబశివరావు, సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రంతో పాటు ఎంపీలు, ఎమ్మెల్యేలు, తెలంగాణ బిల్లును ఆమోదించినప్పుడు సభలో ఉన్న మాజీ ఎంపీలు, ఉద్యమంలో క్రియాశీల పాత్ర పోషించిన పార్టీల ప్రతినిధులతో సమావేశమయ్యారు.తెలంగాణ రాష్ట్ర గీతంతో పాటు రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ముగింపు వేడుకల నిర్వహణపై చర్చించారు. జయ జయహే తెలంగాణ గీతాన్ని రెండు వర్షన్లలో తయారు చేశారు. 2.30 నిమిషాల నిడివితో ఒక వర్షన్, 13.30 నిమిషాల నిడివితో పూర్తి వర్షన్ రూపొందించారు. ప్రభుత్వ కార్యక్రమాల్లో ఆలపించేందుకు వీలుగా పూర్తి గేయంలో ఉన్న మూడు చరణాలతో రెండున్నర నిమిషాల నిడివితో సంక్షిప్త గేయం ఉంటుందని సీఎం ప్రకటించారు. ఈ రెండింటినీ రాష్ట్ర గీతంగానే పరిగణిస్తామని చెప్పారు. ఈ సందర్భంగా కీరవాణి సంగీత సారథ్యంలోని యువ గాయనీ గాయకుల బృందం ఆలపించిన ఈ గీతం అందరినీ అలరించింది. తెలంగాణ పునర్నిర్మాణంలో భాగంగా తమ ప్రభుత్వం పలు కార్యక్రమాలు చేపట్టిందని, అందులో భాగంగానే రాష్ట్రానికి సంబంధించిన సంక్షిప్త రూపం టీఎస్ ను టీజీగా మార్చినట్లు సీఎం తెలిపారు. వాహనాల రిజిస్ట్రేషన్ నెంబర్లతో పాటు అన్ని ప్రభుత్వ సంస్థలు టీజీగా మార్పు చేశామన్నారు. కేబినేట్ లో తీసుకున్న నిర్ణయం మేరకే రాష్ట్ర గీతాన్ని ఆమోదించటం జరిగిందని, రాష్ట్ర ప్రభుత్వం అధికారిక చిహ్నం, తెలంగాణ తల్లి విగ్రహాన్ని మార్చాలని నిర్ణయం జరిగిందని సీఎం చెప్పారు. ఇప్పటికే రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల కళాకారుల నుంచి దాదాపు 500 నమూనాలు తమకు అందినట్లు సీఎం చెప్పారు. ఇంకా నమూనాలన్నీ చర్చల దశలోనే ఉన్నాయని, చిహ్నానికి సంబంధించిన తుది రూపమేదీ ఇంకా ఖరారు కాలేదని చెప్పారు. తెలంగాణ తల్లి విగ్రహానికి సంబంధించి కూడా తుది నిర్ణయమేది జరగలేదని, కళాకారులు వివిధ నమూనాలు తయారు చేస్తున్నట్లు చెప్పారు. కొత్త చిహ్నం, తెలంగాణ తల్లి విగ్రహాలకు సంబంధించి అపోహాలు, తప్పుడు ప్రచారాలకు తావు లేకుండా అసెంబ్లీలో చర్చించి నిర్ణయం తీసుకుంటామన్నారు. అందరికీ ఆమోదయోగ్యంగా ఉండేలా తెలంగాణ ప్రతిష్ఠను ఇనుమడించేలా, భావి తరాలకు స్ఫూర్తిదాయకంగా ఉండేలా తమ కార్యాచరణ ఉంటుందని చెప్పారు. తెలంగాణ ప్రభుత్వం ఖరారు చేసిన రాష్ట్ర అధికార గీతంపై కాంగ్రెస్, మిత్రపక్ష నేతలు హర్షం వ్యక్తం చేశారు. సచివాలయంలో కాంగ్రెస్, సీపీఐ, సీపీఎం, తెజస నేతలతో సీఎం రేవంత్ రెడ్డి సమావేశయ్యారు. ఈ సందర్భంగా.. సంగీత దర్శకుడు కీరవాణి, ఆయన బృందం 'జయ జయహే తెలంగాణ' గీతాన్ని ఆలపించారు. గీతంలో చేసిన మార్పులను కవి అందెశ్రీ వివరించారు. 13 చరణాలతో ఉన్న పూర్తి గీతం నిడివి 13.30 నిమిషాలు ఉంటుందని తెలిపారు. చరణాలు తగ్గించి రెండున్నర నిమిషాలతో రూపొందించిన గీతాన్ని కూడా వినిపించారు. రెండూ బాగున్నాయని నేతలు అన్నారు. మఖ్దూం మొహినుద్దీన్, కొమురం భీం, షేక్ బందగీ వంటి తెలంగాణ యోధుల పేర్లు కూడా ఆ గీతంలో చేర్చాలని నాయకులు సూచించగా.. పరిశీలించాలని కవి అందెశ్రీకి సీఎం సూచించారు. రాష్ట్ర అధికార చిహ్నాన్ని ఇంకా ఖరారు చేయలేదని ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. చిహ్నంపై ఎలాంటి భేషజాలు, పంతాలు లేవని చెప్పారు. అందరి సూచనలు తీసుకుంటామని.. అవసరమైతే కేబినెట్, అసెంబ్లీలో చర్చించాకే తుది నిర్ణయం ఉంటుందని తెలిపారు.

# సీఎస్‌కే ఎవరిని రిటైన్ చేసుకోనుంది?

హైదరాబాద్,మే30 (అక్షరం న్యూస్

ఐపీఎల్ 2024 సీజన్‌లో డిఫెండింగ్ ఛాంపియన్ చెన్నై సూపర్ కింగ్స్(సీఎస్‌కే) స్థాయికి తగ్గ ప్రదర్శన చేయలేకపోయింది. ప్లే ఆఫ్స్ చేరకుండానే ఇంటిదారి పట్టింది. కీలక సమయంలో ఆటగాళ్లంతా గాయాలతో జట్టుకు దూరమవ్వడం సీఎస్‌కే విజయవకాశాలను దెబ్బతీసింది. ముఖ్యంగా మతీష పతీరణ, ముస్తాఫిజుర్ రెహ్మా, దీపక్ చాహర్ వంటి పేసర్లు కీలక సమయంలో జట్టుకు అందుబాటులో లేకుండా పోయారు. ఆర్‌సీబీతో జరిగిన చివరి లీగ్ మ్యాచ్‌లో చెన్నై సూపర్ కింగ్స్ విజయం సాధించకపోగా.. రన్‌రేట్‌ను కూడా మెరుగుపరుచుకోలేకపోయింది. దాంతో టోర్నీ నుంచి నిష్క్రమించి ఐదో స్థానంతో సరిపెట్టుకుంది. ఈ మ్యాచ్‌లో చివరి వరకు ధోనీ, జడేజా పోరాడినా ఫలితం లేకపోయింది. ఈ మ్యాచ్‌తోనే ధోనీ కెరీర్ ముగిసిందనే ప్రచారం జరుగుతోంది. 42 ఏళ్ల వయసున్న ధోనీ వచ్చే ఏడాది ఆడుతాడా? లేదా? అనేది సందేహంగా మారింది. కవేళ ఆడినా.. వచ్చే ఏడాది మెగా వేలం జరగనున్న నేపథ్యంలో అతన్ని రిటైన్ చేసుకుంటారా? లేదా? అనేది మిడిలియన్ డాలర్ల ప్రశ్నగా మారింది. ఇప్పటి వరకు



అయితే ఐపీఎల్ 2025 మెగా వేలానికి సంబంధించిన రిటైన్ పాలసీని ఖరారు చేయలేదు. గత మెగా వేలం రూల్స్ ప్రకారం ఒక జట్టు గరిష్టంగా నలుగురిని మాత్రమే రిటైన్ చేసుకోవాల్సి ఉంటుంది. ఇందులో ముగ్గురు భారత క్రికెటర్లు, ఒక విదేశీ క్రికెటర్ లేదా ఇద్దరు భారత క్రికెటర్లు, ఇద్దరు విదేశీ క్రికెటర్లు ఉండొచ్చు. కొత్త టీమ్స్ ఎంట్రీతో ఐపీఎల్ 2022 మెగా వేలంలో కు అవకాశం లేదు. ఈ ఆర్‌టీఎమ్ ప్రకారం వేలంలో ఏదైనా టీమ్ తమ ఆటగాడిని కొనుగోలు చేస్తే.. ఆర్‌టీఎమ్ కింద సదరు ఆటగాడికి ఆ డబ్బు చెల్లించి తీసుకోవచ్చు. రిటైన్, ఆర్‌టీమ్ ప్రకారం గరిష్టంగా 5 గురు ఆటగాళ్లనే తీసుకోవాలి. ఐపీఎల్ 2025 మెగా ఆక్షన్‌లో ఆర్‌టీఎమ్‌కు అవకాశం ఇస్తారో లేదో చూడాలి. ఒకవేళ ఇచ్చినా ఐదుగురు ఆటగాళ్ల కంటే ఎక్కువ రిటైన్ చేసుకునే ఛాన్స్ ఉండదు. అయితే 8 మంది ఆటగాళ్లను రిటైన్ చేసుకునే అవకాశం ఇవ్వాలని ఫ్రాంచైజీలు కోరుతున్నట్లు వార్తలు వస్తున్నాయి. చెన్నై సూపర్ కింగ్స్ తమ కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్‌తో పాటు స్టార్ ఆల్‌రౌండర్స్ రవీంద్ర జడేజా, శివమ్ దూబే, స్టార్ పేసర్ మతీష పతీరణలను రిటైన్ చేసుకునే అవకాశం ఉంది. ఆర్‌టీమ్ అవకాశం కల్పిస్తే డెవాన్ కాన్వేను కూడా రిటైన్ చేసుకుంటుంది.ఒక వేళ ధోనీ వచ్చే సీజన్ ఆడితే అతన్ని ఆర్‌టీమ్ కింద కొనుగోలు చేయవచ్చు. కానీ ఒక్క సీజన్ కోసం ఆ రిస్క్ చేస్తుందా? లేదా? అనేది చూడాలి. సీఎస్‌కే ఫ్రాంచైజీ వర్గాల ప్రకారం ధోనీ ఆ జట్టు మెంటార్‌గా బాధ్యతలు నిర్వర్తించే అవకాశం ఉంది.

# కామెంటేటర్‌కు కోహ్లీ ఫ్యాన్స్ బెదిరింపులు

హైదరాబాద్,మే30 (అక్షరం న్యూస్

కోహ్లీ స్ట్రైక్ రేట్ తక్కువగా ఉందంటూ కొందరు మాజీ ఆటగాళ్లు విరాట్ ను విమర్శించారు. స్ట్రైక్ రేట్ విషయంలో కోహ్లీపై భారత మాజీ ఆటగాడు సునీల్ గవాస్కర్ సహా పలువురు మాజీ క్రికెటర్లు విమర్శలు గుప్పించారు. ఈ విమర్శలన్నింటిపై స్పందించిన కోహ్లి.. మైదానంలో ఆడేవారికే ఆట తీవ్రత అర్థమవుతుందని చెప్పి అందరి నోళ్లు మూయించే ప్రయత్నం చేశాడు. ఇంతలో, విరాట్ కోహ్లీని విమర్శించినందుకు అతని అభిమానుల నుంచి తనకు హత్యా బెదిరింపులు వచ్చాయంటూ ఒక మాజీ వెటరన్ క్రికెటర్, ప్రస్తుత ప్రముఖ కామెంటేటర్ సంచలన ప్రకటన చేశాడు. అతను మరెవరో కాదు. న్యూజిలాండ్ మాజీ ఫాస్ట్ బౌలర్, ప్రముఖ కామెంటేటర్ సైమన్ డౌల్. కొన్ని రోజుల క్రితం సునీల్ గవాస్కర్‌తో పాటు సైమన్ డౌల్ కూడా విరాట్ కోహ్లీ స్ట్రైక్ రేట్ గురించి మాట్లాడాడు. ‘ టీ 20 క్రికెట్ లో కూడా కోహ్లి గొప్ప ఆటగాడిగా ఆధిపత్యం చెలాయించాలని నేను కోరుకుంటున్నాను. అందుకే అతని స్ట్రైక్ రేట్ గురించి మాట్లాడతాను. బహుశా కోహ్లీ ఔట్ అవుతాడనే భయంతో బ్యాట్ సరిగా ఝుళిపించడం లేదేమో. ఇదే విషయాన్ని బాబర్ ఆజామ్ తో కూడా చెప్పాను. దీనికి బాబర్ సమాధానమిస్తూ, నా కోచ్ కూడా అదే చెప్పాడని చెప్పాడు. కానీ విరాట్ కోహ్లీ విషయంలో అలా జరగలేదు. ఈ ఏడాది సిక్స్‌లు కొట్టాలనే కింగ్ కోహ్లీ ఉద్దేశం నాకు బాగా నచ్చింది. కాబట్టి కోహ్లి ఔట్ కావడం గురించి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని నేను నమ్ముతున్నాను’ “ఇప్పటి వరకు నేను విరాట్ కోహ్లీ గురించి వేల సానుకూల విషయాలు చెప్పాను. కానీ నేను అతని గురించి ఒక ప్రతికూల విషయం చెప్పినప్పుడు నేను కోహ్లీ శత్రువగా పరిగణిస్తున్నారు. అతని అభిమానుల నాకు హత్యా బెదిరింపులు కూడా వస్తున్నాయి. ఇది చాలా సిగ్గుచేటు’. ‘‘ఈ ఏడాది కోహ్లీ చేసిన స్లాగ్ స్వీప్ షాట్ నాకు బాగా నచ్చింది. నా అభిప్రాయాన్ని వ్యక్తం చేసే హక్కు నాకు ఉంది. నేను భారతదేశానికి వచ్చి ఇక్కడ ఆటగాళ్లకు సహకరించడానికి ఇష్టపడతాను. కోహ్లీతో వ్యక్తిగతంగా తనకు ఎలాంటి భేదాభిప్రాయాలు లేవు. మ్యాచ్?లు ముగిసిన తర్వాత చాలాసార్లునేను, విరాట్ మాట్లాడుకున్నాం’ అని సైమన్ డౌల్ చెప్పుకొచ్చాడు. ప్రస్తుతం ఈ మాజీ క్రికెటర్ కామెంట్స్ సంచలనం రేపుతున్నాయి.

# కోచ్ ను ఎంపిక చేసేటప్పుడు కాస్త తెలివిని ప్రదర్శించాలి

## టీమిండియా మాజీ క్రికెటర్ సౌరవ్ గంగూలీ సంచలన ట్వీట్

హైదరాబాద్,మే30 (అక్షరం న్యూస్

టీ20 ప్రపంచకప్ తర్వాత టీమిండియా కోచ్ గా రాహుల్ ద్రవిడ్ పదవీకాలం ముగుస్తుంది. దీని తర్వాత అంటే జూలై 1న టీమిండియాకు కొత్త ప్రధాన కోచ్ రానున్నాడు. ఇందుకోసం బీసీసీఐ దరఖాస్తులను కూడా ఆహ్వానించింది. కోచ్ గా కోల్ కతా నైట్ రైడర్స్ తరఫున టైటిల్ గెలిచిన గౌతమ్ గంభీర్ పేరు మాత్రం ముందంజలో ఉంది. ఐపీఎల్ 2024 టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్ ముగిసిన తర్వాత గౌతమ్ గంభీర్, బీసీసీఐ సెక్రటరీ జై షా మైదానంలో చర్చలు జరిపారు. దాంతో గౌతమ్ గంభీర్ పేరు ఫిక్స్ అయిందని అంటున్నారు. అయితే దీనిపై బీసీసీఐ ఇంకా అధికారిక ప్రకటన వెలువరించాల్సి ఉంది. టీ20 ప్రపంచకప్ ముగిసిన వెంటనే టీమిండియా ప్రధాన కోచ్ పేరును ప్రకటిస్తారు. ఈ నేపథ్యంలో టీమిండియా మాజీ క్రికెటర్ సౌరవ్ గంగూలీ చేసిన ట్వీట్ సంచలనం రేపుతోంది. ‘ఒక ఆటగాడి జీవితంలో కోచ్ పదవి అత్యంత కీలకమైంది. మార్గదర్శిగా, కనికరం లేని శిక్షణతో మైదానంలో అత్యుత్తమ ప్లేయర్‌గా మార్చాల్సిన బాధ్యత ఉంటుంది. వ్యక్తిత్వపరంగానూ తీర్చిదిద్దాల్సిన అవసరం ఉంది. కోచ్ పదవి కోసం ఎంపిక చేసేటప్పుడు కాస్త తెలివిని ప్రదర్శించాలి” అని గంగూలీ ట్విట్టర్ లో రాసుకొచ్చాడు. కోచ్ గా గంభీర్ పేరుపై పెద్ద ఎత్తున చర్చ జరుగుతున్న వేళ గంగూలీ చేసిన ఈ ట్వీట్ తీవ్ర చర్చనీయాంశమవుతోంది. కోచ్ గా గౌతమ్ గంభీర్ పేరును గంగూలీ వ్యతిరేకిస్తున్నారా? అసలు సౌరవ్ గంగూలీ మైండ్‌లో ఏముందోననే చర్చలు మొదలయ్యాయి. క్రికెటర్‌గా, గౌతమ్ గంభీర్ భారత్‌ను రెండుసార్లు టైటిల్ గెలవడంలో కీలక పాత్ర పోషించాడు. 2007లో తొలి టీ20 ప్రపంచకప్, ఆ తర్వాత 2011లో వన్డే ప్రపంచకప్ టోర్నీల్లో మెరుగ్గా ఆడాడు. ఇక ఐపీఎల్ కోల్ కతా నైట్ రైడర్స్ కెప్టెన్ గా ట్రోఫీని కూడా అందించాడు. తాజాగా తన మెంటార్ షిప్ తో మరోసారి కోల్ కతాను చాంపియన్ గా నిలబెట్టాడు. ఈ నేపథ్యంలో కోచ్ గా గౌతీ పేరు ముందంజలో ఉందని తెలుస్తోంది. కొత్త కోచ్ పదవీకాలం మూడున్నరేళ్లు. ఇందులో టీ20 ప్రపంచకప్, టెస్ట్ ఛాంపియన్‌షిప్, ఛాంపియన్స్ ట్రోఫీ ఉన్నాయి. ఇప్పుడు టీమ్ ఇండియా కోచ్ ఎవరు? అనే క్యూరియాసిటీ తారాస్థాయికి చేరుకుంది. గౌతమ్ గంభీర్‌కు అవకాశం వస్తుందా లేక మరొకరు ఈ పదవిని అలంకరిస్తారా? అన్నది ఆసక్తికరంగా మారింది.

# రెండో రౌండ్‌లోనే ముగిసిన సింధు పోరాటం



హైదరాబాద్,మే30 (అక్షరం న్యూస్

పారిస్ ఒలింపిక్స్ 2024 ముంగిట భారత స్టార్ షట్లర్ పీవీ సింధు పేలవ ప్రదర్శన కొనసాగుతోంది. సింగపూర్ ఓపెన్ ప్రపంచ టూర్ సూపర్ 750 టోర్నీలో సింధు పోరాటం రెండో రౌండ్‌లోనే ముగిసింది. గురువారం జరిగిన మహిళల సింగిల్స్ పోరులో సింధు 21-13, 11-21, 20-22 తేడాతో వరల్డ్ నెంబర్ 3 ర్యాంకర్ కరోలినా మారిన్(స్పెయిన్) చేతిలో పోరాడి ఓడింది. గంటా 8 నిమిషాలు పాటు సాగిన ఈ పోరులో పీవీ సింధు విజయం కోసం ఆఖరి వరకు పోరాడింది. తొలి గేమ్‌లో అద్భుత ప్రదర్శన కనబర్చిన సింధు పూర్తి ఆధిపత్యం చెలాయించింది. దాంతో 21-13తో తొలి గేమ్‌ను సొంతం చేసుకుంది. కానీ రెండో గేమ్‌లో పుంజుకున్న రియో ఒలింపిక్స్ విజేత కరోలినా మారిన్ వరుస పాయింట్లతో చెలరేగింది. సింధుకు ఎలాంటి అవకాశం ఇవ్వకుండా పూర్తి ఆధిపత్యం చెలాయించిన స్పెయిన్ షట్లర్.. 11-21 తేడాతో రెండో గేమ్‌ను సొంతం చేసుకుంది. దాంతో డిసైడర్ గేమ్ ఆడాల్సి రాగా.. ఈ వరల్డ్ బెస్ట్ షట్లర్ హోరాహోరీగా తలపడ్డారు. మధ్యలో పుంజుకున్న సింధు వరుసగా పాయింట్లు సాధించి 18-15 తేడాతో ఆధిక్యంలో నిలిచింది. దాంతో సింధు విజయం లాంఛనమేనని అంతా భావించారు. కానీ అనూహ్యంగా పుంజుకున్న కరోలినా మారిన్ వరుస పాయింట్లతో 20-22తో గేమ్‌ను సొంతం చేసుకోవడంతో పాటు మ్యాచ్‌ను కైవసం చేసుకుంది. మరో రెండు నెలల్లో పారిస్ ఒలింపిక్స్ ప్రారంభం కానుండగా.. సింధు వరుస వైఫల్యాలు బ్యాడ్మింటన్ అభిమానులను కలవరపాటుకు గురి చేస్తున్నాయి.

## రాబోయే ఐపీఎల్ వరకు బిజీబిజీగా టీమిండియా



హైదరాబాద్,మే30 (అక్షరం న్యూస్

ఇండియన్ ప్రీమియర్ లీగ్ ముగిసిన తర్వాత టీ20 ప్రపంచకప్ కోసం సన్నాహకాలు ప్రారంభించింది టీమిండియా. వచ్చే నెల నుంచి ప్రారంభం కానున్నఈ మెగా క్రికెట్ టోర్నమెంట్ సుమారు నెల రోజుల పాటు జరగనుంది. ఆ తర్వాత కూడా భారత జట్టు పలు సిరీస్‌లు ఆడనుంది. దీని ప్రకారం వచ్చే ఐపీఎల్ సీజన్ వరకు టీమ్ ఇండియా పూర్తి షెడ్యూల్ ఇలా ఉంది. %ు%20 ప్రపంచ కప్ 2024: %ు%20 ప్రపంచ కప్ జూన్ 2 నుండి జూన్ 29 వరకు జరుగుతుంది. వెస్టిండీస్-అమెరికా వేదికగా జరగనున్న ఈ ప్రపంచకప్ లో భారత జట్టు హాట్ ఫేవరేట్ గా బరిలోకి దిగుతోంది. భారత్ వర్సెస్ జింబాబ్వే: టీ20 ప్రపంచకప్ ముగిసిన తర్వాత భారత జట్టు జింబాబ్వేతో ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో తలపడనుంది. ఈ సిరీస్ జూలై 6 నుంచి ప్రారంభమై జూలై 14న ముగుస్తుంది.భారత్ వర్సెస్ శ్రీలంక: శ్రీలంకతో టీమిండియా 6 మ్యాచ్ ల సిరీస్ ఆడనుంది. జూలై-ఆగస్టు నెలలో జరిగే ఈ సిరీస్‌లో ఇరు జట్లు 3 వన్డేలు, 3 టీ20 మ్యాచ్‌లు ఆడనున్నాయి. ఈ సిరీస్ కు శ్రీలంక ఆతిథ్యం ఇవ్వనుంది.భారత్ %జం% బంగ్లాదేశ్: సెప్టెంబర్ నెలలో బంగ్లాదేశ్‌తో భారత జట్టు 2 మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్ ఆడనుంది. ఈ మ్యాచ్‌లు భారత్‌లో జరగనున్నాయి.

భారత్ వర్సెస్ న్యూజిలాండ్: అక్టోబర్‌లో భారత్, న్యూజిలాండ్ జట్లు మూడు మ్యాచ్‌ల టెస్టు సిరీస్‌లో తలపడనున్నాయి. ఈ సిరీస్‌కి కూడా భారత్ ఆతిథ్యం ఇవ్వనుంది.భారత్ వర్సెస్ ఆస్ట్రేలియా: బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ సిరీస్ నవంబర్-డిసెంబర్‌లో జరగనుంది. ఈ సిరీస్‌లో భారత్ మరియు ఆస్ట్రేలియా మొత్తం 5 టెస్టు మ్యాచ్‌లు ఆడనున్నాయి. ఈ సిరీస్ కు ఆస్ట్రేలియా ఆతిథ్యమివ్వనుంది.

ఇండియా వర్సెస్ ఇంగ్లండ్: 2025లో ఇంగ్లండ్‌తో భారత్ తొలి సిరీస్ ఆడనుంది. జనవరి-ఫిబ్రవరి మధ్య భారత్‌లో జరిగే ఈ సిరీస్‌లో టీమిండియా 3 వన్డేలు, 5 టీ20లు ఆడనుంది.ఛాంపియన్స్ ట్రోఫీ 2025: %×జజ% ఛాంపియన్స్ ట్రోఫీ ఫిబ్రవరి-మార్చిలో జరుగుతుంది. ఈ టోర్నీలో మొత్తం 8 జట్లు తలపడనున్నాయి.ఐపీఎల్ 2025: ఇండియన్ ప్రీమియర్ లీగ్ 18వ సీజన్ ఏప్రిల్, మే నెలల్లో జరగనుంది.

## మా బంధం గురించి ఈ దేశానికి అనవసరం: గౌతమ్ గంభీర్

హైదరాబాద్,మే30 (అక్షరం న్యూస్



టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీతో తనకు ఉన్న సంబంధం గురించి ఈ దేశానికి తెలియాల్సిన అవసరం లేదని మాజీ ఓపెనర్, కోల్‌కతా నైట్‌రైడర్స్ మెంటార్ గౌతమ్ గంభీర్ అన్నాడు. తమ మధ్య ఉన్న బంధం ప్రజలకు మసాల న్యూస్ ఇచ్చేందుకు కాదని గంభీర్ స్పష్టం చేశాడు. ఐపీఎల్ సందర్భంగా గౌతమ్ గంభీర్, విరాట్ కోహ్లీ మైదానంలోనే గొడవపడిన విషయం తెలిసిందే. కేకేఆర్ కెప్టెన్‌గా గంభీర్ ఉన్నప్పుడు గతంలో ఒకసారి ఈ ఇద్దరూ వాగ్వాదానికి దిగగా.. గతేడాది మరోసారి గొడవపడ్డాడు. లక్నో సూపర్ జెయింట్స్ మెంటార్‌గా గంభీర్ ఉండగా.. ఆ జట్టు పేసర్ నవీన్ ఉల్ హక్‌ను తిట్టాడని కోహ్లీతో గంభీర్ వాగ్వాదానికి దిగాడు. అంతకుముందు ఆర్‌సీబీ అభిమానులను గంభీర్ అవమానించగా.. కోహ్లి తన ఆటతోనే బదులిచ్చాడు. ఈ ఇద్దరి గొడవ గత సీజన్‌లోనే అత్యంత వివాదాస్పద ఘటనగా నిలిచిపోయింది. ఆ తర్వాత గంభీర్ కనిపించినప్పుడల్లా కోహ్లీ ఫ్యాన్స్ అతన్ని ఎగతాళి చేశారు. అయితే ఐపీఎల్ 2024 సీజన్ సందర్భంగా ఈ ఇద్దరూ స్టార్ ఆటగాళ్లు తమ గొడవలకు ముగింపు పలికారు. ఒకరినొకరిని హగ్ చేసుకున్నారు. దాంతో ఈ ఇద్దరి మధ్య ఎలాంటి గొడవ జరగలేదు. ఈ సీజన్‌లో కోల్‌కతా నైట్‌రైడర్స్ ఛాంపియన్‌గా నిలిచింది. గత మూడు సీజన్లలో కనీసం ప్లే ఆఫ్స్ కూడా చేరని ఆ జట్టు.. గంభీర్ రాకతో విజేతగా నిలిచింది. ఈ విజయానంతరం ఓ ఛానెల్‌కు ఇచ్చిన సుదీర్ఘ ఇంటర్వ్యూలో గంభీర్‌ను కోహ్లీతో ఉన్న సత్సంబంధాల గురించి ప్రశ్నించగా తనదైన శైలిలో బదులిచ్చాడు. తమ మధ్య ఉన్న బంధం గురించి ఈ దేశానికి అవసరం లేదని చెప్పాడు. ‘విరాట్ కోహ్లీతో నాకున్న సంబంధం గురించి ఈ దేశానికి అవసరం లేదు. తన జట్టును గెలిపించేందుకు కోహ్లీ తన భావాలను వ్యక్తికరించాడు. నేను కూడా అదే చేశాను. మా మధ్య ఉన్న సంబంధం ప్రజలకు మసాలా ఇవ్వడానికి కాదు.’అని గౌతమ్ గంభీర్ చెప్పుకొచ్చాడు. గతంలో విరాట్ కోహ్లీ సైతం ఇదే అభిప్రాయాన్ని వ్యక్తం చేశాడు. నవీన్ ఉల్ హక్, గౌతమ్ గంభీర్‌లను తాను హగ్ చేసుకుంటే చాలా మంది బాధపడ్డారని తెలిపాడు. తన ప్రవర్తనను తప్పుబట్టారని చెప్పుకొచ్చాడు. ‘ప్రజలు నా ప్రవర్తన పట్ల నిరాశకు గురయ్యాడు. ముందుగా నేను నవీన్ ఉల్ హక్‌ను హగ్ చేసుకున్నాను. ఆ తర్వాత గౌతమ్ గంభీర్‌ను కౌగిలించుకున్నాను. దాంతో మసాల వార్తలకు ముగింపు పడింది. గొడవలను కొనసాగించేందుకు మేం ఏం చిన్న పిల్లలం కాదు.’అని కోహ్లీ స్పష్టం చేశాడు.

## ‘అందరి దృష్టి పాకిస్థాన్‌లోని హిందువులపై ఉంది’

- **రాహుల్ తెవాటియా సోషల్ మీడియా వేదికగా సంచలన పోస్ట్**

హైదరాబాద్,మే30 (అక్షరం న్యూస్‌టీమిండియా క్రికెటర్, గుజరాత్ టైటాన్స్ స్టార్ ప్లేయర్ రాహుల్ తెవాటియా సోషల్ మీడియా వేదికగా సంచలన పోస్ట్ షేర్ చేశాడు. ఓ వైపు దేశవ్యాప్తంగా ఉన్న సెలెబ్రిటీలు అంతా.. పాలస్తీనాపై ఇజ్రాయెల్ జరుపుతున్న దాడులను ఖండిస్తూ పోస్ట్‌లు పెడుతున్నారు. గాజాలోని రఫా నగరంపై ఇజ్రాయెల్ జరుపుతున్న దాడులను ఉద్దేశించి సెలెబ్రిటీలు అంతా ‘అందరి కళ్లు రఫాపైనే ఉన్నాయి’అనే ఫొటోను సోషల్ మీడియా వేదికగా షేర్ చేస్తున్నారు. అయితే రాహుల్ తెవాటియా మాత్రం పాకిస్థాన్‌లో హిందువులపై జరుగుతున్న అఘాయిత్యాల అంశాన్ని లేవనెత్తారు. ‘అందరి దృష్టి పాకిస్థాన్‌లోని హిందువులపై ఉంది’అని ఇన్‌స్టాగ్రామ్ స్టోరీలో పంచుకున్నాడు. రాహుల్ తెవాటియా పోస్ట్‌పై నెటిజన్లు సానుకూలంగా స్పందిస్తున్నారు. పాకిస్థాన్‌లో హిందువులపై జరుగుతున్న అఘాయిత్యాలను ధైర్యంగా లెవనెత్తడంపై తెవాటియాను ప్రశంసిస్తున్నారు. ప్రస్తుతం ఈ పోస్ట్ నెట్టింట వైరల్‌గా మారింది. రఫాలోని ఓ శరణార్థి శిబిరంపై ఇజ్రాయెల్ దాడి చేయగా.. పిల్లలు, మహిళలు సహా 45 మంది పాలస్తీనా పౌరులు ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనకు సంబంధించిన దృశ్యాలు ప్రతీ ఒక్కరిని కలిచివేసాయి. ఈ క్రమంలోనే భారత్‌కు చెందిన ప్రముఖులు పాలస్తీనా ప్రజలకు సంఘీభావం తెలుపుతూ పోస్ట్‌లు పెడుతున్నారు. దాంతో ‘అందరి కళ్లు రఫాపైనే ఉన్నాయి’ అనే ఫోటో ట్రెండింగ్‌లో నిలిచింది. రోహిత్ శర్మ సతీమణి రితికా సజ్దే కూడా ఈ పోస్ట్‌ను షేర్ చేసింది. తీవ్ర విమర్శలు రావడంతో తొలగించింది. హిందువులపై దాడి జరిగినప్పుడు స్పందించారా? అంటూ కొంతమంది నెటిజన్లు రితికా సజ్దే ట్రోలింగ్‌కు దిగారు. కశ్మీర్ పండిట్లు, మణిపూర్‌లో హింసతో పాటు దేశంలో నెలకొన్న అనేక సమస్యలపై ఎప్పుడైనా స్పందించారా? అని రితికాను నిలదీసారు. రితికాతో పాటు సినీతారలు సమంత, త్రిష, మాళవికా మోహనన్, రష్మిక, దుల్కర్ సల్మాన్, పార్వతి తిరువొత్తు, అమీ జాక్సన్, అలియా భట్, కరీనాకపూర్, ప్రియాంకా చోప్రా, వరుణ్ ధావన్, సోనాక్షి సిన్హా, దియా మీర్జా, త్రిప్తి డిమ్రిలు సోషల్ మీడియా వేదికగా తమ సంఘీభావాన్ని ప్రకటించారు.

